


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 306 • పేజీలు : 12 • ఆదివారం 28 జూలై 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati




## పోలవరం నిధులపై చర్చ

- పోలవరం బకాయిలు చెల్లించండి
- కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో బాబు భేటీ
- నీతి ఆయోగ్ భేటీ అనంతరం ప్రత్యేక సమావేశం
- వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టు నాశనం
- సీఎం చంద్రబాబుతో పాటుగా భేటీలో పాల్గొన్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

7లో



## రాష్ట్రాల సహకారంతోనే దేశాభివృద్ధి

- వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్
- ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్‌పై చర్చ
- నీతి ఆయోగ్ తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్
- ప్రధాని మోడీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో భేటీ
- పలు రాష్ట్రాల సిఎంల గైర్హాజరు.. మమత వాకౌట్
- నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం విశేషం
- వివరాలు వెల్లడించిన సిఇవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం



**న్యూఢిల్లీ, జూలై 27:** వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం అయ్యే ప్రణాళికపై చర్చించామన్నారు. దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం అని వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో మిగతా 7లో



## గోదావరికి వరద

మరోమారు పెరిగిన గోదావరి వరద

భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక

ధవళేశ్వరం వద్ద ఉధృతంగా గోదావరి పరవళ్లు

పునరావాస కేంద్రాలకు బాధితుల తరలింపు

వరద ఉద్ధృతి మరింత పెరిగే అవకాశం

**భద్రాచలం, జూలై 27 (ఆంధ్రపత్రిక):** ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉద్ధృతి పెరుగుతోంది. గత కొద్ది రోజులుగా తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరగడంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం మధ్యాహ్నానికి నీటిమట్టం 52.20 అడుగులకు చేరగా.. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. శనివారం రాత్రిక నీటి మట్టం 53 అడుగులకు పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. వరద ఉద్ధృతితో భద్రాచలం పరిసర ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునిగి రాకపోకలు బంద్ అయ్యాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు మిగతా 7లో

## కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహిస్తా



### మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటన

**వాషింగ్టన్, జూలై 27 (ఆంధ్రపత్రిక):** పెన్సిల్వేనియా ర్యాలీలో తనపై కాల్పులు జరిపిన చోటే మళ్లీ ర్యాలీ నిర్వహిస్తానని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా పోస్టులో మా ప్రియమైన కోరే గౌరవార్థం ఆయనను స్మరించుకుంటూ నాపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహించబోతున్నాను. ర్యాలీ కోసం పెన్సిల్వేనియాలోని బట్లర్‌కు తిరిగి వెళ్తున్నాను. ఈ కార్యక్రమానికి సంబంధించిన విషయాలను త్వరలో తెలియజేస్తాను అని పేర్కొన్నారు.

## ఆగస్ట్ 1న ఉదయం నుంచే పింఛన్ పంపిణీ

**విజయవాడ,జూలై 27(ఆంధ్రపత్రిక):** ఆగస్ట్ 1న ఆరు గంటలకే పింఛన్ పంపిణీ షురూ అంతేకాదు పింఛన్ పంపిణీలో నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపైన కఠినచర్యలు తప్పకుండా ఉంటా యని ఇప్పటికే ఉన్నతాధికారులు తేల్చిచెప్పారు. ఇదే సమయంలో పింఛన్లు తీసుకునే లబ్ధిదారు లంతా ఆగస్టు ఒకటవ తేదీ నాటికి తమ స్వగ్రామా ల్లో ఉండాలని అధికారులు సూచించారు. ఇక పింఛన్ల పంపిణీ నేపథ్యంలో సెర్ప్ సీఈవో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. పింఛన్లు పంపి ణీలో ఆగస్టు 1 2024న పంపిణీ కోసం నియమించబడినసిబ్బంది 6గంటలకే పంపిణీని ప్రారంభిస్తారని మిగతా 7లో




## దస్త్రాల దహనం కేసు: ఒకరు అరెస్ట్



**మదనపల్లె, జూలై 27 (ఆంధ్రపత్రిక):** మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూశాఖ దస్త్రాల దహనం కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశారు. ఈ కేసుకు సంబంధించి వైకాపా సర్పంచి ఈశ్వరమ్మ భర్త బండపల్లి అక్కులప్పను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కులప్ప రాజంపేట వైకాపా ఎంపీ మిథున్‌రెనెడ్డికి ప్రధాన అనుచరుడిగా ఉంటూ మదనపల్లె పరిసర ప్రాంతాల్లో భూ ఆక్రమణలకు సంబంధించి కీలకంగా వ్యవహరించారన్న ఆరోపణలున్నాయి. అక్కులప్ప చెప్పిన వివరాల ఆధారంగా మరికొందరిని పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశముందని సమాచారం.

## పార్టీ ఉనికి కోసమే ఢిల్లీలో నాటకం

- మీ ధర్నాకు... మా సంఘీభావం ఎందుకు?
- బిజెపితో అంటకాగినందుకు ఇవ్వాలా?
- మణిపూర్ ఘటనలపై నోరు మెదపనందుకా?
- జగన్ వ్యాఖ్యలపై షర్మిల ఘాటు విమర్శలు




**అమరావతి, జూలై 27 (ఆంధ్రపత్రిక):** జగన్.. మీ ధర్నాకు సంఘీభావం ఎందుకు ప్రకటించాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నించారు. పార్టీ మిగతా 7లో



## కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి అధిక ప్రాధాన్యత

కేంద్ర సమాచారశాఖ సహాయమంత్రి మురుగన్

అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపు

7లో



## ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి

సమస్యల తక్షణ పరిష్కారం

వెంకటగిరిలో పోకిరీల ఆట కట్టించండి

ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకూం

ఆర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారానికి పవన్ ఆదేశాలు

**అమరావతి, జూలై 27 (ఆంధ్రపత్రిక):** ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. బాధ్యతలు స్వీకరించిన దగ్గరి నుంచి ప్రజా సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేస్తున్నారు. తనకు వచ్చిన దరఖాస్తులను వెను వెంటనే పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. 'జనవాణి మిగతా 7లో

## ఒలింపిక్స్..

భారత్‌కు శుభవార్త

ఫైనల్‌కు స్టార్ షూటర్ మను భాకర్

7లో



## కశ్మీర్లో మరో ప్రమాదం

8 మంది ప్రయాణికుల దుర్మరణం

7లో



## ఎందుకీ వివక్ష

- నీతి ఆయోగ్ భేటీ నుంచి మమత వాకౌట్
- తను మాట్లాడకుండా మైక్ ఆఫ్ చేశారని ఆరోపణ
- నిధుల గురించి ప్రస్తావిస్తే ఇలా చేస్తారా.. అని మండిపాటు
- బడ్జెట్‌లో పశ్చిమబెంగాల్‌పై వివక్ష చూపారు
- మాట్లాడేందుకు సమయం ఇవ్వలేదు
- మమతా బెనర్జీ

7లో



## ముంపు ప్రాంతాల్లో మంత్రుల పర్యటన

పర్యటించిన అచ్చెన్నాయుడు, నిమ్మల రామానాయుడు, పార్థసారథి, అనిత తదితర మంత్రులు....

గోదావరి వరద ప్రవాహం పరిశీలన

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశం

బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా..

7లో

## అబద్ధాలతో సభను తప్పుదోవ పట్టించలేరు

అవినీతికి పరాకాష్ఠగా కెసిఆర్ పాలన

పదేళ్లలతో దోపిడీ చేయని రంగం లేదు

గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం

గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి

అసెంబ్లీతో ఘాటుగా సమాధానం ఇచ్చిన సిఎం రేవంత్

**హైదరాబాద్, జూలై 27 (ఆంధ్రపత్రిక):** అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చి సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్తేనే మిగతా 7లో





## గాజాలో వైమానిక దాడులు

### 30 మంది మృతి

పాఠశాల, ఆసుపత్రిపై దాడి

100 మందికి పైగా గాయాలు

మరో దాడిలో 11 మంది మృతి...

తెలిపిన స్థానిక అధికారులు

7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# రెండు లేవు!

ఆదిశంకరాచార్యుల ప్రాభవాన్ని,ప్రభావాన్ని తలుచుకుందాం. భారతీయ సంప్రదాయంలో ముగ్గురిని 'జగద్గురువులు'గా భావించి గౌరవించి పూజిస్తారు. ఒకరు సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్మ. రెండవవారు వ్యాస భగవానుడు. మూడోవారు ఆదిశంకరాచార్యులు. వీరిలో శ్రీకృష్ణుడు దైవం, వ్యాసుడు మహర్షి, ఆదిశంకరుడు తత్త్వవేత్త. ఆదిశంకరాచార్యుడిని అపర శంకర స్వరూపంగా అభివర్ణిస్తారు. ప్రపంచవ్యాప్తంగా హిందూ మతాన్ని ఉద్ధరించిన ఈ మనీషామూర్తిని వర్ణించాలంటే మాటలు సరిపోవు.ఆ ప్రతిభ జగదాశ్చర్యకరం. ఆ బోధనలు జగదానందకారకం. "రెండు లేవు,అంతా ఒకటే" అంటూ అద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన తీరు, సమతను స్థాపించిన వైనం పరమాద్భుతం! ఆయన జనన,మరణ కాలాదులపై స్పష్టత లేకపోయినా, కేవలం కొన్ని వందల సంవత్సరాల క్రితం వరకూ ఈ భూమిపై నడయాడిన దైవస్వరూపంగా విశ్వసిస్తారు. దేవభూమిగా మన్ననలు అందుకున్న కేరళ రాష్ట్రం ఈ మాననీయుని జన్మభూమి. ఆర్యుల జన్మల గురించి ఎంచరాదని పెద్దల మాట. కేవలం 32 ఏళ్ళు మాత్రమే భౌతికంగా ఈ భూమిపై నడయాడినా,అనంతకాలంలో నిలబడే సారస్వతాన్ని మనకు గొప్ప కానుకగా అందించి వెళ్లిపోయాడు.వందల ఏళ్ళనాడే ఆసేతు శీతాచలం సంచరించి, విస్తృతంగా జ్ఞాన బోధ చేసి మానవాళి ఐక్యతకు పునాదులు వేశాడు.వేదమయమైన వ్మాయానికి అద్భుతమైన వ్యాఖ్యలు రచించాడు. బ్రహ్మసూత్రాలు,ఉపనిషత్తులు, భగవద్గీతకు ఆదిశంకరుడు చేసిన భాష్యం అమృత తుల్యం. హిందూ మతంలోని సౌందర్యాన్ని తాను దర్శించి మనకు దర్శనం చేయించాడు.ఈ ప్రస్థానంలో ఉపన్యాసాలు,చర్చలు, బోధనలు,రచనలు వంటి అనేక మార్గాలను ఎంచుకున్నాడు. భరతభూమిలోని నాలుగు ప్రాంతాలలో నాలుగు విశిష్ట పీఠాలను స్థాపించాడు. సనాతన హిందూ సంప్రదాయ పునరుద్దీపనకు ఆదిశంకరుడు చేసిన కృషి అనన్య సామాన్యం. ఈ మహనీయుని జీవితానికి సంబంధించి అనేక గాథలు ప్రచారంలో ఉన్నాయి. ఆ గాథలను పరిశీలిస్తే,ఆ విశేషాలు తెలుసుకుంటే పులకిత గాత్రులమవుతాము. కేరళలోని పూర్ణానది ఒడ్డున ఉన్న కాలడిలో ఆర్యాంబ,శివగురులకు జన్మించినట్లు తెలుస్తోంది. వైశాఖ శుద్ధ పంచమి నాడు శివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రంలో జన్మించారని చెబుతారు. ఈ పుట్టు ప్రతిభావంతుడి విశేషాలు ఆశ్చర్యజనకాలు.జ్ఞాన దర్శనం, ప్రదర్శనం,కవితా ధార,ధారణ, గ్రాహ్యం అన్నీ అపూర్వమైనవే. ఆయన దివ్యమేధ నుంచి పుట్టిన స్తోత్రాలు సాక్షాత్తు శారదాగాత్రాలు. సౌందర్యలహరి,కనకధారాస్తవం వంటివి ఎన్నో గొప్ప ఉదాహరణలుగా నిలుస్తాయి.నర్మదా నదీ తీరంలో గోవింద భగవత్పాదులను దర్శనం చేసుకున్న శుభవేళ చెప్పిన 'దశశ్లోకి'ని విన్నంతనే.. దివి నుంచి భువికి దిగివచ్చిన సాక్షాత్తు శంకర స్వరూపంగా ఆదిశంకరుడిని భగవత్పాదులు దర్శించారు.గోవిందునికి తొట్ట తొలిగా శంకరుడు పాదపూజ చేసి తన గురుభక్తిని చాటుకున్నారు. అలా గురుసేవకు, గురు –శిష్య పరంపరాగతమైన సంప్రదాయానికి బీజం వేశాడు. తదనుగుణంగా గురు శుశ్రూష చేసి విద్యాభ్యాసం చేశాడు. అక్కడ నుంచి వారణాసి పయనమై అనేక దివ్య జ్ఞానానుభూతులు పొందాడు.అక్కడే సదానందుడు అనే బ్రహ్మచారి ప్రథమ శిష్యుడుగా దొరికాడు.గంగానదికి కాలకృత్యాలకు వెళ్తున్న సమయంలో చండాలుడు ఎదురైన వేళ చెప్పిన 'మనీషా పంచకం' పరమ రమణీయం. ఇవి కేవలం ఐదు శ్లోకాలు మాత్రమే. అలా పరమశివుడు నుంచి కర్తవ్యబోధ పొందాడు. అక్కడ నుంచి బదరికి వెళ్ళాడు. అక్కడ జరిగిన పండిత గోష్ఠి అద్భుతం.ఉపనిషత్తులకు, భగవద్గీతకు,బ్రహ్మసూత్రాలకు రాసిన భాష్యాన్ని 'ప్రస్థానత్రయం' అంటారు.వ్యాసభగవానుడితో జరిగిన చర్చ అపురూపం.ఈ ప్రస్థానంలో ఆదిశంకరుడికి అనేకమంది మహనీయులైన శిష్యులు కూడా ఏర్పడ్డారు. బౌద్ధ,జైన మత ప్రభావాలతో హిందూమతానికి కాస్త క్షీణదశ ఏర్పడిన క్రమంలో ఆదిశంకరాచార్యుడి అవతారం అద్భుతమైన విజయాలను సనాతన హిందూ సంప్రదాయానికి అందించింది.శృంగేరి,ద్వారక,పూరి, జ్యోతిర్మఠంలో ఆయన స్థాపించిన పీఠాలు ఆధ్యాత్మిక జ్ఞాన పీఠాలుగా నేటికీ అఖండ జ్యోతులు వెలిగిస్తున్నాయి. లోకవశంకరుడైన శంకరుని అవతారం సత్యం, శివం, సుందరం.

# కాలేయ వ్యాధులకు దూరంగా ఉండాలి

**ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి**

**జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం**



ప్రస్తుతం కాలంలో ఉన్న పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవన విధానాలు, ఉద్యోగంలో ఒత్తిళ్లు, మానసిక ఒత్తిళ్లు, నిద్రలేనితనం తదితర కారణాలతో మనిషి ఎన్నో వ్యాధుల బారిన పడుతున్నాడు. ఇందులో హెపటైటీస్ వ్యాధి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఇది శరీరంలోని కాలేయంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఏ,బి,సి,డి,ఇలు వెలుగు చూసిన ఈ వ్యాధిలో హెపటైటీస్ వ్యాధి చాలా ప్రమాదకరమైనదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వ్యాధి తీవ్రత సిర్రోలిక్ దశకు చేరుకుని ఏకంగా కాలేయం పూర్తిగా దెబ్బతింటుంది. ఈ దశలోకాలేయం మార్పిడి చేయాల్సి వస్తుంది. అందుకు వ్యాధి బారినపడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే ఈ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.అయితే 2011లో జూలై 28వ తేదీని ప్రపంచ కాలేయ వ్యాధి (హెపటైటిస్) దినోత్సవాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించి ఈ రోజున సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. దీంతో ప్రతియేటా జూలై 28న ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవాన్ని జరుపుకొంటున్నాము.హెపటైటిస్ బీ వైరస్ను కనుగొన్న నోబెల్ గ్రహీత బరూచ్ శామ్యూల్ బ్లంబర్గ్ కు గుర్తుగా ఆయన పుట్టిన రోజు సందర్భంగా ఈ రోజును ఏర్పాటు చేశారు.కాలేయ వ్యాధి ఎక్కువగా ఎవరికి వస్తుంది. ఈ వ్యాధి అధికంగా మద్యం సేవించే వారికి వస్తున్నట్లు తెలుస్తోంది. శరీరంలో చేరే మద్యాన్ని విసర్జించే క్రమంలో కాలేయం ఎక్కువగా శ్రమకు గురవుతుంది. కాలేయం సామర్థ్యానికి మించి మద్యం సేవించినట్లయితే కాలేయ మెల్లమెల్లగా దెబ్బతింటుంది. ఫలితంగా ఆల్కహాలిక్ ఫ్యాటీలివర్ డిసీజ్, ఆల్కహాలిక్ హెపటైటీస్ ఆల్కహాలిక్ సిర్రోసిస్ వ్యాధులు దరిచేరుతాయి. ఆల్కహాలిక్ ఫ్యాటి లివర్ డిసీజ్లో కాలేయం కణాల్లో కొవ్వు పేరుకుపోతుంది. అలాగే కాలేయం పనితీరు సక్రమంగా ఉన్నా.. ఎంజైమ్ విడుదలలో హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి.ఈ పరిస్థితిని మద్యం మానేసి సరిదిద్దుకోవాలి. అతిగా మద్యం సేవించే వారి కాలేయం వాపునకు గురై గట్టిగా తయారవుతుంది. దీనినే ఆల్కహాలిక్ హెపటైటీస్ అంటారు.ఈ వ్యాధితో కాలేయం పనితీరు క్రమంగా అదుపు తప్పుతుంది. వ్యాధి తీవ్రత పెరిగితే కాలేయం విఫలమవుతుంది. హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, వైరస్ల వల్ల కాలేయం కేన్సర్కు దారి తీసే అవకాశం ఎక్కువగా ఉంటుంది..లివర్ క్యాన్సర్ ముప్పుహెపటైటిస్ ఇన్ఫెక్షన్ లివర్ క్యాన్సర్కు కూడా దారి తీసే అవకాశం ఉంది. సాధారణ కాలేయ క్యాన్సర్ను హెపటో సెల్యూలార్ క్యాన్సర్ అని అంటారు. దీర్ఘకాలికంగా ఆల్కహాల్ తీసుకునే వారికి ఈ వ్యాధి ఏర్పడుతుంది. దీన్ని కడుపు పైభాగంలో నొప్పితో పాటు బరువు తగ్గడం వంటి లక్షణాలతో గుర్తించవచ్చు. పసిరికలు, నీళ్ల విరేచనాలు వంటి లక్షణాలు కూడా కనిపిస్తుంటాయి. ప్రాథమికంగా రక్తపరీక్ష (ఏఎఫ్బీ), అల్ట్రా సౌండ్ పరీక్షలతో గుర్తించవచ్చు. అవసరాన్ని బట్టి సీటీ స్కాన్, ఎండోస్కోపీ, బయాప్సీ పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.'వన్ లైఫ్, వన్ లివర్'.ఈ సంవత్సరం 2023, ప్రపంచ హెపటైటిస్ డే థీమ్ ' వన్ లైఫ్, వన్ లివర్ '. వైరల్ హెపటైటిస్ నివారణ, రోగనిర్ధారణ మరియు చికిత్సను మెరుగుపరచడానికి అవసరమైన కొలతలను వేగవంతం చేయడానికి, తద్వారా కాలేయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ప్రపంచవ్యాప్తంగా 2030 హెపటైటిస్ నిర్మూలన లక్ష్యాలను సాధించడానికి ప్రపంచవ్యాప్తంగా కృషి చేస్తున్నారు.

# అలుపెరుగని కమ్యూనిస్టు యోధుడు తరిమెల

**జూలై 28... తరిమెల నాగిరెడ్డి వర్ధంతి**



తరిమెల నాగిరెడ్డి (ఫిబ్రవరి 11, 1917 – జులై 28, 1976) అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన కమ్యూనిస్టు నాయకులలో ఒకరు. ఆయనను అందరూ టి.ఎన్ అని పిలిచేవారు. అనంతపురం జిల్లా తరిమెల గ్రామంలో ఫిబ్రవరి 11, 1917 న రైతు కుటుంబములో జన్మించారు. పాఠశాల రోజుల నుండే సమాజం లోని అసమానతలకు వ్యతిరేకంగా తిరుగుబాటు లక్షణాలు కనబరిచారు. మద్రాసు లోని లయోలా కళాశాలలో ఇంటర్మీడియట్ చదివేరోజుల్లో తన జాతీయతా భావాల కారణంగా కళాశాల యాజామాన్యానికి, ఆచార్యులతో నాగిరెడ్డికి పొసగ లేదు. లయోలా కళాశాల యాజమాన్యం నాగిరెడ్డికి జవహర్ లాల్ నెహ్రూ బహిరంగ ఉపన్యాసాలకు హాజరైనందుకూ, రామస్వామి ముదలి యారుకు, సత్యమూర్తికి మధ్య జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు, వ్యాసరచనా పోటీలలో మహమ్మద్ బిన్ తుగ్లక్ను ప్రశంసించినందుకు, అనేకసార్లు జరిమానా విధించింది. నాగిరెడ్డి లయోలా కళాశాల తరువాత వారణాసి, బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో విద్య నభ్యసించారు. వారణాసిలో ఉన్న నాలుగేళ్ళలో నాగిరెడ్డి కమలాదేవి ఛటోపాధ్యాయ, జయప్రకాశ్ నారాయణ్,అచ్యుత్ పట్వర్ధన్ వంటి వారిచే ప్రభావితు డయ్యారు. కమ్యూనిజం, మార్క్సిజంతో ఈయనకు వారణాసిలోనే పరిచయ మయ్యింది. రష్యన్ విప్లవము, స్టాలిన్ నాయకత్వం గురించి విస్తృతముగా చదివి, భారత దేశంలో కూడా మార్క్సిజాన్ని అమలు చేయవచ్చని నమ్మటం ప్రారంభించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఉపకులపతిని నిలదీశారు. మహాత్మా గాంధీకి అది తెలిసి తరిమెల నాగిరెడ్డి వైస్ ఛాన్సలర్కి క్షమాపణలు చెప్పాలని ఉత్తరం రాశారు. నాగిరెడ్డి అందుకు ఒప్పుకోలేదు. తిరస్కరించారు. నాగిరెడ్డి తన ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ కలాపల వల్ల అనేకమార్లు జైలుకు వెళ్లారి. 1940లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధం, ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం అన్న పుస్తకం వ్రాసి ప్రభుత్వము యొక్క ఆగ్రహానికి గురై జైలుకు వెళ్ళారు. తిరుచిరా పల్లి జైలునుండి విడుదల కాగానే తిరిగి 1941లో భారతీయ రక్షణ చట్టము కింద అరెస్టయ్యారు. 1946లో ప్రకాశం ఆర్డినెన్సు కింద అరెస్టయ్యి 1947లో విడుదల చేయబడ్డారు. 1952లో నాగిరెడ్డి మద్రాసు శాసన సభకు సి.పి.ఐ అభ్యర్థిగా అనంతపురం నియోజక వర్గం నుండి ఎన్నికయ్యారు. జైలులో ఉండి కూడా, ప్రముఖ కాంగ్రెస్ కాంగ్రేసు నాయకులు, తన బావ అయిన నీలం సంజీవరెడ్డిపై విజయం సాధించి సంచలనం సృష్టించిన ఘనత ఆయనకే దక్కింది. 1955లో కొత్తగా ఏర్పడిన పుట్లూరు నియోజక వర్గం నుంచి శాసనసభకు పోటీ చేసి తరిమెల రామచంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. 1957లో అనంతపురం లోక్సభ నియోజక వర్గం నుండి 2వ లోక్సభకు ఎన్నికయ్యారు. తిరిగి 1962లో పుట్లూరు నియోజకవర్గం నుంచి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు సి.పి.ఐ అభ్యర్థిగా పోటీచేసి తరిమెల రామచంద్రారెడ్డి ఓడించి ఎన్నికైనారు. 1967లో నియోజక వర్గాల పునర్విభజనలో పుట్లూరు నియోజకవర్గం రద్దుకాగా, సి.పి.ఐ (ఎం) అభ్యర్థిగా అనంతపురం నియోజకవర్గం నుండి మూడో సారి శాసనసభకు ఎన్నికయ్యారు. 1969లో మార్చి నెలలో శాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేశారు. నాగిరెడ్డి రచనలలో ముఖ్యమైనది ఇండియా మార్ట్గేజ్డ్ (తాకట్టులో భారతదేశం). 1968లో నాగిరెడ్డి సి.పి.ఐ (ఎం) నుండి విడిపోయి ఆంధ్ర ప్రదేశ్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రెవల్యూషనరీస్ (ఎ.పి.సి.సి.ఆర్) – ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీని స్థాపించారు. సి.పి.ఐ (ఎం) కార్యకర్తలను కొత్తపార్టీలోకి ఆకర్షించడంలో సఫలం అయ్యారు. కొద్దికాలం ఎ.పి.సి.సి.ఆర్ అఖిల భారత కమ్యూనిష్టు ఉద్యమకారుల సమన్వయ కమిటీలో కలసివుంది. రెడ్డి 1976లో తను మరణించేదాకా ఎ.పి.సి.సి.ఆర్ నాయకునిగా కొనసాగారు. నాగిరెడ్డి 1976, జులై 28న మరణించారు.

# శతాధిక చిత్రాల దర్శకుడు కోడి రామకృష్ణ

**జననం : 1949, జూలై 23**

**మరణం : 2019 ఫిబ్రవరి 22**



తెలుగులో శతాధిక చిత్రాలకు దర్శకత్వం వహించిన నల్గురిలో ఆయన ఒకరు. దర్శకత్వం వహించిన తొలి చిత్రమే 525 రోజులు ప్రదర్శించటం ఒక రికార్డు. తెలుగు చిత్రాలకే పరిమితం కాకుండా హిందీ, తమిళం, కన్నడ భాషా చిత్రాలకు దర్శకత్వం వహించిన బహుభాషా దర్శకుడు. 10 సార్లు నంది అవార్డులు అందుకోవటమే కాదు, రెండుసార్లు ఫిల్మ్ ఫేర్ అవార్డులు కూడా అందుకున్న నటుడు, దర్శకుడు కోడి రామకృష్ణ. రామకృష్ణ 1949 జూలై 23న జన్మించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని పాలకొల్లు వీరి జన్మస్థలం. తల్లి చిట్టెమ్మ, తండ్రి నరసింహమూర్తి. వీరు సైనికాధికారిగా పనిచేసి పదవీ విరమణ చేసిన దేశభక్తుడు. రామకృష్ణ విద్యాభ్యాసం మొత్తం పాలకొల్లు లోనే జరిగింది. చిన్నప్పటి నుంచి నాటకాల పట్ల, నటన పట్ల ఆసక్తి పెంచుకోవటంతో పెద్ద చదువులు చదవటానికి అవకాశం లేకుండా పోయింది. స్నేహితులతో కలిసి 'లలిత కళాంజలి' అనే నాటక సమాజాన్ని కూడా స్థాపించారు. తనకు అందుబాటులో వున్న వారి నటనకు అనువైన నాటకాలు లభ్యం కాకపోవటం వల్ల, తానే రచయితగా మారి తన సహచరులు నటించటానికి అనువైన నాటకాలను కూడా రాయటం మొదలెట్టారు రామకృష్ణ, స్నేహితులతో కలిసి, తాను కూడా నటిస్తూ నటుడిగా, రచయితగా, దర్శకునిగా గుర్తింపు తెచ్చుకున్నారు. నాటకరంగంలో సముపార్జించుకున్న అనుభవంతో సినిమాల్లో నటించాలని ఉబలాటపడ్డారు. అదే సమయంలో 'తాత మనుమడు' అనే సినిమా విడుదల కావటం, ప్రజలు ఆ సినిమా దర్శకుణ్ణి కొనియాడటం తిలకించాక, తను కూడా సినిమా దర్శకుణ్ణి కావాలని ఆశపడ్డారు. మద్రాసు వెళ్ళి తాతమనుమడుకు దర్శకత్వం వహించిన దాసరి నారాయణరావుకు తన ఉద్దేశ్యం వివరించారు. ఆ సమయంలో నారాయణరావు 'రాధమ్మ పెళ్ళి' అనే చిత్రం నిర్మిస్తున్నారు. దానిలో శారద ప్రధాన పాత్రధారిణి. ఆమె పక్క చిన్నవేషం వేసే అవకాశం రామకృష్ణకు కల్పించారు నారాయణ రావు. అలా చిత్రసీమకు పరిచయమయ్యారు. నటన పట్ల, దర్శకత్వం పట్ల రామకృష్ణలోని ఆసక్తిని గమనించిన నారాయణరావు తన వద్ద అసిస్టెంటుగా చేర్చుకున్నారు. అలా 1972లోనే మద్రాసు వెళ్ళి స్థిరపడ్డారు రామకృష్ణ, రామకృష్ణలో మరో ప్రత్యేకత కూడా వుంది. అతని దస్తూరి చాలా బాగుండేదట.అందువల్ల సినిమా స్క్రిప్టులు రామకృష్ణ తోనే రాయించుకొనేవారట నారాయణ రావు. అలా నారాయణరావుతో చేరి 1973 నుంచి 1977 వరకు 17 చిత్రాలకు సహాయ దర్శకుడిగా పనిచేశారు రామకృష్ణ. ఆ రోజుల్లో నారాయణరావు నిర్మించినవన్నీ దాదాపు 'హిట్' చిత్రాలే. తద్వారా ఆయనకు లభించిన గుర్తింపులో రామకృష్ణ కూడా భాగస్వామి.'ఎవరికి వారే – యమునా తీరే, స్వర్గం – నరకం, మనుషుల్లో దేవుడు లాంటి సినిమాలకు రామకృష్ణ సహాయ దర్శకుడిగా పనిచేశారు. రామకృష్ణ దర్శకత్వంలో విడుదలైన మొదటిచిత్రం 'ఇంట్లో రామయ్య – వీధిలో కృష్ణయ్య' ఈ చిత్రంలో హీరో చిరంజీవి. ఈ చిత్ర నిర్మాత కె. రాఘవ ప్రతాప్ ఆర్టు వ్యవస్థాపకులు. కొత్తవారితో చిత్రాలు నిర్మించటం వారికి అలవాటు. నారాయణ రావు వద్ద సహాయకునిగా కొనసాగుతున్న రామకృష్ణ పనితీరు రాఘవకు బాగా నచ్చింది. తాను తీయబోతున్న చిత్రానికి రామకృష్ణను దర్శకునిగా ఎంచుకొన్నారు రాఘవ. అదే 'ఇంట్లో రామయ్య – వీధిలో కృష్ణయ్య' ఇది 525 రోజులు ప్రదర్శించబడి రికార్డు సృష్టించింది. అంత సుదీర్ఘకాలం ప్రదర్శించబడిన తెలుగుచిత్రాలు బహు తక్కువ. అటు తర్వాత రామకృష్ణ వెనక్కి తిరిగి చూసుకోవలసిన అవసరమే రాలేదు. రామకృష్ణ దర్శకత్వంలో చిరంజీవి ఆరు సినిమాల్లో హీరోగా నటించటం జరిగింది. ఈ చిత్రంలో చిరంజీవి చేత కొత్తరకం స్టెప్స్ వేయించారు. రాజశేఖర్ కథ నాయకుడిగా పాత్ర పోషించిన 'అంకుశం' చిత్రం దర్శకుడు కూడా రామకృష్ణ. అవినీతికి ఎదురొడ్డి నిలిచిన పోలీసు ఆఫీసరుగా రాజశేఖర్ని చూపించి ప్రజలను మెప్పించారు. కొత్తవారిని తెరకు పరిచయం చేయటంలో రామకృష్ణ ముందుండేవారు. 'అంకుశం' ద్వారా రామిరెడ్డిని, 'ఆహుతి' ద్వారా ప్రసాద్ ను విలన్లుగా పరిచయం చేశారు. అలాగే బాబూమోహను తెరకు పరిచయం చేసింది కూడా రామకృష్ణ. ప్రస్తుతం అగ్రశ్రేణి నటుడిగా కొనసాగుతున్న మహేష్ను బాల నటుడిగా పరిచయం చేసింది కూడా ఈయనే. కృష్ణ హీరోగా "గూడచారి 117, అత్త మెచ్చిన అల్లుడు, చుట్టాలబ్బాయి, గూండా రాజ్యం, పోరాటం' లాంటి చిత్రాలకు దర్శకత్వం వహించారు. తెలుగు, తమిళం, మళయాళం, కన్నడ భాషల్లో రామకృష్ణ 140 సినిమాలకు దర్శకత్వం వహించారు. 100కి మించిన సినిమాలకు దర్శకత్వం వహించిన తెలుగు వారు నల్గురేనట. కె.యస్.ఆర్ దాస్, దాసరి నారాయణరావు, కె. రాఘవేంద్రరావు, కోడి రామకృష్ణలేనట. వీరు దర్శకత్వం వహించిన చిత్రాలు ఇతర భాషల్లోకి అనువాదం చేయబడ్డాయి. ఆయన దర్శకత్వం వహించిన చివరి చిత్రం, కన్నడభాషలో "నాగరహావు" ఇది నాగాభరణంగా తెలుగులోకి అనువదించబడింది. 10 సార్లు నంది అవార్డులు, రెండుసార్లు ఫిల్మ్ ఫేర్ అవార్డులు, ఒకసారి రఘుపతి వెంకయ్య రాష్ట్ర పురస్కారం అందుకున్న రామకృష్ణ 2019 ఫిబ్రవరి 22న కన్నుమూశారు.

– దాసరి ఆళ్వారస్వామి

# స్వరవాణీ.. వాణీ జయరాం



లతా మంగేష్కర్, ఆశాభోంస్లే తర్వాత 1970 నుంచీ ఓ పదిహేనేళ్ళ పాటు అటు ఉత్తరాదిన, ఇటు దక్షిణాదిన ఒకేసారి విపరీతమైన క్రేజ్ని సంపాదించుకున్న గాయని వాణీ జయరాం. ఆమె గళ మాధుర్యానికి, హుందాతనానికి ఎంతటి వారైనా పరవశులు కావాల్సిందే. 'బ్రోచే వారెవరురా' అని 'శంకరాభరణం' లో పాడినా, 'ఆలోకయే శ్రీ బాలకృష్ణం' అని హృదయానికి 'శృతిలయలు' నేర్పినా, 'మిన్నేటి సూరీడు వచ్చెనమ్మా' అంటూ తన గళాన్ని 'సీతాకోక చిలుకలా శ్రోతల మనో వీధుల్లో ఎగురవేసి, 'కురిసేను విరిజల్లులే' అంటూ 'కమ్మని కంఠంతో కలల 'ఘర్షణ' చేసినా ఆమెకే చెల్లింది. అసాధారణమైన ప్రతిభ కల్గిన ఆమె నిరాడంబరతకే ఎక్కువ ప్రాధాన్యతని ఇస్తారు. బిడ్డ పుట్టగానే ఎవరింట్లో అయినా సరే పండుగ వాతావరణం కనిపిస్తుంది. అందుకు భిన్నమైనది వాణీ జయరాం జననం. 1924లో వెల్లూరులో ఆమె పుట్టినప్పుడు వాళ్ళ నాన్న గారిలో నిరు త్సాహమే తప్ప పుత్రికోత్సాహం లేదు. ఎందుకంటే ఐదో సంతానమైనా మగపిల్లా డవుతాడని ఆయన ఊహించారు. ఆమె పూర్తి పేరు 'కలైవాణి'. గత జన్మలో ఆమె కుమారస్వామిని తేనెతో పూజ చేయడం వల్లనే మంచి స్వరంతో పుట్టిందని జ్యోతిష్యులు ఆమెకాపేరు సూచించారు. తల్లి పద్మావతి వద్దనే సంగీతంలో తొలి పాఠాలు నేర్చుకున్న వాణి-కడలూరు శ్రీనివాస అయ్యంగార్ వద్ద ముత్తుస్వామి దీక్షితుల రచనల్లో ప్రావీణ్యం గడించింది. ఆ తర్వాత శెమ్మాంగుడి శ్రీనివాస అయ్యర్, జి.ఎన్. బాలసుబ్రమణ్యం వద్ద శిష్యరికం చేసింది. మూడేళ్ళ వయసు నాటికే వివిధ రాగాల మధ్య ఉండే భేదాలను గుర్తుపట్టేదామె. సంగీతం పట్ల ఆమె ఆసక్తిని గమనించి ఇంట్లో వాళ్ళు కర్ణాటక సంగీతం నేర్చుకోమని ప్రోత్సహించారు. అయితే వాళ్ళ నాన్నగారికి సినీ సంగీతం వినటం ఇష్టం వుండేది కాదు. అందుకే వాణి రేడియో వాల్యూమ్ తగ్గించి వివిధ భారతిలో తనకు ఇష్టమైన పాటలు దొంగచాటుగా వినేది. కళాకారిణులకు వివాహమనేది వారి కెరీరియర్ కి ఒక్కోసారి పెద్ద అవరోధంగా నిలుస్తుంది. కానీ వాణికి గాయనిగా పెళ్ళి ఓ టర్నింగ్ పాయింట్ అయ్యింది. సినిమాలకి గాయనిగా ప్రయత్నిస్తానంటే "పెళ్ళయ్యాక మీ ఆయన ఒప్పుకుంటే ప్రయత్నించుకో' అని అడ్డు చెప్పారు కుటుంబసభ్యులు. 1968లో జయరాం తో పెళ్ళయ్యాక ఆయన ప్రోత్సాహంతో సినిమాల్లోకి గాయనిగా ఎంటరయ్యిందా మె. ముంబైలో బ్యాంకు ఉద్యోగి అయిన జయరాంకు సంగీతమంటే ప్రాణం. అప్పట్లో ఆయన పండిట్ రవిశంకర్ వద్ద సితార్ నేర్చుకునేవారు. భర్త, అత్తగార్ల ప్రోత్సాహంతో అబ్దుల్ రహమాన్ దగ్గర హిందుస్థానీ సంగీతం నేర్చుకుంది వాణీజయరాం. వాణి మొదట్లో ఎక్కువగా టుమ్రీలు, భజనలు, గజళ్ళను ఆలపించేది. ఈమె రాగానికి పులకించి ప్రముఖ సంగీత దర్శకుడు వసంతదేశాయ్ మరాఠీ భజనలు రికార్డ్ చేయించుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన సంగీత దర్శకత్వం వహించి వాణికి హృషీకేష్ ముఖర్జీ 'గుడ్డీ' (1970) సినిమాలో అన్ని పాటలూ పాడే అవకాశం లభించింది. అందులో 'బోలా రే పప్పీ హరా.' బహుళ ప్రజాదరణ పొందడమే గాకుండా, పేరొందిన తాన్సేన్ అవార్డుతో పాటు మరో ఐదు అవార్డుల ను సంపాదించిపెట్టింది. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, ఒరియా, గుజరాతీ, మరాఠి, బెంగాలీ, భోజ్ పురి తదితర 14 భాషలకు చెందిన పాటలను సుమారు ఎనిమిది వేల పై చిలుకు పాడిందామె. ఏ భాష పాటనైనా ఆమె అవలీలగా పాడగలదు. అందులోని పట్టును సులభంగా గ్రహించే శక్తి, నేర్పు ఆమెకున్నాయి. తెలుగు టి.వి. సీరియల్స్ లో కూడా పాడి నంది అవార్డునందుకున్న సినీగాయని వాణీజయరాం. తులసీదాస్, కబీర్, సూర్దాస్, మీరా, జయదేవ, తుకారం భజనలు ఆలపించ డానికి ఎక్కువ ఇష్టపడే వాణి జయరాం ప్రస్తుతం ఓ రికార్డింగ్ స్టూడియోని నడుపుతోంది. ఆమెకొచ్చిన అవార్డుల లిస్ట్ తక్కువేమీ కాదు. 'అపూర్వ రాగంగళ్" చిత్రంలోని 'ఏళు స్వరంగళుక్కళ్' అనే శాస్త్రీయ గీతానికి 1976లో రాష్ట్రపతి అవార్డు లభించింది. 1970లో 'గుడ్డీ' చిత్రం ద్వారా జాతీయ అవార్డురాగా, తొలిసారి 1980లో 'శంకరాభరణం' చిత్రంలోని 'మానస సంచరరే' పాటకు రెండోసారి జాతీయ అవార్డు లభించింది. ఆ ఏడాదే పండిట్ రవిశంకర్ 'మీరా' చిత్రానికి ఉత్తమ గాయనిగా ఫిలింఫేర్ అవార్డు, తిరిగి 1992లో కె.విశ్వనాథ్ గారి 'స్వాతికిరణం' చిత్రంలోని 'ఆనతినీయరా హరా' పాటకు మూడోసారి జాతీయ ఉత్తమ గాయనిగా నిలిచిందామె. ప్రస్తుతం సినిమా పాటలకు దూరంగా వుండి శాస్త్రీయ సంగీత కచేరీల పైనే ఎక్కువ దృష్టి నిలుపుతున్న వాణీ జయరాం ప్రైవేటుగా 'గీత గోవిందం', ఆది శంకరుని 'ఆనందలహరి' అనే కేసెట్టును విడుదల చేసింది. వాణీజయరాం మంచి గాయని మాత్రమే కాదు, చక్కని చిత్రకారిణి కూడానూ. వాణీ జయరాం మొట్టమొదటి కచేరి 1969లో జరిగింది. మన దేశంలోనే కాకుండా తూర్పు, పశ్చిమ దేశాల్లో కూడా ఆమె కచేరీలు నిర్వహించింది. ముఖ్యంగా యూరోప్లో ఆమె చేసిన కచేరీలకు బ్రహ్మాండమైన స్పందన లభించింది.

– సేనాధిపత్యం రమేష్

# రాష్ట్రంలో విద్యకు ప్రథమ తాంబూలం

## విద్య వల్ల ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి ఎదగవచ్చు..
## రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం జూలై 27 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్రంలో విద్యకు అగ్ర తాంబూలం కూటమి ప్రభుత్వం అందిస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాబోయే రోజులలో రాష్ట్రవ్యాప్తంగా విద్యకు అగ్ర పీఠం వేస్తున్నామని, అలాగే వైద్యానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నామని విద్యా వైద్యం రెండు కళ్ళలాంటివని, రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లుగా మంత్రి తెలిపారు. శనివారం మచిలీపట్నం లేడీ యాంప్తిల్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డేకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గల ఆశీర్వాద్ భవనంలో ఈ కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా ఏర్పాటు చేశారు. మంత్రి రవీంద్ర మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నగరం యొక్క చరిత్రను మార్చుతున్నామని అన్నారు. బందరు సుందర నగరం అవడం తథ్యం అన్నారు. బందరు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అత్యున్నత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. రాబోయే రెండు సంవత్సరాల్లో బందర్ పోర్ట్ నిర్మాణం పూర్తవుతుందని, అనేక అనుబంధ సంస్థలు వస్తున్నాయని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రావడం తథ్యమని తెలియజేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలియజేశారు. కృష్ణా జిల్లా లో ప్రభుత్వపరంగా ఉన్న ఏకైక మహిళ బాలికల జూనియర్ కళాశాలకు కావలసిన అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని త్వరలోనే చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వపరంగా మొట్టమొదటి అఫీషియల్ ప్రోగ్రాం కళాశాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం తనకి ఎంతో సంతోషకరంగా ఉందని రవీంద్ర అన్నారు. ప్రతి విద్యార్థిని దిశా నిర్దేశం చేసుకొని తమ యొక్క విద్యను కొనసాగించాలని అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ అయనంపూడి ఆనంద కుమార్ కళాశాల యొక్క చరిత్రను తెలియజేశారు. ఈ ఏడాది 435 మంది ఇంటర్ లో చేరడం గొప్ప విషయం అన్నారు. కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ కార్యదర్శి సిటీ కేబుల్ ఎండి కొల్లు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా లేడి యాంప్తిల్ కళాశాలకు తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు. కమిటీ మాజీ సభ్యులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ అనేది కీలకమైనదని విద్యార్థినిలు చదువు పై దృష్టి కేంద్రీకరించాలని ప్రేమలు, పెళ్లిళ్లు అనే కల్లబొల్లి మాటలు నమ్మవద్దని, అలాంటి చెడు వ్యవహారానికి దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలు నెరవేర్చే లాగా జీవితాన్ని ఉన్నతం గా తీర్చిదిద్దుకోవాలన్నారు. మాయమాటలకు ప్రలోభాలకు లోను కాకుండా చదువే ఆశయంగా ముందడుగు వేయాలన్నారు. ఇంట ర్మీడియట్ జిల్లా అధికారి ఎస్ సాల్మన్ రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ భగత్, మాజీ జడ్పిటిసి సభ్యులు లంకె నారాయణ ప్రసాద్, గుడివాడ మాజీ మున్సిపల్ చైర్మన్, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ జనరల్ సెక్రెటరీ గోవాడ శాంతి, లెక్చరర్లు ఎల్ కె హరినాథ్ బాబు మన్సూర్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులపై మండిపడ్డ మంత్రి రవీంద్ర



**మచిలీపట్నం జూలై 27 (ఆంధ్రప్రత్రిక) ;** కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో గనులు, భూగర్భ ,ఎక్సైజ్ శాఖ మంత్రి అధికారులపై మండిపడ్డారు. మచిలీపట్నం ఎంఆర్ఓ ఆఫీసులో గతంలో దొంగ పట్టాలు సృష్టించారని, నూతన ప్రభుత్వ ఏర్పడి 50 రోజులైనా ఏమాత్రం మార్పు రాని అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇది కదా మానవత్వం అంటే..!

**మరణించిన తోటి పోలీసు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్న 2003 బ్యాచ్ పోలీసు సిబ్బంది**
**ఆర్థిక సహాయాన్ని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేత**



**మచిలీపట్నం జూలై 27 (ఆంధ్రప్రత్రిక) ;** తమ తోటి సహచరుడికి కష్టం వస్తే ఆ కష్టం తమదిగా భావించి 2003 వ సంవత్సరం కానిస్టేబుల్ బ్యాచ్ కు చెందిన సిబ్బంది అందరూ కలిసి ఆ కుటుంబానికి ఆర్థికంగా ఆసరా కల్పించాలనే ఆశయం తో, ఆలోచనతో ముందడుగు వేశారు. సాయంలో మేము ముందున్నాం అనిపించుకున్నారు. పెనమలూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణం తో 14-10-2023 వ తేదీన మరణించిన హెడ్ కానిస్టేబుల్-2991 చంద్ర నాగరాజు కుటుంబానికి తమవంతుగా తోటి జట్టు స్ఫూర్తితో 63,000/- రూపాయలు సమకూర్చి, శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు చేతులమీదుగా హెడ్ కానిస్టేబుల్ భార్య అనితకు, ఆయన కుమార్తె మోనాకు అందజేశారు. ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ ఆయన మృతి బాధాకరం అని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా జిల్లా పోలీస్ శాఖ ఉంటుందని ఏ సమయంలో సహాయం కావాలన్నా చేయటానికి సంసిద్ధంగా ఉంటామని, శాఖా పరంగా రావలసిన ప్రయోజనాలను త్వరితగతిన అమలయ్యేలా చూస్తామని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ కుమార్తెతో మాట్లాడుతూ తన యొక్క చదువు, భవిష్యత్తులో తను ఏం చేయాలనుకున్నది అడిగి తెలుసుకున్నారు. మంచిగా చదువుకొని ఒక గొప్ప అధికారిగా అభివృద్ధి చెందాలని దాని కొరకు ఏ సహాయం కావాలన్నా చేస్తామని హామీ ఇచ్చారు. నాగరాజు లేకున్నా వారు మా పోలీస్ కుటుంబ సభ్యులేనని, అధైర్య పడవద్దని ధైర్యం నింపారు.

# హెపటైటిస్ ఏ వ్యాక్సినేషన్ వేయించటం అవసరం
## - డాక్టర్ సిహెచ్ ఫణికృష్ణ



**విశాఖపట్నం, జూలై 27 (ఆంధ్రపత్రిక) :** హెపటైటిస్ ఏ కేసుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో, విశాఖపట్నంలోని ఆరోగ్య అధికారులు ఈ వ్యాధి గురించి అత్యవసరంగా అవగాహన పెంచడానికి కీలకమైన నివారణ చర్యగా టీకాలను వేయించుకోవటం అవసరాన్ని చెబుతున్నారు. ఈ మేరకు ప్రముఖ పీడియాట్రి క్, వ్యాక్సినిస్ట్ డాక్టర్ సిహెచ్ ఫణి కృష్ణ వ్యాక్సినే షన్ ఆవశ్యతను వివరించారు. విశాఖపట్నం లోని ఒక హాస్పిటల్ నుండి ఇటీవల సేక రించిన డేటా ప్రకారం ప్రతిరోజూ 10-15 మంది రోగులు హెపటైటిస్ ఏ తో వస్తున్నార న్నారు. ఇది ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యల తో పాటుగా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత తెలుపుతుందన్నారు. హెపటైటిస్ ఏ, అత్యంత ప్రమాదకర మైన కాలేయ సంక్రమణ వ్యాధి అని, ప్రధానంగా కలుషితమైన ఆహారం లేదా నీటి వినియోగం ద్వారా వ్యాపిస్తుందన్నారు. వ్యక్తులు, ప్రత్యేకించి హాస్టళ్లలో నివసించేవారు లేదా తరచుగా బయట భోజనాలు చేసేవారు వైరస్ బారిన పడే అవకాశం ఉందన్నారు. సాధారణంగా హెపటైటిస్ ఏ 14 నుండి 28 రోజుల తరువాత బయటపడుతుందని, కామెర్లు, జ్వరం, అనారోగ్యం, ఆకలి లేకపోవటం, అతిసారం, వికారం, వాంతులు మరియు కడుపులో అసౌకర్యం వంటి లక్షణాలు కనిపిస్తాయి," అని చెప్పారు."ఈ లక్షణాలు ముందస్తుగా వ్యాధిని గుర్తించడం తక్షణ వైద్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తాయి" అని వెల్లడించారు. హెపటైటిస్ ఏ బారిన పడకుండా టీకాలు వేయడం, అత్యంత ప్రభావవంతమైన నివారణ చర్యగా నిలుస్తుంది. ఈ టీకా, ఒకే షాట్‌లో ఇవ్వబడుతుంది, ఇది సురక్షితమైనది , అత్యంత ప్రభావవంతమైనది, వైరస్ నుండి దీర్ఘకాలిక రక్షణను అందిస్తుందని తెలిపారు.

# చంద్రబాబు మొక్కలు నాటితే....
# జగన్ చెట్లు నరికివేశాడు

## మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ, జూలై 27 (ఆంధ్రపత్రిక) ;** జన్మభూమి, శ్రమదానం, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ పేర్లతో చంద్రబాబు నాయుడు మొక్కలునాటి పర్యావరణాన్ని పరిరక్షించారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ గత ఐదు సంవత్సరాలల్లో ఆయన పర్యటన కోసం వచ్చినప్పుడల్లా ఆయా ప్రాంతాల్లో పెద్ద పెద్ద వృక్షాలను సైతం నరికివేయించాడని అన్నారు.తూర్పు నియోజకవర్గ పరిధిలోని 6వ డివిజన్ మారుతీనగర్ లోని చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా మిషన్ పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం శనివారం ఉదయం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వాల హయాంలో జన్మభూమి, శ్రమదానం, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అంటూ ప్రత్యేకంగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహించారని చెప్పారు.

ప్రభుత్వం ఆ కార్యక్రమాలను నిర్వహించడమే కాకుండా ప్రజలను, వివిధ సంస్థలను, విద్యార్థులను కూడా అందులో భాగస్వాములను చేశారని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజలకు కూడా పర్యావరణ పరిరక్షణపై అవగాహన వస్తోందని చెప్పారు.

టీడీపీ ప్రభుత్వాల హయాంలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించామని చెప్పారు. గత ఐదు సంవత్సరాల వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క మొక్కను కూడా నాటలేదన్నారు. ఇంకా దురదృష్టకమైన విషయం ఏమిటంటే మొక్కలు నాటకపోగా జగన్మోహన్రెడ్డి పర్యటనల పేరుతో వందలాది మొక్కలను నరికివేశారని చెప్పారు. చరితలో అశోకుడు చెట్లు నాటించేను అని చదువుకున్నామని జగన్మోహన్రెడ్డి చెట్లను నరికించేను అని చదువుకోవాల్సి వస్తోందన్నారు. ఒక చెట్టును నరికితే వంద మొక్కలు నాటాలని అన్నారు.

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించిన చైతన్య విద్యాసంస్థలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుజన మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలనే ఆలోచన విద్యార్థులకు రావాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించే విధంగా కూడా చర్యలు తీసుకునేలా వారికి అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పదాల గంగాధర్, గద్దె రమేష్ తో పాటు స్కూల్ ఉపాధ్యాయులు పలువురు ఉన్నారు.

# కేంద్రీకృత వ్యూహంతో బజాజ్ ఫిన్సెర్వ్ ఏఎంసీ లార్జ్ క్యాప్ ఫండ్

**విజయవాడ, జూలై 27 (ఆంధ్రపత్రిక) ;** లార్జ్ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించినట్లు బజాజ్ ఫిన్సెర్వ్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ప్రకటించింది. ఈ విభాగంలో ఒక ప్రత్యేకమైన ఫండ్, అధిక యాక్టివ్ షేర్‌తో, ఎంపిక చేసిన 25-30 స్టాక్‌లపై దృష్టి కేంద్రీకరించే కేంద్రీకృత వ్యూహం. ఈ ప్రత్యేకమైన విధానం ద్వారా, ఫండ్ దీర్ఘకాలికంగా మెరుగైన రిస్క్ సర్దుబాటు చేసిన రాబడిని అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. బజాజ్ ఫిన్సెర్వ్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్ యొక్క ఇటీవలిఅధ్యయనం ప్రకారం, లార్జ్ క్యాప్‌ల ప్రస్తుత వాల్యుయేషన్ వారిదీర్ఘకాలిక సగటు 23.1కి దగ్గరగా ఉంది. లార్జ్ క్యాప్‌లు ప్రస్తుతం వాటి సరసమైన వాల్యుయేషన్‌కు సమీపంలోఉన్నాయని, వాటిని దీర్ఘకాలిక పెట్టుబడులకు ఆకర్షణీయమైనప్రతిపాదనగా మారుస్తుందని ఇది సూచిస్తుంది. మిడ్, స్మాల్ క్యాప్ కేటగిరీలలోని వారి తోటివారి కంటే లార్జ్ క్యాప్ స్టాక్‌లు తక్కువ తగ్గుముఖం పడతాయని, వాటి నష్టాలను వేగంగా తిరిగి పొందుతాయని అధ్యయనం చూపిస్తుంది.

# సేవ, సహాయం చేయడంలో టీడీపీ ముందంజ

## ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ, జూలై 27 (ఆంధ్రపత్రిక) ;** తెలుగుదేశం పార్టీ అంటే కేవలం రాజకీయాలు చేయడమే కాదని, సహాయం అవసరమైన వారికి అందించడంలో కూడా ముందుంటుందని తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. తూర్పు నియోజకవర్గ 4వ డివిజన్కు చెందిన తుళ్లూరి నాగరాజు ఇటీవల చనిపోగా అతని పిల్లలు సన్విత, పరమేశ్వరిల స్కూలు ఫీజు నిమిత్తం రూ.10 వేలు, అలాగే ఇటీవల మరణించిన జట్టు రమణ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని గద్దె రామమోహన్ సొంత నిధులతో వారికి అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు కార్యాలయం వద్ద శనివారం ఉదయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అంటేనే సేవ, సహాయానికి మారుపేరు అని అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేదలకు సహాయం చేయడంతో పాటుగా బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా వేల సంఖ్యలో క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు అందించామన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. తమ పార్టీకి అధికారం ఉన్నా లేకపోయినా టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందంజలో ఉంటారని చెప్పారు. విపత్కర పరిస్థితులు వచ్చినప్పుడు, వరదలు వచ్చినప్పుడు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా నారా భువనేశ్వరి నేతృత్వంలో బాధితులను ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గద్దె క్రాంతికుమార్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, పోలా మన్మధరావు, గద్దె రమేష్, మట్ట నాగేశ్వరరావు, పొట్లూరి దర్శిత్ తదితరులు పాల్గొన్నారు.

# పటమట గంగానమ్మకు సారె సమర్పించిన తెలుగు మహిళలు



**విజయవాడ, జూలై 27 (ఆంధ్రపత్రిక) ;** ఆశాఢ మాసోత్సవాలను పురస్కరించుకుని పటమట 13వ డివిజన్కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు అడ్డకట్టు రామారావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని పటమట గంగానమ్మకు శనివారం ఉదయం సారె సమవర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ గద్దె అనురాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత 13వ డివిజన్ తోటవారి వీధిలోని అడ్డకట్టు రామారావు ఇంటి వద్ద నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వద్ద గల గంగానమ్మ గుడి వరకు తెలుగు మహిళలు సారె తీసుకుని వెళ్ళారు. అమ్మదయతో రాష్ట్రంలో అందరూ శుఖసంతోసాలతో జీవించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గద్దె ప్రసాద్, అడ్డకట్టు పద్మావతి, ముమ్మనేని నీరజ, నాగ కీర్తి, సూతి నాగరతిని, విన్నకోట భవానీ, మాగంటి చైతన్య, మని, శౌంటి సాయిలక్ష్మీ, భ్రమరాంబ, నూతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders,in general, are hereby informed that on account of non-repayment of the Banks due by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank security by the respective borrowers for the loan availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 05th August 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discreation of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further inform that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S. No. | Account Name | Client ID | No.of Acc. | Bal. Outstanding as on 23/07/2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|
| | BRANCH NAME : AMADAVALASA | | | | |
| 1 | Suvvari Vinod Kumar | 4645550 | 4 | 53517.42 | 11.82 |
| 2 | Thonangi Latha | 7589282 | 1 | 27745.94 | 6.1 |
| 3 | Tokka Yoganandarao | 4666387 | 1 | 623615.39 | 125.25 |
| 4 | Vyda Ashok | 7846606 | 1 | 747775.75 | 150 |
| 5 | Yalamanchi Barathi | 7816832 | 3 | 1234017.77 | 259.65 |
| 6 | Yenni Tulasi Rao | 7844454 | 1 | 610502.19 | 122.35 |
| | BRANCH NAME : KOTHAKOTA | | | | |
| 7 | Appanna Nookaraju | 4708798 | 3 | 394439.28 | 78 |
| 8 | Chambakayala Satyanarayana | 4614218 | 3 | 453649.1 | 89.7 |
| 9 | Gatreddi Lakshmi | 4757446 | 1 | 67661.2 | 16.6 |
| 10 | Katamureddy Lakshmi | 4633694 | 1 | 75822.57 | 15.3 |
| 11 | Katamureddy Nookaraju | 4757411 | 1 | 101385.36 | 24.9 |
| 12 | Maraju Durgi Naidu | 4624931 | 1 | 61377.16 | 12.5 |
| 13 | Nammi Hema | 4773808 | 1 | 193875.87 | 38.6 |
| 14 | Setti Ramana | 4625892 | 1 | 83379.6 | 16.6 |
| 15 | Sureddi Venkatalakshmi | 4760666 | 2 | 334233.24 | 84.2 |
| 16 | Vemavarapu Govinda | 4601736 | 1 | 98422.25 | 19.6 |
| | BRANCH NAME : VADLAPUDI | | | | |
| 17 | Gurram Sai Kumar | 4601961 | 2 | 108831.07 | 21.7 |
| 18 | Palivela Nagaraju | 4758607 | 1 | 31078.58 | 7.2 |
| 19 | Rapathi Kanaka Raju | 7615221 | 1 | 21781.31 | 4.4 |
| | BRANCH NAME : TEKKALI | | | | |
| 20 | Chaduvula Sai Ram | 4608044 | 1 | 116214.88 | 24 |
| 21 | Divvala Jeevaratnam | 7623814 | 2 | 297713.36 | 59.5 |
| 22 | Dummu Prabhavathi | 4772423 | 1 | 9339.08 | 22.1 |
| 23 | Duppala Madhavi | 4540919 | 1 | 205875.74 | 46.1 |
| 24 | Gunna Narsimha Murthy | 7627334 | 2 | 739455.27 | 150.4 |
| 25 | Jenela Bhanuprakash | 4774034 | 2 | 408010.2 | 83 |
| 26 | Kappa Kamesu | 4552013 | 1 | 276426.44 | 71.3 |
| 27 | Kikkira Rama Krishna | 7739059 | 1 | 528276.68 | 155.1 |
| 28 | Matta Raveendra | 4598950 | 3 | 148885.3 | 31.7 |
| 29 | Paila Kirankumar | 4762565 | 2 | 37067.59 | 8.4 |
| 30 | Pami Venkata Ramana | 4745508 | 2 | 111438.94 | 22.3 |
| 31 | Perumala Lakshmi Narayana | 4549961 | 2 | 160279.98 | 35 |
| 32 | Pondara Devi | 7720228 | 7 | 1445961.9 | 347.4 |
| 33 | Raulo Harichandra | 4607402 | 1 | 104332.41 | 21.7 |
| 34 | Vajja Girijakumari | 4642395 | 4 | 376528.81 | 74.5 |
| | BRANCH NAME : CHILAKALURIPETA | | | | |
| 35 | Avvaru Krishna Kanth | 4591517 | 2 | 244106.1 | 48.6 |
| 36 | Gopidesi Hanumantha Rao | 7695025 | 1 | 543270.09 | 107.9 |
| 37 | Kalagotla Noorjahan | 7682041 | 5 | 2511329.38 | 499.4 |
| 38 | Shaik Abdul Azeez | 7839516 | 1 | 66377.07 | 15.3 |
| 39 | Shaik Chandolu Dil Shad | 7706202 | 5 | 1835141.81 | 353.2 |
| 40 | Syed Mohammad Rafi | 7724428 | 3 | 229318.62 | 45.1 |
| | BRANCH NAME : GANNAVARAM | | | | |
| 41 | Gajaganti Ramu | 7690726 | 1 | 67168.3 | 13.3 |
| 42 | Gonnuru Seemaiah | 7685296 | 1 | 363797.7 | 72 |
| 43 | Laam Kishore Babu | 7698537 | 1 | 91292.56 | 18.1 |
| 44 | Mareedu Rambabu | 7841034 | 3 | 446898.82 | 89.7 |
| 45 | Perumalla Narendra Kumar | 7674816 | 2 | 1208161.84 | 239.5 |
| 46 | Vemu Sirisha | 7692516 | 2 | 301612.83 | 56.3 |
| | BRANCH NAME : HANUMAN JUNCTION | | | | |
| 47 | Ganganapalli Khyathi Vardhan | 7695320 | 1 | 103904.67 | 20.6 |
| 48 | Jorige Subbarao | 7699557 | 1 | 21419.7 | 4.3 |
| 49 | Sheik Afroz | 7710453 | 2 | 74396.72 | 14.9 |
| | BRANCH NAME : BOBBILI | | | | |
| 50 | Abhilash Bhogi | 4738295 | 1 | 61000.94 | 13.27 |
| 51 | Chukka Ramakrishna | 4769712 | 1 | 67943.77 | 13.5 |
| 52 | Mahesh Kinthali | 4745185 | 3 | 138258.38 | 28.32 |
| 53 | Sateesh Kumar Srungarapu | 4775072 | 1 | 51385.42 | 10.34 |
| 54 | Shaik Basha | 4743131 | 1 | 10980 | 2.58 |
| 55 | Valluru Varalakshmi | 4759337 | 1 | 14229.1 | 2.9 |
| | BRANCH NAME : ISUKAPALLE | | | | |
| 56 | Bussa Rajesh | 7703297 | 1 | 81077.77 | 16 |
| 57 | Vepuri Anusha | 7790928 | 1 | 262888.35 | 53.3 |
| | BRANCH NAME : RAVIPADU | | | | |
| 58 | Deringula Srikanth | 7715476 | 4 | 826077.2 | 164.2 |
| 59 | Gera Sangeetha Rao | 4725859 | 3 | 157346 | 31.5 |
| 60 | Nandigam Mariyadasu | 4771009 | 3 | 141787.03 | 28.2 |
| | BRANCH NAME : GAJAPATHINAGARAM | | | | |
| 61 | Badasingi Simivasa Rao | 4743735 | 1 | 11386.71 | 2.9 |
| 62 | Garugu Srinu | 4771369 | 1 | 13550.74 | 2.8 |
| 63 | Konna Ganesh | 4756457 | 1 | 16427.1 | 4.2 |
| 64 | Nammi Durga | 4773335 | 2 | 293152.44 | 59.2 |
| 65 | Paidi Raju Mandala | 7832785 | 2 | 110954.33 | 23.5 |
| 66 | Sarika Ramu | 4771761 | 2 | 167806.76 | 33.7 |
| 67 | Vaikuntam Saikumar | 4734299 | 1 | 27729.94 | 5.9 |
| | BRANCH NAME : ARASAVILLI ROAD | | | | |
| 68 | Baggu Lakshmi Narayana | 4709239 | 4 | 450171.51 | 89.72 |
| 69 | Erri Ramesh | 4767711 | 1 | 27465.22 | 5.71 |
| 70 | Guruvu Krishnarao | 4761315 | 2 | 149137.65 | 28.18 |
| 71 | Kishore Kumar Tummu | 4674841 | 1 | 14200.21 | 2.93 |
| 72 | Yalamanchi Barathi | 7816832 | 1 | 62596.3 | 11.7 |
| | BRANCH NAME : PALASA | | | | |
| 73 | Anapana Rajesh | 4747853 | 1 | 26556.72 | 5.5 |
| 74 | Dasari Appalaswamy | 4752552 | 1 | 110505.15 | 23.3 |
| 75 | Korla Anil Kumar | 7763170 | 3 | 2036259.77 | 402.3 |
| 76 | Tarakeswara Rao Komani | 4648111 | 3 | 257850.75 | 53.2 |
| | BRANCH NAME : NELLIMARLA | | | | |
| 77 | Adinarayana | 4774405 | 1 | 14076.19 | 2.93 |
| 78 | Amballa Chiranjivi | 4759118 | 5 | 881264.78 | 176 |
| 79 | Avala Satish Kumar | 4752354 | 2 | 81127.9 | 17.2 |
| 80 | Ganesh Bammidi | 4765192 | 1 | 18491.77 | 3.9 |
| 81 | Jaka Sanyasirao | 4769769 | 1 | 71811.04 | 15.3 |
| 82 | Potnuru Durgarao | 4554924 | 1 | 29177.88 | 5.9 |
| 83 | Sangireddi Kamalakara Rao | 4754439 | 1 | 19183.81 | 4.2 |
| 84 | Sippili Muralikrishna | 4763671 | 1 | 149409.65 | 30.2 |
| 85 | Venkataramana Boni | 4755762 | 1 | 29373.89 | 6.1 |
| | BRANCH NAME : VEERAVASARAM | | | | |
| 86 | Bodapati Satyavani | 4730818 | 2 | 138310.44 | 27.71 |
| 87 | Javvadi Uma Maheswara Rao | 7786788 | 1 | 42382.13 | 8.48 |
| 88 | Mukku Suribabu | 4730918 | 1 | 207893.52 | 42 |
| 89 | Pothula Naga Swathi | 4705631 | 5 | 559990.59 | 113.28 |
| 90 | Vanamala Sasireka | 7839694 | 1 | 362451.07 | 71.9 |
| 91 | Yarramsetti Subbarayudu | 4763531 | 2 | 60255.9 | 14.7 |
| | BRANCH NAME : BICCAVOLU | | | | |
| 92 | Bera Balaji | 4734220 | 1 | 91491.25 | 18.53 |
| 93 | Kakarapalli Durga Satish | 4750190 | 3 | 187961.29 | 37.6 |
| 94 | Pilli Venkatesh | 7788800 | 1 | 355977.97 | 70.65 |
| 95 | Sarella Vinod Kumar | 4708681 | 2 | 57719.38 | 11.56 |
| 96 | Tanuku Raju | 7833807 | 1 | 121436.98 | 24.58 |
| 97 | Thota Devi | 7840020 | 1 | 159212.84 | 31.91 |
| | BRANCH NAME : BOMMURU | | | | |
| 98 | Ardhala Anand Kumar | 4764841 | 1 | 26035.14 | 4.9 |
| 99 | Tagaram Ramesh Babu | 4758358 | 1 | 253806.8 | 50.8 |
| | BRANCH NAME : KHANDAVALLI | | | | |
| 100 | Khandapu Hari Krishna | 7594718 | 1 | 80286.69 | 16.14 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in.

Andhra Pradesh | 28.07.2024 Sd/- Authorized Officer, CSB Bank

# మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

## టిడిపి నాయకులు ఎంఎస్ బేగ్ పిలుపు



విజయవాడ పశ్చిమ, జూలై 27, (ఆంధ్రపత్రిక): మొక్కల పెంపకం సామాజిక బాధ్యత అని, ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ పిలుపునిచ్చారు. శనివారం పశ్చిమ నియోజకవర్గం గాంధీజీ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు , స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో ఏర్పాటుచేసిన మొక్క నాటుదాం (గ్రో గ్రీన్) అనే కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్‌తో పాటు ముఖ్యఅతిథిగా బేగ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటిన అనంతరం బేగ్ మాట్లాడుతు గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలి అంటే కచ్చితంగా మొక్కలు అధికంగా నాటాలని, తద్వారా సకాలంలో వర్షాలు కూడా కురుస్తాయని అన్నారు. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత అని, మనమందరం పర్యావరణాన్ని హాని కలిగించే ప్లాస్టిక్ వాడకూడదని అన్నారు. స్కూల్ నందు ఉన్న వంటశ్యాల పరిశీలించిన అనంతరం ప్రధాన ఉపాధ్యాయురాలు స్కూల్ నందు ఉన్న ప్రధాన సమస్యలు వివరించగా వాటిని పరిశీలించి ఎమ్మెల్యే సుజనా చౌదరి, ఎంపీ కేశినేని చిన్ని దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పి.నీరజ, పాఠశాల ఉపాధ్యాయులు షేక్ అబ్దుల్ కుద్దూస్, పి.అన్నపూర్ణ, బి.అరుణ కుమారి, షేక్.ఫజులుల్లా, ఎంఎన్.ఆచార్యులు, కే.చంద్రశేఖర్, పి.వెంకయ్య, కే.జాన్సన్, ఆర్.శాంతా రామ్, వజ్రమ్మ, కే.శివకుమారి, వై.సంధ్యారాణి, ఎం.జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పంట సాగు హక్కు పత్రాలు పంపిణీ

### (కౌలు రైతు కార్డులు) పంపిణీ చేస్తున్న పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్



గూడూరు27జూలై (ఆంధ్రపత్రిక): ఈ సందర్భంగా కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడితే 50 రోజులకే ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు, 3000 పెన్షన్ నుండి 4000 పెంచడంతోపాటు వికలాంగులకు 6000 పెన్షన్, ఉచిత ఇసుక , మెగా డీఎస్సీ ఇలా అనేక సంక్షేమ పథకాలు అందించడంతోపాటు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా మిగిలిన అన్ని హామీలను అమలు చేస్తుందన్నారు, ఇలాంటి ప్రభుత్వంపై మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చూస్తున్నారని, ఈ ప్రయత్నాలను ఎన్డీఏ కూటమి నాయకులు తిప్పి కొట్టాలన్నారు, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి,శయన సోమయ్య, గోపి నాగ బాబు, కాసగాని శ్రీనివాస్, ఎన్ ఏ బేగ్, సర్పంచ్లు చిన్నం రమణ, మొహమ్మద్ రఫీ, కాట్రగడ్డ రత్న బాబు, సత్యనారాయణ, కృష్ణ, రాంబాబు, అంబటి అయ్యప్ప, పోతుల రాము, కట్ట మునేశ్వర్ రావు, బొర్రా శ్రీను,పోతన రామోజీ, సమ్మెట రాఘవ ప్రసాద్,గళ్ళ ఆంజనీయులు, మునగాల భాస్కర్, కొల్లపల్లి రజిని, తోట వేణు, మరియు మండల ఎమ్మార్వో, అగ్రికల్చర్, విఆర్వోలు పాల్గొన్నారు,

## తిరువూరు పట్టణంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తున్న మున్సిపల్ అధికారులు





తిరువూరు జూలై 27 (ఆంధ్రపత్రిక) : తిరువూరు పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షపు నీరు మురుగునీరు ప్రవహించేందుకు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో ఆ నీరు రోడ్లపై నిల్వ ఉండి వాహన చోదకులకు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యంగా మారడంతో తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సైకిల్ పై పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించి నిల్వ ఉన్న వర్షపు నీరు మురుగునీరు ప్రవహించేందుకు మార్గం లేకపోవటాన్ని గమనించి కొందరు డ్రైనేజీలను సైతం ఆక్రమించి నీరు వెళ్లకుండా అక్రమ కట్టడాలను ఏర్పాటు చేసుకోవడంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి వాహన చోదకులకు ప్రయాణికులకు స్థానిక ప్రజలకు తీవ్ర అంతరాయం కలగడంతో ఈ విషయాన్ని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. శనివారం తిరువూరు పట్టణంలోని మధిర రోడ్డు సెంటర్లో డ్రైనేజీ పై అక్రమంగా నిర్మించిన కట్టడాలను ప్రోక్లైన్ సహాయంతో మున్సిపల్ అధికారులు దగ్గరుండి కూల్చి వేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు టౌన్ ప్లానింగ్ అధికారి జగదీష్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త అబ్దుల్‌కలామ్ : షేక్ ఆసిఫ్



విజయవాడ పశ్చిమ, జూలై 27, (ఆంధ్రపత్రిక) : ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త భారత రత్న అబ్దుల్‌కలామ్ అని ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ షేక్ ఆసిఫ్ అన్నారు. వించిపేటలోని షేక్ ఆసిఫ్ కార్యాలయంలో అబ్దుల్‌కలామ్ పదో వర్ధంతిని పురస్కరించుకొని నివాళి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్‌కలామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసిఫ్ మాట్లాడుతూ కలామ్ బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. మిసైల్ మేన్ ఆఫ్ ఇండియాగా గణతికెక్కిన కలామ్ దేశంలో సాంకేతికరంగ అభ్యున్నతికి విశేషమైన సేవలందించారన్నారు. భారతీయ శాస్త్రసాంకేతిక రంగాల్లో ఆయన చూపించిన ప్రతిభ ప్రపంచంలో దేశ ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేసిందన్నారు. దేశాభ్యున్నతి కోసం పాటుపడ్డారని కొనియాడారు. ఆయన జీవితాన్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ బాజీ, షాహిద్, కర్రీ గౌరీ, మురళి, నాయక్ ,రెహమాన్ భాయ్, గిరి ,రషీద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దుర్గా ఘాట్‌లో భక్తుల స్నానాలకు ఏర్పాటుకు వినతి



విజయవాడ పశ్చిమ, జూలై 27, (ఆంధ్రపత్రిక) : కృష్ణానది దుర్గా ఘాట్ లో భక్తులకు స్నానాలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని దుర్గగుడి ఈవో కెఎస్. రామారావుకు రాష్ట్రీయ హిందూ వాహిని సంఘటన ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి అంజిబాబు ఒక వినతిపత్రం సమర్పించారు. శనివారం సాయంత్రం ఈవోని కలిసిన అంజిబాబు ఈ మేరకు ఆయనకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది . దుర్గా ఘాట్‌లో భక్తులకు అవసరమైన మరుగు దొడ్లు లేవని, అలాగే మహిళా భక్తులు దుస్తులు మార్చుకునేందుకు కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అలాగే దుర్గగుడి ఘాట్ రోడ్లో కొండ చరియలు విరిగిపడకుండా శాశ్వత ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జనసేన సభ్యత్వానికి మంచి ప్రజాదరణ

### జనసేన విజయవాడ నగర ప్రధానకార్యదర్శి లింగం శివప్రసాద్



విజయవాడ పశ్చిమ, జూలై 27, (ఆంధ్రపత్రిక): జనసేన క్రియాశీల సభ్యత్వానికి ఎల్లెడలా మంచి ప్రజాదరణ లభిస్తోందని జనసేన విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ చెప్పారు. శనివారం స్థానిక 45 డివిజన్‌లోని సితార సెంటర్ వద్ద జనసేన క్రియాశీల సభ్యత నమోదు కార్యక్రమం లింగం శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాల పట్ల ప్రజల్లో మంచి ఆదరాభిమానాలు కనబడుతున్నాయని చెప్పారు. జనసేన క్రియాశీల సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల రూపాయల విలువైన ప్రమాద బీమా లభిస్తుందని, శాశ్వత పూర్తి వైకల్యం సంభవిస్తే 5 లక్షల రూపాయలు ,అలాగే పాక్షిక శాశ్వతవైకల్యం సంభవిస్తే 2.5 లక్షలు,అలాగే ఏదైనా ప్రమాదంలో గాయాలపాలైతే 50 వేల రూపాయల మేర హాస్పిటల్ కు సంబంధించిన ఖర్చులు కూడా భీమా రూపంలో వస్తాయని చెప్పారు. జనసేన క్రియాశీల సభ్యత్వం కోసం యువతి యువకులు పెద్ద సంఖ్యలో ముందుకు రావడం అభినందనీయమని శివ ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మర్రి శివకృష్ణ, తంగా రవికుమార్ , పెద్ది రెడ్ల సతీష్ ,మనుకొండ పాపారావు, సిరిపురం జోషి కిరణ్, మనుకొండ సాయికుమార్, సంకాబత్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుయువత నాయకుడికి ఆర్థికసాయం



విజయవాడ పశ్చిమ, జూలై 27, (ఆంధ్రపత్రిక): స్థానిక 48వ డివిజన్ ఆంజనేయ వాగు సెంటర్ కి చెందిన కొరికాని ఫణీంద్ర కు అనారోగ్యం త తో పాటు వారి ఫ్యాన్సీషాపు వ్యాపారంలో నష్టంతో రోజులు గడవక చిన్న పిల్లలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత సెక్రటరీ పైలా సతీష్ మానవతా దృక్పథంతో స్పందించి వారికి చేయూత అందచేసారు. ఈ సందర్భంగా కొరికాని ఫణీంద్ర– రేవతి దంపతులకు వారి వ్యాపార అభివృద్ధి, కుటుంబ పోషణ నిమిత్తం 20 వేల రూపాయల ఆర్థిక సహాయం,45 రోజులకు సరిపడా నిత్యవసర సరుకులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్ బేగ్ చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి సారేపల్లి రాధాకృష్ణ , ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధికార ప్రతినిధి బెవర సాయి సుధాకర్ , రాష్ట్ర టిడిపి బీసీ సెల్ కార్యదర్శి బూర కనకారావు, రాష్ట్ర టిడిపి నగరాల సాధికార సమితి సభ్యులు బంక సురేష్, అజీజ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గద్దె రామ్మోహన్‌తో బుద్దా వెంకన్న భేటీ



విజయవాడ పశ్చిమ, జూలై 27, (ఆంధ్రపత్రిక): విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు శనివారం ఉత్తరాంధ్ర ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్నను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్‌ను శాలువాతో సత్కరించడం జరిగింది.

## ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి



మైలవరం, జూలై 27: (ఆంధ్రపత్రిక): ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన ఉత్తమ విద్యను అభ్యసించాలని మైలవరం మండల విద్యాశాఖ అధికారి పీవీ నరసింహారావు ఉద్బోధించారు. ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ మైలవరం ప్రాంత పుర ప్రముఖులు సుంకర అక్కయ్య నాయుడు సౌజన్యంతో ఏర్పాటు చేసిన అచ్చు కాపీ (ప్రింటెడ్ కాపీ) లను శనివారం నాడు స్థానిక శ్రీ లీలావతి గిరిజన పాఠశాల లోని 150 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక లక్ష్యం కావాలని దానిని సాధించేందుకు క్రమశిక్షణతో కష్టపడి చదవాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతమైన లక్ష్యాలతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించాలన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో లభిస్తున్న అపారమైన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. విద్యాభివృద్ధి కోసం తన మాతృ ప్రాంతం పై ఉన్న మమకారంతో సుంకర అక్కయ్య నాయుడు సేవా భావంతో చేస్తున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, మైలవరం పిఎసిఎస్ మాజీ చైర్మన్ సుంకర సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ, సంస్థ కార్యదర్శి జె రాధాకుమారి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం భారత ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాలలో శిక్షా శాప్తాహ్ కార్యక్రమ వారోత్సవాలలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ అనే అంశంపై ప్ల కార్డులు ప్రదర్శించారు.

## ఆడపిల్లను రక్షిద్దాం! విద్యావంతులను చేద్దాం!!

### దూబచర్లలో ఆమెన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం




నల్లజర్ల, జూలై 27 (ఆంధ్రపత్రిక) : అభివృద్ధి పథాన పయనిస్తున్న మన దేశంలో ఆడపిల్లల భవిష్యత్ సైతం అదే దిశగా పయనింపచేద్దాం.. అంటూ పలువురు మహిళామణులు ప్రతిజ్ఞ చేశారు. శనివారం దూబచర్ల లో జరిగిన భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో పాల్గొన్న మహిళా శిశు అభివృద్ధి శాఖ (ఐ.సీ.డీ.ఎస్) సీ.డీ.పి.ఓ పి. బాలత్రిపుర సుందరి ప్రధాన ప్రసంగం చేశారు. బాలికలు చదువుకోవడం ద్వారా విజ్ఞానవంతులై బాలికా చట్టాలపై అవగాహన కలిగి చైతన్యవంతులు కావాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజమండ్రి వన్ స్టాప్ సెంటర్ ప్రతినిధులు మరియకుమారి, సరస్వతి మాట్లాడుతూ, బాల్య వివాహాలు వల్ల చిన్న వయస్సులోనే రక్తహీనత ఏర్పడి ఆ ఆడపిల్లల ప్రాణానికే ప్రమాదమని చెబుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. వైద్య ఆరోగ్య శాఖ క్షేత్రస్థాయి పర్యవేక్షకులు అన్నమ్మ మాట్లాడుతూ, ప్రతీ బాలికా ఆరోగ్యం పట్ల పూర్తి అవగాహన కలిగి వుండాలని పోషకాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.

**ఆమెన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రుతు రుమాళ్ళు పంపిణీ**

దూబచర్ల లో జరిగిన భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన స్వచ్ఛంద్ద సేవా సంస్థ ఆమెన్ ట్రస్ట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని బాలికలకు రుతుక్రమం సమయంలో అవసరమైన రుతు రుమాళ్ళను అందజేశారు. ఆమెన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇవాంజలిన్ అశోక్ బాలికలకు రుతు రుమాళ్ళ తో పాటు ఆరోగ్య అవగాహన కల్పించే కరపత్రాలను సైతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైస్కులు ప్రధానోపాధ్యాయిరాలు బి.సుమతి, ఐ.సీ.డీ.ఎస్ సూపర్ వైజర్ ఎం.హారతి, వైద్య ఉద్యోగుల సంఘం నాయకులు జి.వి.వి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చింతన గట్ల వాసుపై దాడి హేయమైన చర్య



విజయవాడ జులై 27 (ఆంధ్రపత్రిక) : 2024లో జరిగిన ఎలక్షన్ లో బీఎస్పీ పార్టీ తరఫున గుంటూరు నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసినటువంటి (కుమ్మరి కమ్యూనిటీ) చింతన గట్ల వాసు ఇంటి వద్ద శుక్రవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో గుంటూరు సిటీలో గుర్తు తెలియని కొంతమంది దుండగులు ఇంటి నుండి బయటికి పిలిచి వారి మీద దాడి చేయడం జరిగింది. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా ఏ పార్టీ నుంచి పోటీ చేయవచ్చు. ఏ పార్టీ అధికారం శాశ్వతం కాదు. ఎలక్షన్ అప్పుడే రాజకీయాలు చేయాలి, ఎలక్షన్ అయిన తరువాత గెలిచిన పార్టీ అభివృద్ధికి సహకరించాలి. అంతేగాని కక్ష పూర్వకంగా దాడి చేయడం మంచి పద్ధతి కాదు ప్రజాస్వామ్య దేశంలో 144 కోట్ల జనాభాలో ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు పోటీ చేయవచ్చు. ప్రజలు తమ వంతు బాధ్యతగా ఓటు వేసి మంచి వారిని గెలిపిస్తారు. మంచినే మనం రాజకీయాల్లో తీసుకోవాలి చెడును ప్రోత్సహించకూడదు. కానీ నిన్న వాసు గారి మీద జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం, ప్రజాస్వామ్య దేశంలో మంచి పద్ధతి కాదని ఆల్ ఇండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక ఫౌండర్ యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్ నాగిరెడ్డి. దశరథ రామిరెడ్డి గారు, ప్రత్యేక హోదా జాయింట్ యాక్షన్ కమిటీ స్టేట్ కన్వీనర్ సమాజ్వాది పార్టీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మర్రి రాజా శ్రీనివాసరావు, ఆంధ్రరాష్ట్ర ప్రజా సమితి పార్టీ రాష్ట్ర కన్వీనర్ జి.ఎస్. ఫణిరాజ్ తీవ్ర స్థాయిలో ఖండించారు.

## మానవ అక్రమ రవాణాను నిరోధించేందుకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలి

### – సీ.ఐ.డీ ఎస్పీ



విజయవాడ/ అమరావతి జూలై 27 (ఆంధ్రపత్రిక) : మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు భాధ్యతగా ముందుకు రావాలని, సమిష్టిగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లు (ఎ.హెచ్.టి.యు), మహిళా సంరక్షణ విభాగం–సీఐడీ ఎస్పీ కేజీవీ సరిత పిలుపునిచ్చారు. ప్రపంచంలో మాదక ద్రవ్యాలు, ఆయుధాల అక్రమ రవాణా తర్వాత మానవ అక్రమ రవాణా మూడో అతిపెద్ద వ్యవస్థీకృత నేరంగా మారిందని ఆమె అన్నారు.30 జూలై 2024న జరుపుకోబోతున్న ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళా సంరక్షణ విభాగం, సి.ఐ.డి. హెడ్ క్వార్టర్స్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మానవ అక్రమ రవాణా నిరోధపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సి.ఐ.డి. ఆంధ్ర ప్రదేశ్ ఎ.హెచ్.టి.యు. నోడల్ సంస్థతో కలిసి హెల్ప్ విముక్తి రూపొందించిన వాల్ పోస్టర్‌ను శ్రీమతి. సరిత ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా శ్రీమతి సరిత మాట్లాడుతూ సైబర్ నేరాల ద్వారా మానవ అక్రమ రవాణా కొత్త రూపం దాలుస్తోందని పేర్కొన్నారు. సైబర్ స్కామింగ్ ద్వారా జరిగే మానవ అక్రమ రవాణాను గుర్తించడం, దానిపై చర్చించడం, దృష్టి సారించడం మరియు నిరోధించడం అవసరమన్నారు. ఆర్థిక సైబర్ మోసగాళ్లు విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ యువతను మోసం చేయడంతోపాటు కొన్ని ఆగ్నేయాసియా దేశాలకు వారిని అక్రమ%శీ%గా రవాణా చేసి సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు.మానవ అక్రమ రవాణా ద్వారా ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని, అమాయకుల ప్రాణాలు బలి అవుతున్నాయని ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ సీఐడీ ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో హ్యూమన్ ట్రాఫికింగ్ లాంటి క్రూరమైన నేరాలను అరికట్టేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, అందుకే ప్రతి జిల్లాలో మానవ అక్రమ రవాణా నిరోధక యూనిట్లు (ఏ.హెచ్.టి.యూ) ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో, విముక్తి ప్రెసిడెంట్ అపూర్వ, సెక్రటరీ పుష్ప, జాయింట్ సెక్రటరీ మౌనిక మరియు హెల్ప్ కమ్యూనికేషన్ ఆఫీసర్ నితిన్ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ బ్యాగ్‌లను వాడవద్దంటూ అవగాహనా ర్యాలీ




విజయవాడ పశ్చిమ, జూలై 27, (ఆంధ్రపత్రిక): పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ బ్యాగులను వాడవద్దని అవగాహన కల్పిస్తూ సఫాయి కర్మచారి వెల్ఫేర్ అసోసియేషన్ అండ్ ట్రీస్ గ్రూప్ ఆధ్వర్యంలో వన్‌టౌన్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వాహకులు మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ వస్తువులు పర్యావరణానికి ఎంతో హాని చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ రహిత దేశంగా మన దేశాన్ని చక్క దిద్దుకోవడం అవసరమని వారు అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు బండి కాళేశ్వరరావు, తుపాకుల రమణమ్మ, బంగారు శివ నాగరాజు, విశ్వం శెట్టి లక్ష్మీనారాయణ ,కొమర ఎల్లారావు, పాలెపు శివకుమార్, రేఖ ,చొక్కాకుల రమేష్ ,సింగంపల్లి దుర్గారావు, విశ్వం శెట్టి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

# స్వచ్ఛమైన పరిపాలన అందిద్దాం

**కృష్ణాజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహణ**

**రాష్ట్ర గనులు, భూగర్భ, జియాలజీ, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**








**మచిలీపట్నం జూలై 27 (ఆంధ్రప్రత్రిక) ;** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్వచ్ఛమైన పరిపాలన అందించి, వారికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలబెడదామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కృష్ణాజిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మంత్రి రవీంద్ర మాట్లాడుతూ జిల్లాలో నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులకు అభినందనలు, జడ్పిటిసి, ఎంపీపీ ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున శుభాకాంక్షలు. ఎన్నో ఆశలతో ఎన్నో బాధల నుండి బయట పడాలని ప్రజలు 95% మాండేట్ ఇచ్చి గురుతర బాధ్యత మాపై ఉంచారని అన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 కు 16 స్థానాలు కూటమి ప్రభుత్వానికి ఇచ్చారని అన్నారు. వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాల్సిందని, బందరు పోర్టు పనులు వేగంగా పరిగెత్తించాలని, బిపిసిఎల్ కంపెనీ మన ప్రాంతంలో 60 నుండి 70 వేల కోట్ల పెట్టుబడులతో రిఫైనరీ ఏర్పాటుకు ముందుకు వస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ సంక్షేమ పాలన అందించాలని, అందుకు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు సహకరించాలని, జిల్లాను నెంబర్ వన్ స్థానంలో ఉంచడానికి సంయుక్తంగా కృషి చేద్దామన్నారు.సభను ప్రారంభించిన జిల్లా పరిషత్ చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ముఖ్యంగా గ్రామీణాభివృద్ధిలో రోడ్లు తాగునీరు సమస్యలు పరిష్కరిస్తూ 15వ ఆర్థిక సంఘం నిధులతో అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మహిళల స్వావలంబన కోసం కుట్టు మిషన్లు వంటి వాటిని అందించి వారి జీవనోపాధికి తోడ్పాటు ఇస్తున్నట్లు తెలిపారు నూతనంగా ఎన్నికైన పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు, సమన్వయంతో జిల్లా అభివృద్ధి పథంలో నడుపుటకు కృషి చేస్తామన్నారు.జిల్లాలో నూతనంగా ఎన్నికైన అవనిగడ్డ, పామర్రు, గన్నవరం, గుడివాడ, పెడన శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్ సభలో మాట్లాడుతూ వారి వారి నియోజకవర్గాల్లో సమస్యలు ప్రస్తావించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సభ్యులు ప్రస్తావించిన సమస్యలపై వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం వ్యవసాయం, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, రహదారులు తదితర అజెండా అంశాలపై సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులచే సమాధానాలు ఇప్పించి, సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి, జడ్పీ చైర్ పర్సన్, జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఆయా మండలాల్లో తాగునీటి సమస్యలపై సభ్యులు లేవనెత్తిన అంశాలపై పరిష్కార చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో 7 నియోజకవర్గాల్లో జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి మంచినీటి కులాయి అందించే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో గ్రామాల్లో ఫాగింగ్ చేయడం నీటి నిల్వ కుంటల్లో డ్రైన్లలో ఆయిల్ బాల్స్ చల్లాలని తద్వారా దోమల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.పాఠశాల భవనాలు లేని చోట్ల మంజూరు చేయాలని, పాఠశాలల్లో టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలని ఆట స్థలం సమస్యలు ఉంటే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. వ్యవసాయ, ఇరిగేషన్ అంశాల్లో జరిగిన చర్చలో జిల్లాలో కాలువలు, మురుగు కాలువల్లో గుర్రపు డెక్క, తూడు తొలగింపు పనులు ఇంతవరకు చేపట్టకపోవడంవల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు ప్రస్తావించగా, వచ్చే ఏడాది నుంచి ముందుగానే కాలువల నిర్వహణ పనులు, మురుగు కాలువలలో సిల్టు తొలగింపు పనులు చేపట్టేలా చూస్తామని మంత్రి, జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రైవేటు స్కూళ్లలో 25% సీట్లు పేదలకు కేటాయించేలా ప్రభుత్వ ఉత్తర్వులు అమలు కావడం లేదని సభ్యులు ప్రస్తావించగా, ఫీజు రెగ్యులేషన్ కమిటీలను యాక్టివేట్ చేయాలని, ప్రభుత్వ పథకాలు గురించి ప్రజాప్రతినిధులకు ముందుగా తెలియజేయాలని జడ్పీ చైర్ పర్సన్ అధికారులను ఆదేశించారు జడ్పీటీసీలు వచ్చే ఆగస్టు 15 తేదీన జెడ్పి పాఠశాలల్లో జాతీయ జెండా ఎగరవేయడానికి ఆదేశాలు ఇవ్వాలని కోరగా రాష్ట్రస్థాయిలో ఈ అంశంపై చర్చిస్తామని మంత్రి అన్నారు.భారత మాజీ రాష్ట్రపతి అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి జడ్పీ చైర్పర్సన్, కలెక్టర్, శాసనసభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.జడ్పీ సీఈవో ఆనంద కుమార్ తొలుత సభకు స్వాగతం పలికి అజెండా అంశాలు వివరించారు.ఈ సమావేశంలో కృష్ణ, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, 3 జిల్లాల వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియంహై స్కూల్ నందు

# అమ్మ పేరుతో మొక్క కార్యక్రమం





**బంటుమిల్లి 27జూలై (ఆంధ్రప్రత్రిక) :** బంటుమిల్లిలోని సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం నాడు, పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష మరియు నేషనల్ గ్రీన్ కార్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'శిక్ష సప్తహ్' కార్యక్రమంలో భాగంగా మరియు పర్యావరణ విద్య పథకంలో భాగంగా అమ్మ పేరుతో మొక్క అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆవరణలోని ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఝాన్సీ సాబు మొక్కలు నాటి, విద్యార్థులచే మొక్కలు నాటించి విద్యార్థులకు అనేక సూచనలు తెలియజేస్తూ విద్యార్థి దశ నుండే మొక్కలు పెంచే అలవాటును అలవర్చుకోవాలని తద్వారా పర్యావరణ పరిరక్షణలో తన వంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని మరియు మనం నివసించే ప్రదేశాలలో తల్లిదండ్రులను పెద్దలను కూడా మొక్కలు నాటే విధంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ విధంగా మనమే మన పర్యావరణాన్ని కాపాడుకోగలుగుతామని విద్యార్థులకు పర్యావరణం పై గల బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సంబందించిన విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం అంతా స్కూల్ డైరెక్టర్ సాబుజాన్ పర్యవేక్షణలో జరిగింది.

## మొక్కలను ప్రతి ఒక్కరు

# శ్రద్ధగా సంరక్షించాలి





**నూజివీడు, జూలై 27 (ఆంధ్రప్రత్రిక) :** అన్నే రామకృష్ణయ్య జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లిలో శనివారం వనమహోత్సవము కార్యక్రమము నిర్వహించడం జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి. రాధి కారాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పుట్టినరోజున మొక్క నాటాలని తెలిపారు. గోగినేని శ్రీనివాస కుమార్ అప్పారావు మాట్లాడుతూ తల్లి పేరుతో మొక్కను నాటి సంరక్షించుకోవాలని తెలిపారు. శ్రీ పల్లగాని వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలలో గాని,ఇంటి దగ్గర గాని, గ్రామంలో గాని ప్రతి సంవత్సరము ఒక మొక్క నాటాలని తెలిపారు. మొక్క వలన ఆక్సిజన్ లభిస్తున్నదని తెలిపారు. మొక్కలు పెంచడం వలన పర్యవరణ సమతుల్యము ఏర్పడి సకాలంలో వర్షాలు కురుస్తాయిని విద్యార్థులకు తెలియ చేయడం జరిగినది. శ్రీ యలర్తి నరసయ్య మాట్లాడుతూ మనుగడకు ముఖ్యమైనది మొక్క. మొక్క పెరిగి వృక్షంగా తయారై అందరికీ నీడను ఇవ్వడం ఫలాలను అందించడం జరుగుతుంది. శ్రీమతి బండి విజయ రాణి మాట్లాడుతూ పకృతిని కాపాడే భాద్యత ప్రతి ఒక్కరి ది అని తెలిపారు. శ్రీమతి కోటేశ్వరమ్మ మాట్లాడుతూ మొక్కలను పెంచి భావితరాల భవిష్యత్ కు బాటలు వేయాలని కోరారు. మొక్కలను పెంచండి పర్యావరణమును కాపాడాలని తెలిపారు. మొక్కలును పెంచి కాలుష్యాన్ని నివారించుకోవచ్చునని తెలిపారు. మొదట మొక్కను విద్యార్థి ధనుష్ కార్తికేయ తల్లి పావనీ నాగదీపిక చే మొదటి మొక్కను నాటించడంజరిగినది.ఈ కార్యక్రమంలో గోగినేని శ్రీనివాస కుమార్ అప్పారావు, పల్లగాని వెంకటేశ్వరరావు,యలర్తి నరసయ్య, కొచ్చర్ల వీర్రాజు, బండి విజయ రాణి, భావిశెట్టి వీరయ్య ట్రస్ట్ సభ్యులు ఉపాధ్యాయులు రవీంద్ర, మల్లేశ్వరి, కృష్ణవేణి, సౌజన్య ,మనోహరం, కోటేశ్వరమ్మ, జల్ది లక్ష్మి, మోహన్ రావు ,రంగారావు, సాకారవి, బాలు, పుల్లారావు నాన్ టీచింగ్ సిబ్బంది రవి, మరియమ్మ పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ లక్ష్మి పాల్గొన్నారు

## బాలలను సదాశయాల వైపు నడిపించాలి

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక







**మచిలీపట్నం జూలై 27 (ఆంధ్రప్రత్రిక) ;** నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, వారిని ఉన్నత ఆశయాల వైపు నడిపించాలని, వారిని బాల్యం నుండే మంచి మార్గం వైపు తీర్చిదిద్దాల్సిన అవసరం, బాధ్యత ఎంతైనా ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ అరుణాసారిక అన్నారు.శనివారం నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయం స్పందన కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక జువనైల్ పోలీస్ యూనిట్ల సభ్యులకు బాలల హక్కుల న్యాయ చట్టాలపై నిర్వహించిన శిక్షణా తరగతులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణాసారిక ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణా తరగతులను ప్రారంభించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ దేశ జనాభాలో దాదాపు 25 శాతం ఉన్న బాలల హక్కుల పరిరక్షణకు ఎన్నో చట్టాలు ఉన్నాయన్నారు. ఉచిత నిర్బంధ విద్య, ఆరోగ్య పరిరక్షణ, మానవ అక్రమ రవాణా నిషేధం, వెట్టి చాకిరి నిర్మూలన, బాల బాలికలపై ఆకృత్యాల రక్షణ చట్టం (పోక్సో చట్టం), బాలల న్యాయం, బాల కార్మిక నిర్మూలన వంటి చట్టాలు బాలల సంక్షేమం, ప్రయోజనాలను సంరక్షించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాయని తెలిపారు. బాలల సంక్షేమమే పరమావధిగా "ప్రత్యేక జువైనైల్ పోలీస్ యూనిట్లను" ఏర్పాటు చేసి ఆయా చట్టాలపై జిల్లా, గ్రామస్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు న్యాయ సేవాధికార సంస్థలను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ప్రత్యేక జువనైల్ పోలీస్ యూనిట్ల సభ్యులకు బాలల న్యాయ చట్టాల పట్ల మరింత అవగాహన కలిగించేందుకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణాకాలంలో అనేక విషయాలను తెలుసుకుని వాటిని విధి నిర్వహణలో అమలుపరిచే విధంగా బాలల పరిరక్షణకై పాటుపడాలని కోరారు.జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రుల బాధ్యతారాహిత్యం, కుటుంబ, సామాజిక, ఆర్థిక పరిస్థితులు, చెడు స్నేహాల ప్రభావంతో సమాజంలో బాలలు నేరప్రవృత్తి వైపు పయనించేందుకు ఎక్కువ ఆస్కారం ఉందని, బాలలు సన్మార్గంలో పయనించేందుకు తల్లిదండ్రులు, బంధువులు, టీచర్ల ప్రత్యేక శ్రద్ధ ఎంతో అవసరం అన్నారు. బాలల న్యాయ చట్టాలపై పూర్తి అవగాహన కలిగించుకుని వారిని సమాజానికి విలువైన వారిగా తయారు చేసేందుకు కృషి చేయాలని కోరారు. జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలో మత్తు పదార్థాల సేవనం దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి చిన్నంశెట్టి రాజు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి రామకృష్ణయ్య, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్, గవర్నమెంట్ అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ పి రామ్మోహన్ రెడ్డి, హెల్ప్ ఎన్జీవో సెక్రెటరీ ఎమ్మెస్ రామ్మోహన్, ఇతర పోలీసు అధికారులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి హైస్కూల్లో తల్లికి వందనం కార్యక్రమం





**నూజివీడు, జూలై 27 (ఆంధ్రప్రత్రిక) :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ చొరవతో తలపెట్టిన తల్లికి వందనం " కార్యక్రమం, నూజివీడు మండలం గొల్లపల్లి, అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు పి. రాధిక రాణి,మాజీ సర్పంచ్ గోగినేని శ్రీనివాస్ కుమార్ అప్పారావు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు - తల్లిదండ్రులు,బిజెపి, టిడిపి,జనసేన, వైసిపి నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పచ్చదనం గురించి, అమ్మ ప్రేమ గురించి, వాతావరణ కాలుష్యం వల్ల పొంచి ఉన్న ప్రమాదం గురించి వక్తలు వివరించారు. అందుకే పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్క ను పెంచాలని కోరారు. రామకృష్ణ పబ్లిక్ ట్రస్ట్ వారు ఈ పచ్చిదనం రక్షణ కు తగువిధంగా సహకారం అందించాలని కోరారు.

## నూజివీడు ట్రిపుల్ ఐటీలో

# వైస్ ఛాన్సలర్ డైరెక్టర్లను నియమించాలి

**ట్రిపుల్ ఐటీ విద్యార్థుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా?**





**నూజివీడు, జూలై 27 (ఆంధ్రప్రత్రిక) :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో నూజివీడు త్రిబుల్ ఐటీ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె శివారెడ్డి రాష్ట్ర కోశాధికారి సాయికుమార్ రాష్ట్ర గర్ల్స్ కో కన్వీనర్ చిన్నం ప్రీతి లు మాట్లాడుతూ నూజివీడు త్రిబుల్ ఐటీ నందు వైస్ ఛాన్సలర్ లేకపోవడం విద్యార్థుల సమస్యలను తెలుసుకునే నాథుడే లేకపోయారన్నారు హాస్టల్ నందు సరైన భోజనాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని డైరెక్టర్ గారికి విద్యార్థులు చెప్పిన వాటిని పరిష్కారం చేయడం లేదన్నారు తక్షణమే త్రిబుల్ ఐటీలలో వైస్ ఛాన్సలర్ డైరెక్టర్లను నియమించాలని డిమాండ్ చేశారు విద్యార్థులను బూతులు తిడుతున్న హాస్టల్ వార్డెన్ సుబ్బలక్ష్మి గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని కోరారు క్యాంపస్ లో మద్యం సరఫరా పై గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సరఫరా చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి విద్యార్థుల ఆరోగ్యాలని కాపాడాలని డిమాండ్ చేశారు అనంతరం డైరెక్టర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ గారిని కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. వారు సానుకూలంగా స్పందిస్తూ నూతన వైస్ ఛాన్సలర్ రాగానే అన్ని సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణాజిల్లా నాయకుడు సాదిక్ ఎన్టీఆర్ జిల్లా నాయకుడు సురేష్ నాయకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## జెండా ఆవిష్కరణ కార్యక్రమం

# విజయవంతం చెయ్యండి



**నూజివీడు, జూలై 27 (ఆంధ్రప్రత్రిక) :** సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ కమిటీ సమావేశం రమణక్కపేట గ్రామంలో జరిగింది. కామ్రేడ్ చారు మజుందార్ 52వ వర్ధంతి మరియు 50వ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జెండా ఆవిష్కరణ జులై 28-29-30 తేదీలలో జరుపుకోవాలని కమిటీ అభిప్రాయ పడింది. కార్యదర్శి వేముల బక్కయ్య మాట్లాడుతూ రమణక్కపేట, చెక్కపల్లి, గుల్లపూడి గ్రామాలలో జెండా ఆవిష్కరణ జరుగుతాయని ఈ కార్యక్రమానికి సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ కొన్ని తీర్మానాలు ప్రవేశపెట్టారు.అరుంధతి నగర్ దళిత కాలనిలో సమస్యలు వేల్లునునుకొని పోయాయని సమస్యలను కుటమి ప్రభుత్వం అమలు జరపాలని డిమాండ్ చేస్తూ సర్వే నంబర్: 260 లో పేదల సాగు భూములకు అసైన్మెంట్ కమిటీ జరిపి అడవి క్లాసిఫికేషన్ మార్చి పట్టాలు మంజూరు చేయాలని,సర్వే నంబర్ 249 లో సాగుదారుల రికార్డుల ప్రకారం సర్వే జరిపి అందులో దళితులు ఉపయోగించుకుంటున్న స్మశాన భూమిని సరిహద్దులు గుర్తించి రికార్డులలో నమోదు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం వేతనాలు రెండున్నర మాసాలుగా చెల్లించాలని,తూర్పు దళిత వాడకు మినీ అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం కొనసాగుతున్న అంగన్వాడి సెంటర్ కు చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని,ప్రభుత్వ పాఠశాల మంజూరు చేయాలని, కాల్వపై వంతెన నిర్మాణం చేపట్టి రహదారిని సర్వే జరిపించాలని,కమ్యూనిటీ భవనము మంజూరు చేయాలని, జిల్లా పరిషత్ ఆట స్థలమును ఆక్రమణ తొలగించి పాఠశాలకు స్వాధీనపరచాలని,చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఇల్లు లేని పేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టాలని కాలనీలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని, పశువులు ఆస్పత్రికి నిధులు మంజూరు చేసి నూతన భవన నిర్మాణం చేపట్టాలని,గ్రంథాలయంలో మౌలిక వసతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

కమిటీ ఏకగ్రీవంగా తీర్మానలను ఆమోదించింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం,అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఆమదాల చినబాబు,వేముల చంటి, వేముల మహాలక్ష్మి,నందిపాము రాణి, ధారా బేబిషాలని, ఆముదాల సురేష్,ఆముదాల విజయలక్ష్మి ,ఆముదాల రాజేష్ ,అరకుట్ల సింధుజ ,అరకుట్ల సహృది ,నందిపాము కుమారి, ఆముదాల సునీత, పల్లి పాము భవాని, ఆమదాల పార్వతి, ఆముదాల పుష్పలత ,ఆముదాల వజ్రం , జుజ్జువరపు పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదమర్రి మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన...

# త్వరలో నూతన పీహెచ్‌సీ అందుబాటులోకి...

**చిత్తూరు- గుడియాత్తం రోడ్డు మరమ్మత్తులు అవసరమైన ప్రతిపాదన లను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశం...**

**పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ చొరవతో కదలిక ....**





**యాదమర్రి, జులై 27( ఆంధ్రపత్రిక ):** యాదమర్రి లో నూతనంగా నిర్మిస్తున్న సామాజిక ఆరోగ్య కేంద్రం ను త్వరితగతన పూర్తి చేసి పది రోజులలో ప్రజలకు అందు బాటులోకి తీసుకొని రావాలని, చిత్తూరు- గుడియాత్తం రహదారి మరమ్మత్తులకు అవసరమైన ప్రతిపాదన లను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ యాదమర్రి మండలంలో ఆకస్మికంగా పర్యటించారు.సంతగేటు వద్ద నూతనంగా నిర్మిస్తున్న సామాజిక ఆరోగ్య కేంద్రం ను పరిశీలించిన అనంతరం చిత్తూరు- గుడియాత్తం రోడ్డు ను పరిశీలించారు.

**ఎమ్మెల్యే చొరవతో కదలిక...**

పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ చొరవతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు, అంతర్ రాష్ట్ర రహదారి మరమ్మతుల పనుల్లో కదలిక చోటు చేసుకోవడం గమనార్హం. ప్రస్తుత ఎమ్మెల్యే మురళీ మోహన్ గత సంవత్సర కాలంగా మండల వ్యాప్తంగా అనేక పర్యాయాలు పర్యటించారు.అందులో అత్యంత ప్రాధాన్యాతగా అంతర్ రాష్ట్ర రహదారి మరమ్మతులకు గత నెల కుప్పం పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి,నారా చంద్ర బాబు నాయుడు దృష్టికి, అనంతరం అమరావతిలో ప్రత్యేకంగా మంత్రి నారా లోకేష్ తో సమావేశమై రహదారి నిర్మాణం కొరకు వినతి అందజేయడంతో పనుల్లో పురోగతి చోటుచేసుకుంది.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా నిర్మిస్తున్న సామాజిక ఆరోగ్య కేంద్రం ను పూర్తి చేయాలని,ప్రస్తుతం జరుగుతున్న పనులు సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యతతో పూర్తి చేసేలా చూడాలని తెలిపారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్మించిన అన్ని గదులను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్ కు పూర్తిగా టైల్స్ వేయాలని ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు విధులు నిర్వహించే సిబ్బందికి, డాక్టర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

యాదమర్రి పి హెచ్ సి కి రోజుకు 100 ఓపి కలదని, 24 గంటలు స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉంటారని, ఒక డాక్టర్ తో కలరని, మందులకు ఎటువంటి కొరత లేదని అదనపు డీఎం , హెచ్ ఓవెంకటప్రసాద్, మెడికల్ ఆఫీసర్ సురేఖ,డా, తులసి ,సీ,హెచ్,ఓ,లక్ష్మీనారాయాణలు కలెక్టర్ కు వివరించారు..

అనంతరం చిత్తూరు- గుడియాత్తం అంతరాష్ట్ర రోడ్డును పరిశీలించారు. ఈ రోడ్డును మరమ్మత్తులు చేసేందుకు అవసరమైన ప్రతిపాదన లను సిద్ధం చేయాలని ఆర్ , బి ఎస్.ఈ ఉమా మహేశ్వర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్ , బి ఈఈ స్టాండ్లీ జోన్స్, డిప్యూటీ ఈ గోవర్ధన్,తాహశీల్దారు దైవాదీనం,ఆర్,ఐ,ప్రసాద్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రైల్వే కాంటాక్ట్ కార్మికులకు సమాన పనికి - సమాన వేతనం ఇవ్వాలి

### - సి. ఐ.టి.యు డిమాండ్



**గూడూరు జులై 27( ఆంధ్రపత్రిక ):** గూడూరు రైల్వే జంక్షన్ లో రైల్వే కాంటాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి - సమాన వేతనం ఇవ్వాలని సి. ఐ.టి యు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సీ.ఐ.టీ.యు సెంట్రల్ కమిటి రైల్వే కాంటాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సి.ఐ.టి.యు నాయకులు గూడూరు రైల్వే జంక్షన్ స్టేషన్ మాస్టర్ పి.వెంకటేశ్వరరావు కు దీర్ఘకాలికంగా ఉన్న పలు డిమాండ్స్ పై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలు నుండి రైల్వే స్టేషన్లో పారిశుధ్య కార్మికులు సుమారు 35 డిపార్ట్మెంట్లో పర్మనెంట్ కార్మికులతో సమానంగా స్కిల్డ్, అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, కేటగిరీలలో విధులను నిర్వహిస్తూ రైల్వేలకు సేవలు అందిస్తున్నారు అన్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది కోట్ల రూపాయలు రైల్వేలకు ఆదాయం తెచ్చిపెట్టడంలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చట్టబద్ధమైన కార్మిక చట్టాలను కాంటాక్ట్ ద్వారా అమలు చేయించే బాధ్యత అసలు యజమానిగా ఉన్న రైల్వే యాజమాన్యానిదేనని తెలిపారు., కాని రైల్వే యాజమాన్యం అమలు చేయించడంలో తగు శ్రద్ధ కనబరచడం లేదని వారు తెలియజేశారు. తమ 31 డిమాండ్స్ పై ఈనెల జూలై 29 వ తేదీన రైల్వే డి.ఆర్.ఎం. ఆఫీసుల ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ధర్నాలో రైల్వే కాంటాక్ట్ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు గౌరవాధ్యక్షులు జోగి శివకుమార్, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, అడపాల ప్రసాద్,బి.చంద్రయ్య, ఎస్కే.మున్నా, ఆసిమ్,శీను పాల్గొన్నారు.

# ఆయన ప్రతి అడుగు అభివృద్ధి వైపే..







**జీ పాల్యం గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలి-గ్రామాన్ని సుంద రీకరణగా తీర్చిదిద్దుతా!-వీధి దీపాలకు వెలుగులు-పద్మా నగర్ వీధులకు కొత్త శోభ-పద్మనగర్ లో ఫ్రైడే- డ్రై డే కార్యక్రమం: తెదేపా నేత రాజశేఖర్ రెడ్డి**

**రేణిగుంట,జూలై27,(ఆంధ్రపత్రిక):** జీ పాల్యం గ్రామ సచివాలయం పరిధిలోని పద్మా నగర్ నందు గత నాలుగు రోజులుగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం సచివాలయ సిబ్బంది, మరియు ఆరోగ్య సిబ్బంది తో ఫ్రైడే-డ్రై డే ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం జెసిబి సహాయంతో బాగు చసి పలు వీధులకు కొత్త శోభను తెచ్చారు.ఈ సందర్భంగా తెదేపా సీనియర్ నేత రాజశేఖర్ రెడ్డి శుక్రవారం పద్మా నగర్ లో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆయన సతీమణి బొజ్జల రిషితా రెడ్డి సూచనల తో గ్రామాలపై ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. ప్రతి శుక్రవారం "ఫ్రైడే-డ్రై డే"ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం వారంలో ప్రతి శుక్రవారం సచివాలయ పరిధిలోని ఒక్కో గ్రామాన్ని దశలవారీగా ఈ ఓ పి ఆర్ డి వెంకటరత్నమ్మ కార్యదర్శి రాధిక డిజిటల్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఏఎన్ఎం, ఆషా వర్కర్లు, గ్రామ సర్వేయర్, వీఆర్వో ఆయా గ్రామాల్లో పర్యటించి, సమీక్షించి ప్రజల యోగక్షేమాలని స్వయంగా అడిగి తెలుసుకుంటారని అన్నారు. వర్షాకాలం పొంచి ఉన్న నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజల ఆరోగ్యమే ప్రధానంగా భావించి ప్రతి వీధులలో దోమల బెడద లేకుండా ముళ్ల పొదళ్ళు పిచ్చి మొక్కలు, చెట్లు పేరుకుపోయి దారి కనబడకుండా పోవడం తో యుద్ధ ప్రాతిపదికన పంచాయతీ కార్యదర్శి రాధికాతో కలసి జి పాల్యం తెదేపా నేత రాజశేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలతో కలిసి జెసిబి సహాయంతో వీధులను పరి శుభ్రపరచడం జరిగింది. అలాగే నిల్వ ఉన్న నీరు ని తొలగించి అక్కడ శానిటేషన్ చేయించడం జరిగిందనీ ఆయన అన్నారు. గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా ఆశయమని ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా పంచాయితీ పాలకులు అభివృద్ధిని మరిచారని ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెట్టారని ఆయన దుయ్యబట్టారు.కార్యదర్శి రాధిక మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నామని పేర్కొన్నారు.గ్రామ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం భావించి ప్రతి వీధిలో కూడా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపడుతున్నామని ఆమె తెలిపారు. వైద్య సిబ్బంది సహకారంతో గ్రామస్తుల ఆరోగ్య వివరాలను తెలుసుకొని వారికి తగిన మందులను పంపిణీ చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు. అలాగే 177 వీధి దీపాలను మరమ్మత్తులు చేపట్టి వాటి స్థానంలో కొత్తవి అమర్చమని అన్నారు. దోమల వల్ల మలేరియా, డెంగ్యూ,వైరల్ ఫీవర్ వంటివి సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గుంటల్లో, ఇంటి ఆవరణలో మురుగునీరు నిల్వ ఉండ కుండా పంచాయతీ, ఆరోగ్య సిబ్బంది సహకారంతో పరిశుభ్రం చేసి గ్రామస్తులకు దిశా నిర్దేశం చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు శ్రీనివాసులు రెడ్డి, మధుమనీ మహమ్మద్ రఫీ ముత్తయ్య ప్రభాకర్, దానయ్య , భాస్కర్ తంగ వేలు గోపి చంద్ర శేఖర్ విశ్రాంత రైల్వే ఉద్యోగి శ్రీనివాసులు మరియు పంచాయతీ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆషా లు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు విరివిగా నాటండి



**హిందూపురం, జులై 27 ( ఆంధ్రపత్రిక ) :** శిక్ష సప్త కార్యక్ర మంలో భాగంగా మునిసిపల్ పరిధిలోని చౌడేశ్వరి కాలనీలో ఎంపీయూపీ పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో మొక్కలు నాటారు. అదేవిదంగా ఇంటింటా చెట్టు ఊరువనం సందేశాన్నిస్తూ విద్యార్థులకు ఇంటి వద్ద ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పెంపొందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రేమలత, మక్తర్, వసుధ, ధనలక్ష్మి, ఫమీదా, ఈశ్వర్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాది జయన్న కుటుంబాన్ని పరామర్శ



**ఎమ్మిగనూరు, జూలై 27 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని పార్లపల్లి గ్రామానికి చెందిన వైస్సార్సీపీ నాయకులు న్యాయ వాది జయన్న అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులను మాజీ పార్లమెంటు సభ్యులు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి బుట్టా రేణుక పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ మృతుని కుటుంబానికి పార్టీ మేము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే మాజీ సింగల్ విండో చైర్మన్ వైఎస్ఆర్సిపి నాయకులు పార్లపల్లి చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ సత్యనారాయణరెడ్డి గ మాతృవియోగం కలిగిన విషయం విధితమే శనివారం వారి మాతృమూర్తి ఆర్.సరస్వతమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమానికి వైయస్సార్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ బుట్టా రేణుక పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బుట్టా శివనీలకంఠ, బుట్టా ప్రతుల్, బి ఆర్ బసిరెడ్డి, భీమిరెడ్డి, లక్ష్మి కాంత్ రెడ్డి, ముగితి విరుపాక్షి రెడ్డి, పేట శ్రీనివాస్ రెడ్డి, పాల శ్రీనివాస్ రెడ్డి,కోటేకల్ లక్ష్మన్న, మహబూబ్ బేగ్, ఫయాజ్,పార్లపల్లి గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా "డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి



**సోమల,జూలై 27 (ఆంధ్రపత్రిక):** సోమల మండలం లో గల ఎస్ కే విఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి గంగాధర్ నాయుడు మాట్లాడుతూ మిస్సైల్ మెన్ గా పేరు తెచ్చుకున్నటువంటి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం చాలా ఆదర్శమని, సామాన్యమైన వ్యక్తి నుంచి భారత రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగారని, భారతదేశాన్ని శక్తివంతమైన అను బాంబు కలిగిన దేశాలలో ఒకటిగా నిలబెట్టడానికి ఆయనచేసిన కృషి కొనియాదారు..ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాల పశు వైద్యశాలను సందర్శించిన గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి,జూలై27(ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన చౌడేపల్లిలోని ఉన్నత పాఠశాల, పశువైద్య ఆసుపత్రులను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి, సందర్శించారు. ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. అదేవిధంగా పశువైద్య కేంద్రంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం నుంచి పాడి పరిశ్రమకు వచ్చే రాయితీలను రైతులకు వివరించి. అందరికీ పంపిణీ అయ్యేలా చూడాలని సూచించారు. అనంతరం ఉన్నత పాఠశాల, పశువైద్య అధికారులతో వారి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆవుల రామచంద్రయ్య, పంజానిపల్లి బాబు నాయుడు, చారాల విజయభాస్కర్ రెడ్డి, బోయ కొండ సుబ్బు, పవన్ కుమార్, కడియాల ఉమాపతి, ఎంఈఓ కేశవరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేవా రిసార్ట్లో జాబ్‌మేళా విజయవంతం!





**పాలసముద్రం మండలం జులై 27(ఆంధ్రపత్రిక):** మండలంలో కృష్ణజిమ్మాపురం పంచాయతీ శనివారం రేవా రిసార్ట్ లో అమర రాజా బ్యాటరీలు సంస్థ జాబ్ మేళా కార్యక్రమం గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ ఆధ్వర్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు చేతుల మీదుగా నిర్వహించి విజయవంతంగా పూర్తి అయ్యిందని.ఈ సందర్భంగా భీమనేని చిట్టిబాబు మాట్లాడుతూ చదువుకొని ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగుల కోసం టీడీపీ జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఊహించిన దానికంటే ఎక్కువగా మంది ఈ జాబ్ మేళాలో యువకులు పాల్గొన్నారని.ఈ అవకాశాన్ని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని భీమనేని చిట్టిబాబు తెలిపారు .అమర రాజా బ్యాటరీ సంస్థ హెచ్ఆర్ రామ్మూర్తి రాయల్ , మ్యానుఫ్యాక్చరింగ్ హెడ్ ఈశ్వరరావు మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో 140 మంది యువకులు ఇంటర్వ్యూకు హాజరు అయ్యారని . ఇందులో 84 మందిని ఎంపిక చేశామని. నియోజకవర్గంలో ఎవరైనా నిరుద్యోగులు ఉంటే ప్రతి సోమవారం అమర రాజా బ్యాటరీ సంస్థ ఇంటర్వ్యూలు పెడుతుందని ప్రతి ఒక్క నిరుద్యోగ యువత ఉపయోగించుకోవలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ కార్యదర్శి వాసు నాయుడు , మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు, నియోజవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి అరుల్ నాదన్ , సీనియర్ నాయకులు బాబు నాయుడు, కుప్పరాజు , రవి నాయుడు, విజయ్ కుమార్ నాయుడు, తంగరాజు , నాగరాజు, సాంబశివవ్, పాల్గొన్నారు.

# జాబ్ మేళాతో గ్రామీణ ప్రాంత యువతకి మేలు




**మైలవరం, జూలై 27: (ఆంధ్రపత్రిక):** స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా వలన ఎంతో మేలు జరుగు తుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్ళ రవి తెలిపారు. మైలవరం డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఎన్టీఆర్ జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 20 కంపెనీలు ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి 271 మంది అభ్యర్థులు హాజరయ్యారు. తొలివిడతగా 142 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. మరో 79 మందికి తరువాత ముఖాముఖి నిర్వహించి ఎంపిక చేస్తామని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి డాక్టర్ పి నరేష్ కుమార్ తెలిపారు. యువత ఇటువంటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిడిసి మెంబర్స్ గోగులముడి సాంబశివరెడ్డి, జెడ్ నాగిరెడ్డి, దేవరపల్లి సీతారామిరెడ్డి, మరియు కళాశాల ప్లేస్మెంట్స్ ఆఫీసర్ డాక్టర్ ఎన్ వెంకటాద్రి, కళాశాల సిబ్బంది మరియు ఏపీఎస్-ఎస్డిసి సిబ్బంది పాల్గొన్నారు.

# కొండపల్లి జడ్పీ హైస్కూల్లో అమ్మ పేరుతో మొక్క నాటుదాం



**మైలవరం, జూలై 27: (ఆంధ్రపత్రిక):** మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి జడ్పీ హైస్కూల్లో అమ్మ పేరుతో మొక్క నాటు దాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం నాడు పాం శాల ఆవరణలో పర్యావరణ పరి రక్షణ కోసం గొప్ప కార్యక్రమం ఈరోజు నిర్వహి ంచారు. భారత ప్రభుత్వ విద్యాశాఖ ఆదే శాల మేరకు పాఠశాలల్లో అమలు చేస్తున్న శిక్షా సాప్తాహ్ వారోత్సవాల సందర్భంగా 6వ రోజున పాఠశాల హెచ్ఎమ్ బి పద్మలత మాట్లాడుతూ ఇలాంటి అపురూప కానుక అమ్మ పేరుతో మొక్క నాటడం అనే కార్యక్రమం గొప్ప సంధేశాత్మక, మరియు చాలా ప్రయోజనాత్మక కార్యక్రమం అని పేర్కొన్నారు.లక్షల కోట్ల సంఖ్యలో మొక్కలు నాటడం, నేడు భయంకరంగా పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి, వర్షాలు సకాలంలో కురిసి పంటలు పండించడానికి, భూగర్భ జలాలు యెక్కువ పెంచడానికి మొక్కలు దోహదపడతాయని వివరించారు. నూతన విద్యా విధానం -2020 మొదలై 4వ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఈ వారోత్సవాలు విద్యార్థులలో ఓ నూతన ఆలోచనలు కల్పిస్తాయని సందేశాత్మకంగా అమలు చేయడం మంచి పరిణామం అని తెలుగు పిజిటి.ఉపాధ్యాయులు డి నరసింహ రావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్.ఉపాధ్యాయులు రమాదేవి, మల్లీశ్వరి, మాధవీలత, శారదాదేవి పిడి. రత్నం తదితరులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ఆషాడం సారె



**విజయవాడ ,జూలై 27: (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం 563/73 ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మంగళ వాయిద్యముల నడుమ, మేళతాళాలతో, వేద పండితుల మంత్రోచ్చారణతో కనకదుర్గ అమ్మవారి నీ ఆడపడుచు గా ఆషాడం సారె తలపై దాల్చి కనకదుర్గ నగర నుండి మహారాజ గోపురం వరకు ఊరేగింపుగా ఆలయమునకు చేరి అమ్మవారికి సారె సమర్పించిన రాష్ట్ర అధ్యక్షులు పావులూరు హనుమంతరావు , ప్రధాన కార్యదర్శి దువ్వూరి నరసింహ చారి ,రాష్ట్ర స్వర్ణకార విశ్వబ్రాహ్మణ సంఘం అధికారి ప్రతినిధి పెంట కిరణ్ ,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మహిళా అధ్యక్షురాలు అంగలకుదుట సుశీల, గౌరవ అధ్యక్షులు జవాది కూర్మాచారి, ధనాలకోట శోభన్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి సత్యనారాయణ ,తాలా భక్తుల వాసవి వీరవల్లి, విజయలక్ష్మి, సుశీల, విశ్వబ్రాహ్మణ సంఘం నుండి సుమారు 250 దంపతుల సమేతంగా అనేకమంది, మంది భక్తులతో కూడిన బృందం పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ఆషాడం సారె సమర్పించారు.

# ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి

(మొదటిపేజీ తరువాయి)

– జనసేన – భరోసా' పేరిట పవన్ కళ్యాణ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో ఆడపిల్లలను వేధిస్తే తాట తీయండి అని పోలీసులు ఆదేశించారు. తిరుపతిలో జులాయిల ఆట కట్టించండని అన్నారు. ఫిర్యాదులపై స్పందించి.. పోలీసులకు హుకుం జారీ చేశారు. అర్జీల స్వీకరణలో తక్షణ పరిష్కారానికి పవన్ ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత శాఖలకు పంపి, పరిష్కారం కోసం పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తున్నారు. అర్జీల స్వీకరణలో భాగంగా శనివారం నాడు జనసేన పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. దీంతో దరఖాస్తులు వెల్లువలా వస్తున్నాయి. సమస్యలు త్వరగా పరిష్కారం అవుతుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.జనసేన కార్యాలయంలో కొన్ని దరఖాస్తులను పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. అయితే వెంకటగిరిలో మహిళలు, వృద్ధులను వేధిస్తున్నారంటూ ఓ మహిళ పంపిన అర్జీ పవన్‌ను కదిలించింది. వెంటనే ఆయన స్పందించి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పవన్ కళ్యాణ్-తన కార్యాలయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలిస్తున్నారు. ఉదయం నుంచి డిప్యూటీ సీఎం తన కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రతి అర్జీని చదువుతున్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణం, అటవీ శాఖలపై వచ్చిన దరఖాస్తులతో పాటు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, ఎదురవుతున్న ఇబ్బందులను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత శాఖల అధికారులకు పంపించడంతో పాటు, సమస్య తీవ్రతను బట్టి అధికారులతో పవన్ మాట్లాడుతున్నారు. తిరుపతి జిల్లా వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ, 6వ వార్డు, ఫస్ట్ లేన్ నుంచి మహిళలు, వృద్ధులు తెలిపిన సమస్య పవన్ కళ్యాణ్‌ని కదిలించింది. ముఠాలుగా ఏర్పడిన కొందరు యువకులు బైక్‌లపై ప్రమాదకరంగా, వేగంగా వీధుల్లో సంచరిస్తూ విద్యార్థినులు, యువతులు, మహిళలను వేధిస్తున్నారని వృద్ధులను భయపెడుతున్నారని లేఖ రాశారు. అదే విధంగా యువతుల ఫొటోలు తీసి ఇంటర్నెట్‌లో పెట్టి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, మద్యం తాగి ఇళ్ల ముందు భారీ శబ్దాలు చేస్తూ పాటలు పెట్టడం, ఇళ్లపై రాళ్లు వేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పవన్ కళ్యాణ్ ఎదుట బాధితులు వాపోయారు. సదరు యువకుల వివరాలు, బైక్‌లపై వేగంగా సంచరిస్తున్న ఫొటోలను, వాహనాల నంబర్లను సైతం తమ ఫిర్యాదుకు జత చేశారు. ఆ యువకులను పట్టుకొని హెచ్చరిస్తే ప్రధాన రహదారికి వస్తే దాడి చేస్తామని బెదిరించారని బాధితులు పవన్ కళ్యాణ్‌కు తెలిపారు. యువకులు ఒక మహిళా ఎస్ఐను సైతం వేధించారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ఈ ఫిర్యాదుపై వెంటనే స్పందించి తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడుతో మాట్లాడారు. వెంకటగిరిలోని ఎన్టీఆర్ కాలనీ నుంచి వచ్చిన సమస్యను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ఆడపిల్లలు, మహిళలను వేధించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారిస్తామని తగు చర్యలు తీసుకొంటామని తిరుపతి ఎస్పీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు తెలిపారు.



# ఎందుకీ వివక్ష

న్యూఢిల్లీ, జూలై 27:పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ నీతి ఆయోగ్ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. రాష్ట్రానికి నిధుల కేటాయింపు గురించి మాట్లాడటం ప్రారంభించగానే తన మైక్ ఆఫ్ చేశారని ఆరోపిస్తూ ఆమె సమావేశం నుంచి బయటకు వచ్చారు. కేంద్ర బడ్జెట్‌లో పశ్చిమబెంగాల్‌పై వివక్ష చూపారని, రాష్ట్రానికి నిధులు కేటాయించాలంటూ మాట్లాడటం ప్రారంభించగానే వారు మైక్ ఆపేశారు. నేను మాట్లాడకుండా అడ్డుకున్నారు. ఎందుకు వివక్ష చూపుతున్నారని నేను ప్రశ్నించాను. విపక్షాల నుంచి హాజరైంది నేను ఒక్కదాన్నే. నన్నొక్కదాన్ని కూడా వారు ఆపారు. మిగతా సభ్యుల మాదిరిగానే మాట్లాడేందుకు నాకు తగిన సమయం ఇవ్వకపోవడం అవమానించడమే అని మమత ఆరోపించారు. ఈ చర్య అన్ని ప్రాంతీయ పార్టీలను అవమానించడం కిందికే వస్తుందని విమర్శించారు. భవిష్యత్తులో ఇంకెప్పుడూ నీతి ఆయోగ్ సమావేశానికి హాజరుకానని అన్నారు. ఆమె ఆరోపణలపై భాజపా స్పందించింది. విపక్షాలకు చెందిన కొందరు బాయ్‌కాట్ చేసేందుకు నీతి ఆయోగ్‌ను ఒక వేదికగా మార్చుకున్నారని అన్నారు.

## పార్టీ ఉనికి కోసమే ఢిల్లీలో నాటకం

(మొదటిపేజీ తరువాయి)

ఉనికి కోసం ఢిల్లీలో కపట నాటకం ఆడినందుకా? వ్యక్తిగత హత్యకు రాజకీయ రంగు పులిమినందుకా? 5 ఏళ్ల భాజపాతో అక్రమ సంబంధం పెట్టుకుని విభజన హక్కులు, ప్రత్యేక హోదాను వారికి తాకట్టు పెట్టినందుకా? మణిపూర్ ఘటనపై ఇన్నాళ్ల నోరెత్తని మీకు ఉన్నట్టుండి అక్కడి పరిస్థితులు గుర్తుకురావడం విడ్డూరం అంటూ విమర్శలు ఎక్కుపెట్టారు. విపక్షాలు పెట్టిన అవిశ్వాస తీర్మానంలో భాజపాకే మద్దతు ఇచ్చారు కదా? వైఎస్ఆర్ వ్యతిరేకించిన మతతత్వ భాజపాకే జై కొట్టారు కదా? మణిపూర్ ఘటనపై కాంగ్రెస్ దేశవ్యాప్త ఉద్యమం చేస్తుంటే మీ నుంచి సంఘీభావం వచ్చిందా? మీ నిరసనలో నిజం లేదని తెలిసే కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది. అందులో జగన్ స్వలాభం తప్ప... రాష్ట్రానికి ప్రయోజనం శూన్యమని తెలిసే కాంగ్రెస్ పార్టీ సంఘీభావం తెలపలేదు. సిద్ధం అన్న వాళ్లకు 11 మంది బలం సరిపోలేదా.. ఇప్పుడు కలిసి పోరాడుదాం అంటున్నారని షర్మిల విమర్శించారు.

# రాష్ట్రాల సహకారంతోనే దేశాభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలను పలు కీలక సూచనలు చేశారని సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మీడియాకు వెల్లడించారు. మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు 7 నిమిషాల సమయం ఇచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. అలాగే సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించాం. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నదని, కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు చాలా బాగున్నాయని, తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు. జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ నీతి ఆయోగ్ మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు. అయితే, వికసిత్ భారత్ -2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరఫున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది. ఈ సమావేశంలో ఊహించని పరిణామం చోటు చేసుకుంది. సమావేశం నుంచి పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకౌట్ చేశారు. ఈ సమావేశంలో బెంగాల్‌కు కేంద్ర నిధులు నిరాకరించిన అంశాన్ని ప్రస్తావించగా.. తన మైక్‌ను మ్యూట్ చేసినట్లు దీదీ ఆరోపించారు. ఐదు నిమిషాలకు మించి మాట్లాడేందుకు అనుమతించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే భేటీ నుంచి వాకౌట్ చేసినట్లు తెలిపారు. 'నాకు ఐదు నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని సమావేశంలో ప్రస్తావించాను. అంతే నామైక్‌ను మ్యూట్ చేసేశారు. నాకంటే ముందు చాలా మంది మాట్లాడారు. వారికి 20 నిమిషాలు సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం ఇచ్చారు. నాకు మాత్రం 5 నిమిషాలు మాత్రమే మాట్లాడేందుకు అనుమతించారు. ఇందుకు నిరసనగా నేను సమావేశం నుంచి బయటకు వచ్చేశాను. విపక్షాల నుంచి నేను ఒక్కదాన్నే ఈ సమావేశంలో పాల్గొన్నప్పటికీ నన్ను మాట్లాడనివ్వక పోవడం అవమానకరం' అని సమావేశం నుంచి బయటకు వచ్చిన అనంతరం దీదీ విలేకరులతో అన్నారు. ఇక ఈ భేటీని విపక్ష పాలిత రాష్ట్ర ముఖ్యమంత్రులు బాయ్‌కాట్ చేశారు. వీరిలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ సీఎంలు ఎంకే స్టాలిన్, రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య, భగవంత్ మాన్, సుఖ్‌విందర్ సింగ్ సుఖు ఉన్నారు. తాను నీతి ఆయోగ్ భేటీకి హాజరు కాలేనని కేరళ సీఎం విజయన్ కూడా ప్రధాని మోదీకి లేఖ రాశారు.

## ముంపు ప్రాంతాల్లో మంత్రుల పర్యటన

పోలవరం, జూలై 27 (ఆంధ్రపత్రిక):వైకాపా హయాంలో నిర్వాసితులను గాలికి వదిలేశారని ఏపీ మంత్రులు విమర్శించారు. గోదావరి వరద కారణంగా ఇబ్బందులు పడుతున్న నిర్వాసితులను పరామర్శించాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాలతో మంత్రుల బృందం శనివారం పోలవరం విలీన మండలాల్లో పర్యటించింది. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, గృహ నిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి, హోం మంత్రి వంగలపూడి అనితతో కూడిన మంత్రుల బృందం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పర్యటించింది. కుక్కునూరు మండలం దాచారం పునరావాస కాలనీని సందర్శించిన మంత్రులు.. అక్కడ నిర్వాసితులకు అందుతున్న ప్రభుత్వ సహాయాన్ని పరిశీలించారు. సహాయ కార్యక్రమాలపై బాధితులు, అధికారులను ముఖాముఖి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పునరావాస కాలనీల్లో ఉన్న సమస్యలను బాధితులు మంత్రుల దృష్టికి తెచ్చారు. అనంతరం అక్కడి నుంచి వేలేరుపాడు మండలం కన్నాయిగుట్ట చేరుకున్న మంత్రులు గోదావరి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముంపు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. ప్రస్తుతం పునరావాస కాలనీల్లో తలదాచు కుంటున్న వరద బాధితులకు ప్రభుత్వం తరపున నిత్యావసరాలు అందిస్తున్నామని, వరద తగ్గిన తర్వాత ఒక్కో కుటుంబానికి రూ.3 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

## అబద్ధాలతో సభను తప్పదోవ పట్టించలేరు

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్ధాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు.

## ఆగస్ట్ 1న ఉదయం నుంచే పింఛన్ పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. పంపిణీ ఇలా మొదటి రోజు 99% పంపిణీ పూర్తి కావాలని, సాంకేతిక సమస్యలు తలెత్తితే రెండవ రోజు పంపిణీ చేయాల్సి ఉంటుందని అంతకుమించి పంపిణీ సమయం పొడిగింపు ఇవ్వబడదని పేర్కొన్నారు. మొదటి రెండు రోజుల పెన్షన్ పంపిణీ పైన అన్ని గ్రామాలలో ప్రెస్ మరియు సోషల్ మీడియాతో పాటు బహిరంగ ప్రదేశాలలో చాటింపు ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలని ప్రతి పింఛనుదారునికి ఈ సమాచారం అందించాలని సూచించారు. ఒకటవ తేదీ తెల్లవారుజామున ఆరు గంటల నుంచి ఈ ప్రక్రియను ప్రారంభించాలని ఒకటవ తేదీన పెన్షన్లు పంపిణీ మిస్ అయిన లబ్ధిదారులకు రెండవ తేదీ ఉదయాన్నే పింఛన్ అందేలా చూడాలని సూచనలు చేసింది.

# కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కి అధిక ప్రాధాన్యత

విజయవాడ,జూలై 27(ఆంధ్రపత్రిక):కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ముఖ్యంగా రాజధాని అమరావతికి ప్రాధాన్యత ఇచ్చినట్లు కేంద్ర సమాచారశాఖ సహాయమంత్రి మురుగన్ తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి 2040 లక్ష్యంగా బడ్జెట్ కేటాయించామన్నారు. ఆయా ప్రాంతాల్లో 8.2 శాతం ఆర్థిక అభివృద్ధిని లక్ష్యంగా నిర్దేశించామన్నారు. కేంద్ర బడ్జెట్ అనంతరం మేధావులు, వివిధ వర్గాల ప్రతినిధులతో సమావేశమయ్యేందుకు విజయవాడ వచ్చిన కేంద్ర మంత్రి మురుగన్.. ఓ హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిబంధనలను సరళతరం చేయడంతోపాటు ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసే దిశగా బడ్జెట్లో తగిన ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు.

తాజా బడ్జెట్ లో ఏపీ అభివృద్ధికి రూ.50,474 కోట్లు కేటాయించారన్నారు. పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందన్నారు. విశాఖ-చెన్నై, హైదరాబాద్- బెంగుళూరు పారిశ్రామిక కారిడార్లకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇచ్చామని, ప్రతిష్ఠాత్మక పూర్వోదయ పథకాన్ని తీసుకొచ్చామని తెలిపారు. దీనివల్ల ఝార్ఖండ్ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు ఉన్న తూర్పుతీర ప్రాంతాన్ని దేశానికి గ్రోత్‌ఇంజిన్ మారుస్తామన్నారు. ఏపీలోని రాయలసీమ, ఉత్తరాంధ్రతోపాటు ప్రకాశం జిల్లాను కూడా వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి.. ఆయా ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. దేశంలో రొయ్యల ఎగుమతిలో 60 శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే ఉందని, బ్రీడింగ్ సెంటర్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. వ్యవసాయంలో విభిన్న పంటల పెంపకం కోసం పరిశోధనలు చేసేందుకు వీలుగా నిధులు కేటాయిస్తామన్నారు.

# కశ్మీర్లో మరో ప్రమాదం

శ్రీనగర్, జూలై 27:జమ్ముకశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దక్సుం ప్రాంతంలో ఓ వాహనం అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ప్రమాదంలో 8 మంది ప్రాణాలు కోల్పోయారు. వీళ్లలో ఐదుగురు చిన్నారులు. ఘటనా స్థలానికి చేరుకున్న రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపడుతున్నాయి. మృతుల్లో ఓ పోలీస్ కూడా ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. అనంత్‌నాగ్ జిల్లాలోని దక్సుంలో వాహనం ఒక్కసారిగా అదుపు తప్పిందని, నేరుగా లోయలో పడిపోయిందని ప్రాథమికంగా తేల్చారు. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన వాళ్లు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఘటనా స్థలంలోనే అందరూ చనిపోయారు. అంతకు ముందు కూడా దొడ జిల్లాలో ఈ తరహా ప్రమాదమే జరిగింది. ఓ బస్ లోయలో పడిపోయిన ఘటనలో మహిళ ప్రాణాలు కోల్పోయింది. 9 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరో వ్యక్తి మృతి చెందాడు. ఈ మధ్య కాలంలో ఇక్కడ వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. జులై 21వ తేదీన రాజౌరీలో రెండు వేరు వేరు ప్రమాదాల్లో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 8 మందితో వెళ్తున్న ట్యాక్సీ చలన్ గ్రామంలో ఓ లోయలో పడిపోయింది. అంతకు ముందు జులై 13న దొడ జిల్లాలో ప్రమాదం జరిగి 25 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# ఆపదలో రాజ్యలక్ష్మికి ఆర్థిక సాయం

మైలవరం, జూలై 27 (ఆంధ్రపత్రిక):ఆపదలో ఉన్న మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ సభ్యురాలు రాజ్యలక్ష్మికి ట్రస్టు చైర్మన్ కోయ సుధ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందింది. మైలవరం పట్టణానికి చెందిన సాయి మాస్టారు ఇటీవల ఆకస్మికంగా మరణించారు. సాయి మష్టారు ఆకస్మిక మరణం ఆయన కుటుంబానికి తీరనిలోటు. ఈ నేపథ్యంలో ప్రవాసాంధ్రులు అయిన ఒక దాత సహకారంతో 25వేల రూపాయల ఆర్థిక సహాయం చిక్కు రూపంలో సాయి మాస్టర్ భార్య రాజ్యలక్ష్మి కి శనివారం ట్రస్ట్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా కోయసుధ మాట్లాడుతూ సామాన్య కుటుంబాలలో ఇలాంటి ఆకస్మికసంఘటనలు, తర్వాత ఎదురయ్యే పరిస్థితులు ఎవరు తీర్చలేనివి అని, తమ ట్రస్ట్ సభ్యురాలు రాజి కుటుంబంలో ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమని, ఈ సమయంలో మనోధైర్యంతో కుటుంబాన్ని నిలబెట్టుకోవాలని, ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా దాతల సహకారంతో తమవంతుగా 25000 రూ చెక్ అందిచామని, సహృదయంతో మరికొంతమంది దాతలు ముందుకురావాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో, కార్యదర్శి విజయలక్ష్మి, కోశాధికారి విజయలక్ష్మి సభ్యులు మాధవి, నాగమణి,శ్వేత, నాగమణి, నాగలక్ష్మి, కవిత, నాగజ్యోతి, అరుణ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం

మైలవరం, జూలై 27 (ఆంధ్రపత్రిక):లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఎస్వీఆర్ జి ఎన్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ లయన్ ఏ కోటిరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రులు తమ బిడ్డలు ఎంతో ప్రయోజకులు కావాలని కోరుకుంటున్నారని వారి ఆశలను అడియాసలు చేయవద్దన్నారు. మత్తు పదార్థాలు కు అలవాటు పడితే జీవితం వ్యర్థమని, ఆ కుటుంబాలు కూడా విచ్ఛిన్నం అవుతాయన్నారు. సాధ్యమైనంత వరకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంచి క్రమశిక్షణతో చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఫిజికల్ ట్రైనర్ డాక్టర్ రమేష్ ప్రొజెక్టర్ ద్వారా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం జోన్ చైర్మన్ జాస్తి వెంకటేశ్వరరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం అధ్యక్షులు తిరుమల శెట్టి శ్రీధర్, సెక్రెటరీ చనుమోలు నాగభూషణం, ట్రెజరర్ కొల్లిపర నాగ ప్రసాద్, లయన్ క్యాబినెట్ మెంబర్ సిహెచ్ బాలగోపాల్ రెడ్డి, కళాశాల ఏవో కృష్ణ కిషోర్, ప్రిన్సిపాల్ బి శ్రీనివాసరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఒలింపిక్స్...

పారిస్, జూలై 27: పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు శుభవార్త వెలువడింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో భారత స్టార్ షూటర్ మను భాకర్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు.. ఈ ఈవెంట్‌లో భారత పురుషుల ఆటగాళ్లు క్వాలిఫయర్‌లకు మించి పురోగతి సాధించలేదు. మను అద్భుత ప్రదర్శన చేసి లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించింది. బంగారు పతకాన్ని కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. టాప్ 8లో ఉన్న షూటర్ మను భాకర్ ఫైనల్ రౌండ్‌లో చోటు దక్కించుకుంది. మను మొత్తం 580 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచి ఫైనల్స్‌కు చేరుకుంది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత స్టార్ షూటర్ మను భాకర్ అద్భుతంగా ఆరంభించి మొదటి మూడు సిరీస్‌ల తర్వాత రెండో స్థానంలో కొనసాగింది. మరో భారత షూటర్ రిదిమా సాంగ్వాన్ 24వ స్థానానికి పడిపోయింది. నాలుగో సిరీస్ తర్వాత మను మూడో స్థానానికి చేరుకుంది. మొదటి మూడు సిరీస్‌లలో ఆమె 97,97,98 పాయింట్లు సాధించగా.. నాలుగో సిరీస్‌లో 96 పాయింట్లు చేయగలిగింది. రిదిమా సంగ్వాన్ పునరాగమనం చేసి 24వ స్థానం నుంచి 16వ స్థానానికి ఎగబాకింది. సిరీస్-5లో కూడా మను నిలకడగా రాణించి 96 పాయింట్లు సాధించింది. కాగా.. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్ లో అర్జున్ సింగ్ చీమా, సరబ్జోత్ సింగ్ ఫైనల్స్‌కు చేరుకోవడంలో విఫలమయ్యారు. ఈ ఈవెంట్‌లో 33 మంది షూటర్లు పాల్గొన్నారు. టాప్-8లో నిలిచిన వ్యక్తి ఫైనల్స్‌లో చోటు దక్కించుకున్నాడు. భారత్‌కు చెందిన సరబ్‌జోత్ సింగ్ 577 పాయింట్లతో 9వ స్థానంలో నిలిచాడు. ఒక్క పాయింట్ తేడాతో ఫైనల్స్ కి చేరుకోలేకపోయాడు. అర్జున్ సింగ్ చీమా 574 పాయింట్లతో 18వ స్థానంలో నిలిచాడు.

# గోదావరికి వరద

(మొదటిపేజీ తరువాయి)

తరలించారు. కాగా, వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ.. లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. అటు, దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదారి నీటిమట్టం 25 అడుగులు దాటింది. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు, మలుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరికి నీటిమట్టం పెరిగింది. ఈ క్రమంలో వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే మార్గంలో భోదాపురం, కుక్కతోగు, బల్లకట్టు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు, తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన బొగత జలపాతానికి సైతం వరద పోటెత్తింది. వెంకటాపురం మండలంలో పాలెంవాగు జలాశయం నాలుగు గేట్లు ఎత్తేసి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తోన్న వేళ చేపల వేటకు ఎవరూ వెళ్లొద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీ స్థాయిలో వరద నీరు రాజమహేంద్రవరం వైపుగా ప్రవహిస్తోంది. ప్రస్తుతం ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద 13.75 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండడంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సముద్రంలోకి 12.72 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

## జాతీయ బీసీ చైతన్య సమితి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా శివాజీ ముదిరాజ్ నియామకం



విజయవాడ పశ్చిమ, జూలై 27, (ఆంధ్రపత్రిక):ఆంధ్రప్రదేశ్ జాతీయ బీసీ చైతన్య సమితి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా దుప్పల శివాజీ ముదిరాజ్ (క్రేన్‌శివాజీ) నియామకం జరిగినట్లు శనివారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. అదేవిధంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడిగా తేనె నాగేశ్వరరావుని, విజయవాడ సిటీ మహిళా అధ్యక్షురాలుగా ఎస్.ఉషా రాణి ని ఈ సందర్భంగా నియమించినట్లు ప్రకటించి జాతీయ అధ్యక్షులు బిసి రమణ చేతుల మీదిగా నియామక పత్రాలను అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు బిసి రమణ,ఆలిండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయి నరేంద్ర, వైస్ చైర్మన్ వెలుగు వనిత, జాతీయ కార్యదర్శి కోలా ఏడుకొండలు,బోనం వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గాజాలో వైమానిక దాడులు

న్యూఢిల్లీ, జూలై 27: గాజాలోని పాఠశాల, ఆసుపత్రిపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడిలో కనీసం 30 మంది ప్రాణాలు కోల్పోయినట్టు సమాచారం. సెంట్రల్ గాజాలోని డీర్-అల్-బలా ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో 100 మంది గాయపడ్డారని పాలస్తీనా అధికారులు వెల్లడించారు. ఖాన్ యూనిస్ నగరంలోని ప్రజలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని ఇజ్రాయెల్ ఆదేశాలు ఇచ్చిన కొద్దిసేపటికే పాఠశాల, ఆసుపత్రిపై దాడి జరిగింది. మరో దాడిలో 11 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఖాన్ యూనిస్ నగరం నుంచి సోమవారం ఒక్కరోజే 1,50,000 మంది ఖాళీ చేశారని ఐరాస వెల్లడించింది.

# పోలవరం నిధులపై చర్చ

న్యూఢిల్లీ, జూలై 27 (ఆంధ్రపత్రిక): అమరావతి, పోలవరం, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి వంటివన్నీ విభజన చట్టంలో ఉన్నాయని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రత్యేక హోదా ఇస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ప్రత్యేక హోదా బదులు క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌కి సహాయం చేస్తామని చెప్పారని గుర్తుచేశారు. విభజన సమయంలో ఆంధ్ర తెలంగాణకు తలసరి ఆదాయం రూ.30 వేల తేడా ఉందని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విభజన కంటే ఎక్కువ అధ్వాన్నమైన పరిస్థితికి ఏపీ పడిపోయిందని అన్నారు. తలసరి ఆదాయం పడిపోయిందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన నీతి ఆయోగ్ సమావేశం శనివారం నాడు జరిగింది. ఈ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ఏపీకి రావాల్సిన నిధులు, కేటాయింపులపై చర్చించారు. జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. నీతి ఆయోగ్ భేటీ అనంతరం ఆయనతో ప్రత్యేకంగా సమావేశమై పోలవరం ప్రాజెక్టు అంశంపై చర్చించారు. తాజా ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కోరారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ చేసిన నష్టాన్ని పూడ్చే బాధ్యత ప్రజలు ఎన్డీయేకు అప్పగించారన్నారు. పోలవరానికి సంబంధించి పాతబకాయిలు ఇవ్వాలని కోరామని తెలిపారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం ఇష్టారా జ్యంగా కేంద్రం నిధులను దారి మళ్లించిందని, ఇదే విషయాన్ని కేంద్రంలోని ఆయా శాఖలు చెబుతున్నా యన్నారు. నవంబర్ నాటికి పోలవరం నిధులు విడుదల చేస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, తెదేపా ఎంపీలు సీఎం చంద్రబాబు వెంట ఉన్నారు.

## వరద తగ్గటంతో మరమత్తు పనులు ప్రారంభం

తిరువూరు,జూలై 27( ఆంధ్రపత్రిక): గంపలగూడెం మండలం తోటముల.. వినగడపగ్రామాల మధ్యలో ఉన్న కట్టలేరు వాగుకు వరద ఉధృతికి కొట్టుకుపోవడంతో యుద్ధప్రాతిపదికన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు తాత్కాలికంగా మరమత్తు పనులు శనివారం ప్రారంభించారు. ఈ కట్టలేరు బ్రిడ్జి నుండి దాదాపు 20 గ్రామాల ప్రజలరాకపోకలకు అలాగే వ్యవసాయ పనులను నిమిత్తం రైతులు, పాఠశాల. కళాశాలకు వెళ్లే విద్యార్థులకు,విజయవాడ వెళ్ళే వాహనదారులు ఈ బ్రిడ్జ్ రోడ్డు ద్వారానే వెళ్తూ ఉంటారు రోజు వేలాదిమంది ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఎన్నో ఏళ్లగా నిర్మాణం చేపట్టని కట్ట లేరు బ్రిడ్జ్ ను తాత్కాలిక మరమ్మత్తు పనులు మొదలుపెట్టడంతో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పనితీరు పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కట్టలేరు బ్రిడ్జి నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేసి ప్రజల రాకపోకలు అంతరాయం లేకుండా చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు తదితరు పాల్గొన్నారు.

# సూర్యలంకలో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన బాపట్ల డిఎస్పి



బాపట్ల , జూలై 27(ఆంధ్రపత్రిక): వారాంతాల్లో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో యాత్రికులు బాపట్ల జిల్లాలోని సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లకు వచ్చే అవకాశం ఉందని, దానికి తగిన విధంగా భద్రత చర్యలు తీసుకోవాలని, యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఎవరైన యాత్రికులు ప్రమాదాలకు గురైతే రక్షించడానికి సముద్ర తీరాలలో గజ ఈతగాళ్లను అప్రమత్తంగా ఉంచాలని ఎస్పీ తుషార్ డూడి పోలీసు అధి కారులను ఆదేశించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం బాపట్ల డిఎస్పి సిహెచ్ మురళీకృష్ణ సూర్యలంక సముద్ర తీరాన్ని సందర్శించారు. పోలీస్ ఔట్ పోస్ట్ ను, టవర్స్ ను పరిశీలించారు. ప్రతిక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని గజ ఈతగాళ్లను ఆదేశించినారు. సముద్రంలో నిర్దిష్ట లోతులో ఏర్పాటుచేసిన ఎరుపు రంగు జెండాలను దాటి యాత్రికులు ఎవరు సముద్రంలోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా యాత్రికులను అప్రమత్తం చేస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, మెరైన్ సిబ్బంది సముద్ర తీరంలో సమర్థవంతంగా గస్తీ విధులు నిర్వహించాలన్నారు. మద్యం సేవించి ఎవరు సముద్రంలోకి దిగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఎవరైనా ఆకతాయిలు యాత్రికులను ఇబ్బందులకు గురి చేస్తున్నా, అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వెంటనే వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించినారు. యాత్రికులు పోలీస్ అదికారులు, సిబ్బంది యొక్క సూచనలు పాటిస్తూ సముద్ర తీరంలో ఆహ్లాదకరంగా గడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి తో పాటు బాపట్ల రూరల్ సీఐ శ్రీహరి, మెరైన్, ఇతర పోలీస్ అదికారులు, సిబ్బంది, గజ ఈతగాళ్లు ఉన్నారు.

# బదిలీపై వెళుతున్న తహసీల్దార్ ని ఘనంగా సన్మానించిన విఆర్ఓలు



జె.పంగులూరు జూలై 27(ఆంధ్రపత్రిక): సాధారణ ఎన్నికల బదిలీలలో నెల్లూరు జిల్లా నుండి బదిలీ పై జె.పంగులూరు మండలానికి తహసీల్దార్ గా వచ్చిన జియస్ కృష్ణ ప్రసాద్ ఎన్నికల అనంతరం మరల నెల్లూరు జిల్లా కు బదిలీ అయినా సందర్భంగా శనివారం తహసీల్దార్ కార్యాలయం లో విఆర్ఓ లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ లు ఆదినారాయణ, భాగ్యరాజ్ లు మాట్లాడుతూ తహసీల్దార్ కృష్ణ ప్రసాద్ ఎన్నికలు విధులు సక్రమంగా నిర్వహించారాని. రెవిన్యూ కార్యకలాపాలు మండలం లో ఎలాంటి ఆటంకాలు లేకుండా పనిచేసారని కొనియాడారు ఆఫీస్ సిబ్బంది ని వీఆర్వోలను విఆర్ఏ లను సమభావంతో చూశారని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమం లో డీటీ లు ఆదినారాయణ, భాగ్యరాజ్, విఆర్ఓ లు రవికుమార్, వెంకటేశ్వర్లు, బుల్లియ్య, దుడ్డు అంజయ్య చింపారావు.వెలుగు ఏపీఎం జ్యోతి ప్రసాద్, సీసీలు శ్రీనివాస్, దాస్, సాల్మన్, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో నగర అభివృద్ధిని మరిచిన వైసీపీ నేతలు

## పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు : జులై 27( ఆంధ్రపత్రిక ): గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ నేతలు యథేచ్ఛగా దోపిడీకి పాల్పడి అభివృద్ధిని నిర్లక్ష్యం చేసారని, టీడీపీ కార్పొరేటర్లు గెలిచిన కక్షగట్టి పనులు చేయలేదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవీ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం 35వ డివిజన్ లోని కృష్ణానగర్ 1వ లైన్ నుండి మెయిన్ రోడ్డు) నుండి 1వ అడ్డరోడ్డు వరకు 15 లక్షల రూపాయల అంచనాలతో సిసి రోడ్డు నుండి నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ప్రధాన ప్రాంతాల్లో ఒక్కటయ్యిన కృష్ణానగర్ లో కనీస మౌలిక సదుపాయాలయిన సిసి రోడ్లు కూడా నిర్మించకుండా వైసీపీ నేతలు కక్షగట్టారని, ఎన్నో ఏళ్లుగా బిటి రోడ్డుగా ఉన్న రోడ్డు ధ్వంసమయి గుంతలమయంగా ఉన్న కూడా కనీస ప్యాచీవర్కులు చేయకుండా ఉన్నారంటే వీళ్ళ మానసిక పరిస్థితి ఏమిటో ప్రజలు గ్రహించే వారిని ఇంటికి పరిమితం చేసారని, ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కక్షలకు తావు లేదని, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తానని, అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహకారంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గాన్ని సమస్యలు లేని ప్రాంతంగా తీర్చిదిద్దుతానని గళ్ళా మాధవి హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వర ప్రసాద్, కోవెలమూడి రవీంద్ర, చెరుకూరి తిరుపతి రావు, వనమా నరేంద్ర, జెట్టిబాబు, బి.సాంబయ్య మరియు మునిసిపల్ అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించడం శ్రీరామ రక్ష



చీరాల,జూలై 27(ఆంధ్రపత్రిక): వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం శ్రీరామ రక్షా లాంటిదని చీరాల పీ ఎల్ వి షేక్. మహబూబ్ సుభాని అన్నారు.శనివారం మండల న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో వేటపాలెం మండలం, రామన్నపేట పంచాయతీ పరిధిలోని, రావూరిపేట సచివాలయం 2 వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో చీరాల బార్ అసోసియేషన్ న్యాయవాది చిక్కాల రామారావు మాట్లాడు తూ ద్విచక్ర వాహన చోదకులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించని యెడల శిక్షార్హులవుతారని ప్రస్తుతం భారీగా జరిమానాలు ఉంటు న్నాయని బైక్ రేసులు, ట్రిపుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లు, మైనర్లు డ్రైవింగ్ చేయటం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయటం, తదితర నేరాల నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. సోషల్ వర్కర్ , పి యల్ వి యస్.డి.మతీన్ మాట్లాడుతూ యువత చట్టానికి అనుగుణంగా ప్రవర్తిస్తూ క్రమశిక్షణతో మెలగా లని ఆకాంక్షించారు. పంచాయతీ కార్యదర్శి జి సారధి మాట్లా డుతూ ఐ ఎస్ ఐ మార్క్ గల హెల్మెట్లనే ధరించాలని తెలిపారు. వీఆర్వో డి పురుషోత్తం ప్రజలు పాల్గొన్నారు .

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత డీఈవో



జె.పంగులూరు జూలై 27(ఆంధ్రపత్రిక): జాతీయ విద్యావిధానం 2020 ప్రవేశపెట్టి 4వ వార్షి కోత్సవం సందర్భంగా జిల్లా లోని అన్ని పాఠశాలల్లో "శిక్షా సప్తాహ్" కార్యక్రమము నిర్వహించాలని బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి జి వెంకటేశ్వర్లు తెలిపారు శనివారం పంగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుపర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థి తల్లిదండ్రుల చేత మొక్కలను నాట డం జరిగినది. ఈ సందర్భంగా డిఇఓమాట్లాడుతూపాఠశాలల్లో కొత్త ఎకో క్లబ్‌ల ఏర్పాటు, విద్యార్థులు తల్లులు మాతృ భూమి మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి అమ్మ పేరుతో అమ్మతో కలిసి మొక్కలు నాటి అమ్మకి అంకితం చేయడం పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులకు సమాజం లో ప్రతి ఒక్కరు ఉంది అన్నారు మండల విద్యాశాఖ అధికారులు నాగభూషణం గోగుల వీరాంజ నేయులు మాట్లాడుతూ మండలములోని అన్ని పాఠశాలలో అమ్మ పేరుతో అమ్మతో కలిసి మొక్కల నాటి కార్యక్రమాన్ని అమలు చేస్తామన్నారు ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా మొక్కల నాటి పర్యావరణాన్ని పెంపొందించవచ్చు అన్నారు ఈకార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం అందరూ రక్తదానం చేయాలి

## విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య



గుంటూరు : జులై 27( ఆంధ్రపత్రిక): రక్తదానం ప్రాణదానంతో సమానమాని, విద్యార్థులు అందరూ రక్తదానానికి పూనుకోవాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పిలుపు నిచ్చారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శనివారం విద్యార్థులు రక్తదానం చేశారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ విభాగం వారు జీజీహెచ్ గుంటూరు, నీడ్స్ బ్లడ్ బ్యాంక్, లైఫ్ షేర్, తలసేమీయా నీడ్స్ బ్లడ్ బ్యాంక్‌ల సంయుక్త ఆధ్వర్యంలో యూనివర్సిటీలో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉన్నదని తెలిపారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు మిత్రులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48 గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని వెల్లడించారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే లభిస్తుందని వెల్లడించారు. ప్రమాదాల సమయంలో బాధితులకు రక్తం అవసరం ఎంతో ఉంటుందని చెప్పారు. రక్తదానం వల్ల నేడు ఎంతో మందిని వైద్యులు బతికించగలుగుతున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్స్ లారా, విజ్ఞాన్స్ ఫార్మసీ కాలేజికి చెందిన 400 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేసారు. అంతేకాకుండా తెనాలి చెంచుపేటలోని యేల్చూరి అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌కు, కోయవారిపాలెం వృద్ధాశ్రమానికి, గాంధీ ఆశ్రమానికి, రెండు బ్లైండ్ స్కూల్స్ ( షిరిడి సాయి బ్లైండ్ స్కూల్, కళాభారతి బ్లైండ్ స్కూల్), చిన్నపిల్లల ఆశ్రమానికి నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరలు అందజేసారు. వేజండ్ల, జాగర్లమూడి, అంగళకుదురు, నారాకోడూరు ప్రభుత్వ స్కూల్స్‌లో విద్యార్థులకు కాంపిటీషన్స్ నిర్వహించి బహుమతులు అందజేసారు. వీరనాయకుని పాలెంలో మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. నేడు వడ్లమూడిలో కంటి చెకప్ క్యాంప్‌ను నిర్వహించనున్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఆగస్టు15న ప్రారంభం కానున్న అన్న క్యాంటీన్



అద్దంకి జులై 27 (ఆంధ్రపత్రిక):నూతనంగా రాష్ట్రంలో ఏర్పాటైన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్రంలో నందమూరి తారక రామారావు పేరుతో ఉన్న అన్న క్యాంటీన్ లను పునర్ ప్రారంభించాలని నిర్ణయించడం జరిగింది ఇందులో భాగం గా అద్దంకి పట్టణంలోని ఒంగోలు రోడ్ ఎన్ఎస్ పి ఆఫీస్ వద్ద గల అన్న క్యాంటీన్ ని మరమ్మత్తులు చేసి స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తు న్నట్లు అద్దంకి మున్సిపాలిటీ కమిషనర్ ఎం సత్యనారాయణ ఒక ప్రకటన తెలిపారు వారు మాటాడుతూ ఈ అన్నా క్యాంటీన్ లో మహిళా మార్ట్ నీ గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది దీని తొలగించి మరమ్మత్తలను చేసి అద్దంకి ప్రజలకు ఐదు రూపాయలకే భోజనం ఈ క్యాంటీన్ ద్వారా ఏర్పాటు చేయడానికి చురుగ్గా పనులు జరుగుతున్నాయని తెలిపారు.

# పంటసాగు ధ్రువీకరణ పత్రాల కొరకు భూయజమానులు కౌలురైతులకు సహకరించాలి



కొరిశపాడు జూలై 27( ఆంధ్రపత్రిక): పంట సేవ చేసుకునే కౌలు రైతులకు భూమి యజమానులు సహకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి, డాక్టర్ వై రామకృష్ణ తెలిపారు.భూయజమానులు నష్టపోకుండా పంట సాగు దారుల చట్టం 2019 చట్టం ద్వారా వారికి ఎలాంటి నష్టం జరగకుండా చట్టంలో సవరణ చేసినందున భూమి యజమానులు కౌలురైతులకు పంట సాగు ధ్రువీకరణ పత్రాలు వచ్చే లాగున సహకరించాలని డిబిఆర్ సి బృందం జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ వై.రామకృష్ణను కోరారు.దళిత బహుజన రిసోర్స్ సెంటర్ స్టేట్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ బి రమణమూర్తి మరియు రీజనల్ కో–ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కౌలు రైతుల పంట సాగు దారుల గ్రామస్థాయిలో భూ యజమానుల వద్ద నుండి సాగు చేస్తున్న కౌలు భూముల సాగుపై మాత్రమే కౌలు రైతుకు హక్కు ఉంటుంది, భూమిపై కాదని ఈ విషయాన్ని భూ యజమానులు గుర్తుతెరిగి కౌలు రైతులకు సహకరించాలని తెలిపారు. రైతు భరోసా కేంద్రంలో గ్రామ రెవిన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు సహకారంతో పంట సాగు ధ్రువీకరణ పత్రాలు(సిసిఆర్ సి) తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా నగదు, పంటల బీమా, ఇన్ పుట్ సబ్సిడీ, బ్యాంకు రుణాలు పొందటానికి కౌలు రైతులకు ఎక్కువ అవకాశం ఉన్నందున,ప్రతి కౌలు రైతు పంట సాగు ధృవీకరణ పత్రాలు పొందాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్లు ఎన్ శ్రీలత, వి.భగవాన్ దాస్ పాల్గొన్నారు

# గుంటూరులోని సిటీ బస్సులపై ప్రత్యేక తనిఖీలు



గుంటూరు : జులై 27( ఆంధ్రపత్రిక ): గుంటూరు నగరంలో తిరుగుతున్న ప్రైవేట్ సిటీ బస్సులపై శనివారం సాయంత్రం ఆర్.టి.ఎ. అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. గుంటూరు నగరంలో ప్రైవేట్ సిటీ బస్సుల పై రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘిస్తూ మరియు నిర్లక్ష్యంగా నడుపుతున్నారని తరచూ ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో గుంటూరు ఆర్.టి.ఎ. అధికారులు నగరంలో శనివారం నాడు ప్రత్యేకత తనిఖీలు నిర్వహించి 20 సీటీ బస్సులపై కేసులు నమోదు చేయడమైనది. అందులో కండక్టర్ లైసెన్సులు లేకుండా నాలుగు కేసులు, ఇన్సూరెన్స్ లేని వాహనాలపై ఒక కేసు, మల్టీతోనే హారన్ కలిగిన వాహనాలపై ఏడు కేసులు, ఇతర నిబంధనలు ఉల్లంఘించినందుకు 8 కేసులు నమోదు చేయడమైనది. ఈ తనిఖీలలో డిటిసి షేక్ కరీం ఆర్టీఓ జి గోపాల్, ఎం.వి.ఐ లు రాఘవరావు, అనిల్,బాలకృష్ణ, సౌజన్య మల్లీశ్వరి, ఏయంవిఐ లు ఉషా కిరణ్, పవన్, మధుసూదన్ రావు అమృతరాణి, సిబ్బంది పాల్గొన్నారు. సిటీ బస్సుల యజమానులు తమ బస్సులను రహదారి భద్రత నిబంధనలను అనుగుణంగా నడపాలని, బస్సులను రోడ్లపై అడ్డంగా నిలపరాదని, సౌండ్ పొల్యూషన్ అమర్చరాదని హెచ్చరించడమైనది. రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించే అన్ని రకాల వాహనాలపై తనిఖీలు కొనసాగుతాయని గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం తెలిపారు.

# త్వరలో అందుబాటులోకి అద్దంకి పట్టణ ఆరోగ్య కేంద్రం



అద్దంకి జులై 27 (ఆంధ్రపత్రిక): అద్దంకి పట్టణం రేణింగవరం రోడ్ లోని రెండవ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోటి 21 లక్ష వ్యయంతో నూతన భవనాన్ని నిర్మించడం జరుగుతుందని అద్దంకి మున్సిపాలిటీ కమిషనర్ ఎం సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం అద్దె భవనంలో వైద్య సిబ్బంది ప్రజలకు వైద్యం అందిస్తూ ఉన్నారు గత ప్రభుత్వంలో 70 శాతం నిర్మాణ పనులు జరిగినవి మిగిలిన పనులను శరవేగంగా నిర్మాణ పనులన్నీ పూర్తిచేసి ఆరోగ్య కేంద్రాన్ని అద్దంకి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వాతావరణం మార్పు వలన ప్రస్తుతం సీజనల వ్యాధులు ప్రజలను చాలా ఇబ్బందులు గురి చేస్తున్నావి వీటిని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య కేంద్రాన్ని వచ్చే నెలలోనే ప్రారంభించడానికి ప్రయత్నం చేస్తామన్నారు.

## పాఠశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి

కొరిశపాడు/బల్లికురవ జూలై 17(ఆంధ్రపత్రిక): బాపట్ల బల్లికురవ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన 40 మంది విద్యార్థులు అదే మండలంలోని కొప్పెరపాడు హైస్కూల్లో చదువుతున్నారు. గ్రామానికి ఎలాంటి రవాణా సౌకర్యం లేకపోవడం వలన విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందిగా ఉందని అందుకే ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని అద్దంకి డిపో మేనేజర్ కి కొత్తూరు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్నందున ఉదయం 8:15 కి వెంపరాల ఉప్పలపాడు మైలవరం కొత్తూరు మీదగా కొప్పరపాడు వరకు సాయంత్రం 4:30 కొప్పరపాడు నుంచి కొత్తూరు మీదుగా మైలవరం ఉప్పలపాడు వెంపరాల కి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిపోమేనేజర్ కు విన్నవించుకున్నారు .దీనివలన నాలుగు గ్రామాల మధ్యలో ఉన్న మైలవరం హైస్కూల్, కు ఉప్పలపాడు విద్యార్థులు కొప్పెరపాడు హైస్కూల్ కి కొత్తూరు విద్యార్థుల రవాణా సమస్య పరిష్కారం అవుతుందని ముఖ్యంగా బాలికలు బస్సు సౌకర్యం లేకపోవడం వలన చాలా మంది డ్రాప్ అవుట్ అవుతున్నారు. ఉదయం ఒక ట్రిప్పు సాయంత్రం ఒక ట్రిప్పు సమయానికి ఆర్టిసి బస్సు కొత్తూరు మైలవరం ఉప్పలపాడు వెంపరాల వరకు నడపాలని ఆయా గ్రామాల గ్రామస్తులు కోరుతున్నారు.

# పాఠశాలల్లో పోషణ దినోత్సవం ఎంఈఓ




అద్దంకి, జూలై 27(ఆంధ్రపత్రిక): పర్యావరణ పరిరక్షణ సంకల్ప యాత్ర కృత్యాలు పాఠశాలలో పోషణ దినోత్సవ (న్యూట్రిషన్ డే ) సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని అద్దంకి మండల విద్యాధి కారులు డి. గంగాధర్ రావు బి సుధాకర్ ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ నేటి సమాజ ఓంలో మొక్కలపై ప్రజలకు విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే విధంగా ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకువిషయాలను వివరించాలి ఎందుకంటే రాబోయే రోజుల్లో ఈ చెట్టు కింద ఉండాలంటే అద్దె కట్టి మరీ కూర్చునే పరిస్థితులు ఏర్పడతాయి ఎందుకంటే స్వచ్ఛమైన గాలిని ప్రకృతిలో మనకు మొక్కలు అందిస్తాయి కాబట్టి ఈ మొక్కల యొక్క ఆవశ్యకతను ప్రతి విద్యార్థి అర్థం చేసుకునేల చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఈఈఆర్డి సేవా సంస్థ అధ్యక్షులు బి.కిరణ్ చంద్ మాట్లాడుతూ మన పూర్వీకులు వైద్య విధానములో ఔషధం మొక్కలు కీలక పాత్రను పోషించాయి నేటి సమాజంలో ఔషధ మొక్కల పై ప్రజలకు అవగాహన లేకపోవడం వలన అనారోగ్య పాలవుతున్నారని తెలియపరిచారు. ఔషధ మొక్కలపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించే విధంగా రాబోయే రోజుల్లో ఆయుర్వేదంలో నిష్ణాతులు అయినటువంటి వైద్యులతో ఉచిత అవగాహన శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలందరినీ ఆరోగ్యవంతులుగా చేయడమే ఐ ఈ ఈ ఆర్ డి లక్ష్యమని తెలిపారు. ఈరోజు మండలం లోని తిమ్మాయపాలెం బొమ్మనంపాడు లో ఉన్న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండల పరిషత్తు పాఠశాలలో వేప తులసి అలోవీర అశ్వగంధ బ్రహ్మి, ఉసిరి తమలపాకు ఎర్రచందనం ఇన్సూరెన్స్ ప్లాంట్ రణపాల, నల్ల పసుపు పుదీనా సన్న ఔషధ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి. గంగాధర్ రావు శ్రీనివాస్ మూర్తి ఉపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొనడం జరిగింది.

# టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాంకి నివాళులు



గుంటూరు , జులై 27( ఆంధ్రపత్రిక ): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని అబ్దుల్ కలాం విగ్రహానికి యన వర్ధంతిని పురస్కరించుకొని నివాళులు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కొర్రపాటి అభిషేక్. తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బత్తుల హేమంత్ మాట్లాడుతూభారత మాజీ రాష్ట్రపతి, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, భారత రత్న ఏ పీ జే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన కు ఘన నివాళి అర్పిస్తున్నాను. క్షిపణి శాస్త్ర విజ్ఞానం రంగంలో చిరస్మరణీయ సేవలు అందించిన కలాం దేశ యువతకు ఆదర్శప్రాయులు. ఆ మహనీయుని జీవితాన్ని మన విద్యార్థులు స్ఫూర్తి పొందుదాం. అని అన్నారు. టి ఎన్ టి యు సి అధ్యక్షులు విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ భారత రత్న, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా స్ఫూర్తి నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం పుస్తకాలు తన స్నేహితులుగా చేసుకొని మన దేశానికి ప్రధాని స్థాయి దాక వెళ్లారు ఆయన్ని మన విద్యార్థులు మరియు యువతరం ఆదర్శంగా తీసుకోవాలని కోరుకుంటున్నాను భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి.. రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చిన మహనీయుడు, భారతరత్న, నివాళులు తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మండూరి వెంకటరమణ, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు శిరీష్, ప్రధాన కార్యదర్శి హరీష్, కోశాధికారి గోపి, కార్యనిర్వ కార్యదర్శి రాకేష్ , టిఎన్ఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్, అఖిల్, భాస్కర్ మరియు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరిని

# కలిసిన నీరుకొండ



**కోరుకొండ, జూలై 27 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని, భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సాయంత్రం మధురపూడి విమానాశ్రయంలో భువనేశ్వరిని కలిశారు. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తూర్పు గోదావరి జిల్లాకు ఆమె తొలి సారిగా విచ్చేసిన సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. నారా భువనేశ్వరి రాజమహేంద్ర వరం నుండి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని, శనివారం సాయంత్రం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా వీరన్న చౌదరి విమానాశ్రయంలో కలిసి కొద్దిసేపు చర్చించారు.

## రంపచోడవరంలో

# బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం

**కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహణ**

**ముఖ్యఅతిధిగా మాజీ ఎంపీ కొత్తపల్లి గీత హాజరు**



**గోకవరం, జూలై 27 (ఆంధ్రపత్రిక) :** విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరంలో బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమం జరిగింది. మాజీ ఎంపీ కొత్తపల్లి గీత ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గంలోని మహిళలు అందరూ సుఖసంతోషలతో ఈపండుగను చేసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, దేశంలో హిందూ మతాన్ని రక్షించు కోనేందుకు, హిందూ ధర్మాన్ని, మహిళలను ప్రోత్స హించేందుకు, బంగారు వరలక్ష్మి కానుక కార్యక్రమంకు రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదని వేల సంవత్సరాల క్రితమే ప్రస్తుతం ఉన్న వైద్య విధానాలు, ఖగోలానికి సంబందించిన్నవి కనుగొన్న ఘనత హిందువులాదే అని అన్నారు. అనంతరం బంగారు వరలక్ష్మి కానుక డ్రా తీసి 40 మంది విజేతలకు బంగారు లక్ష్మీదేవి రూపులను, ప్రశంసా పత్రాన్ని పంపిణి చేశారు. ఈకార్యక్రంలో మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరావు, దాసరి తమ్మన్న దొర, బిజెపి పార్టీ నాయకులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు, మహిళలు పాల్గున్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి

# ఉన్నత లక్ష్యాలు సాధించాలి




**బంటుమిల్లి, జూలై 27(ఆంధ్రపత్రిక):** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు సాధించాలని బంటుమిల్లి మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్ మరియు బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ ఎం భాస్కరరావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో న్యాయ సేవ సాధికార కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్, మెజిస్ట్రేట్ ఎం భాస్కరరావు మాట్లాడుతూ యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో వారి ఉన్నతమైన లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే ప్రస్తుత సమాజంలో యువత ఎదుర్కొంటున్న పలు సామాజిక సమస్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మేజర్ అయిన తర్వాత మాత్రమే వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాద ఘటనలలో సుమారు 90 శాతం హెల్మెట్ లేకపోవడంతోనే మరణాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఇందుకు విద్యార్థులు వారు హెల్మెట్ వినియోగించడంతోపాటు చుట్టుపక్కల వారికి మరియు తల్లిదండ్రులకు హెల్మెట్ వినియోగం గురించి అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే స్పీడ్ మరియు ర్యాష్ డ్రైవింగ్ కూడా చేయరాదని, తద్వారా ఎదుర్కొన్న సమస్యల గురించి వివరించారు. మానవుల అక్రమ రవాణా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి సామాజిక బాధ్యత గుర్తు ఎరిగి అందుకు అనుకూలంగా నడుచుకోవాలన్నారు. అలాగే బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో గల మండల న్యాయ సేవా సాధికార కమిటీని అర్హులైన వారు సద్విని చేసుకోవాలని సూచించారు. ఈ న్యాయ సేవా సాధికార కమిటీ ద్వారా కేవలం వారి సమస్యను ఒక తెల్ల కాగితంపై కూడా రాసి కమిటీ దృష్టికి తీసుకురావచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాంబాబు), పళ్లెం వీర వెంకటేశ్వరరావు, కూనపరెడ్డి రాంబాబు, ఈవీఎస్ రాయుడు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ జగన్ మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## గృహ హింస, వరకట్న

# నిరోధక చట్టాలపై అవగాహన



**ఆగిరిపల్లి,జూలై 27(ఆంధ్రపత్రిక) :** ఆగిరిపల్లి గ్రామం స్థానిక ఎం వి ఎన్ వైవియన్ కళాశాలలో కాప్సీ నూరాణి అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో మసీదు ఏరియా లోని అంగన్వాడీ కేంద్రంలో మిషన్ శక్తి 100 రోజుల ప్రత్యేక అవగాహన సదస్సులో మహిళలకు గృహహింస నుండి మహిళలకు రక్షణ చట్టం 2005 కేంద్ర ప్రభుత్వ చట్టం నెంబర్ 43/2005 గురించి అవగాహన కల్పించారు. ఏ సి డి పి ఓ డివివి నాగేశ్వరరావు సూపర్వైజర్ రాగమయి మాట్లాడుతూ ఆడపిల్లలకు, మహిళలకు గల చట్టాల గురించి ,బాలికలకు బాల్యవివాహాల నిరోధక చట్టం యాక్ట్ పిసిపి ఎన్ డి యాక్ట్, వరకట్న నిరోధక చట్టం, మొదలగు చట్టాల పై అవగాహన కల్పించారు.

## నన్నయ్య పూర్వపు వీసీ

# మొక్కా జగన్నాథంపై విచారణ

**విచారణ కమిటీలో ఇద్దరు సభ్యులు.**

**15 రోజుల్లోగా నివేదిక ఇవ్వండి..**

**ఉన్నత విద్యా మండలి ఆదేశాలు...**

**పూర్వపు వీసి పై మాజీ ఓఎస్డి చేసిన ఫిర్యాదు పై స్పందించిన ప్రభుత్వం**






**రాజమహేంద్రవరం, జూలై 27(ఆంధ్రపత్రిక):** తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వపు వీసీగా పని చేసిన డాక్టర్ మొక్క జగన్నాథం పై అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తిన విషయం విధితమే. పూర్వపు వీసి మొక్క జగన్నాథం, నన్నయ్య విశ్వవిద్యాలయంలో పనిచేసే కొందరు అధికారులు అనేక అవకతవకలకు పాల్పడినట్లు ఇదే విశ్వవిద్యాలయంలో పూర్వపు ఓఎస్డిగా చేసిన ఏ ఎస్ బి ఎస్ సాంకృత్యాయన్ ఉన్నత విద్యా మండలికి రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. సాంకృత్యాయన్ ఫిర్యాదులోని కొన్ని ప్రాథమిక అంశాలు వాస్తవానికి దగ్గరగా ఉండడంతో ఉన్నత విద్యా మండలి స్పందించి నన్నయ్య విశ్వవిద్యాలయం పూర్వపు వీసి మొక్క జగన్నాథం పై విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు కాన్స్టిట్యూషన్ ఆఫ్ ఎంక్వైరీ కమిటీనీ నియమించింది. ఈ కమిటీలో జి.వి. ఎస్.ఆర్. ఆంజనేయులు, ఎన్.వి.రెడ్డి. ఎన్.వి.రెడ్డిలను నియమించింది. ఉన్నత విద్యా మండలి నుండి జారీ అయిన ఆదేశాలు అందిన రోజు నుండి 15 రోజులలోపు దాని నివేదికను సమర్పించా లంటూ ఆదేశాలు జారీ చేశారు. కమిటీకి అయ్యే ఖర్చును కూడా ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, రాజమహేంద్ర వరం నిధుల నుండి భరించా లంటూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పూర్వపు వీసీ మొక్క జగన్నాథం పై గతంలో వచ్చిన ఆరోపణలు ఇవే..ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈసీ (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్) ఆమోదం తీర్మానాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అవుట్ సోర్సింగ్ ముసుగులో ఉద్యోగాలు భర్తీ, ఈసీ సమావేశంలో ప్రస్తావన లేకుండా కాంట్రాక్ట్ పనులు కేటాయింపు, నిధులు దుర్వినియోగం, ఇష్టా రాజ్యంగా స్పాట్ వాల్యూషన్ ప్రక్రియ వంటి పలు అంశాలు ఉన్నాయి.

## మైలవరం సబ్ డివిజన్లో

# మహిళా పోలీసులకు వర్క్ షాప్



**మైలవరం, జూలై 27 (ఆంధ్రపత్రిక):** మైలవరం సబ్ డివిజన్లో మహిళా పోలీసులకు సైబర్ నేరాలు, రుణ యాప్ తదితర అంశాలపై వర్క్ షాప్ నిర్వహించారు. విజయవాడ సిపి రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ రూరల్ ఇంచార్జ్ డిసిపి హరికృష్ణ సూచనలపై మైలవరం సబ్ డివిజన్ ఏసిపి ఎస్ మురళీమోహన్ అధ్యక్షతన శనివారం స్థానిక ఏసిపి కార్యాలయం నందు సబ్ డివిజన్ లోని మహిళా పోలీస్ లకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ నందు ఉమెన్స్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, డ్రగ్ అబ్యూస్ వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించి వాటిని గ్రామాలలో ప్రజలకు అవగాహన ఏ విధంగా కల్పించాలి, తద్వారా నేరాల నియంత్రణ ఏ విధంగా చేపట్టాలి అని వివరంగా విశ్లేషించారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు సంబంధించి గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై సవివరంగా తెలియజేస్తూ స్కూలు, అంగన్వాడి మరియు కాలనీస్ లలో ఆయా పిల్లలకు ఏ విధంగా అవగాహన కలిగించాలో తెలియజేశారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాలు అనగా ఓటీపీ ఫ్రాడ్, పాస్వర్డ్, ఐడెంటిటీ తెఫ్ట్, ఫేక్ పోలీస్, లోన్ ఆప్స్, ఫేక్ జాబ్ ఆఫర్స్, ఫేక్ వర్క్ ఫ్రం హోం జాబ్స్, ఆన్లైన్ ట్రేడింగ్, ఆన్లైన్ గేమింగ్ వంటి వాటి గురించి వివరించి ప్రజలకు ఏ విధంగా అవగాహన కల్పించాలో తెలియజేశారు. మరీ ముఖ్యంగా యువత సెల్ ఫోన్ల యందు సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ లలో అనగా ఫేస్బుక్, యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్, టెలిగ్రామ్ లలో వచ్చే యాడ్స్ చూసి అది నిజమే అనుకుని సదరు లింక్స్ క్లిక్ చేయడం ద్వారా సైబర్ నేరగాళ్ల వ్యాప్ పోర్టర్లోకి వెళ్లి మోసాల బారిన పడకుండా అవగాహన కలిగించాల్సిందిగా ఆదేశించారు. యువత గంజాయి బారిన పడి చెడు మార్గంలోకి జారిపోకుండా అవగాహన కల్పించడం, మరియు గంజాయి సరఫరా పెడలింగ్ ఇతరత్రా నేరస్తుల సమాచారము నిఘా పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు కొత్తూరు, తిరువూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ అబ్దుల్ నబీ మరియు సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిడబ్ల్యూఏ మచిలీపట్నం డివిజన్ ట్రెజరర్గా

# యు పి ఆర్ విటల్ ఎన్నిక



**బంటుమిల్లి, జూలై 27(ఆంధ్రపత్రిక):** చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ స్ ఎన్నికలలో మచిలీపట్నం డివిజన్ స్థాయిలో కోశాధికారిగా యూపీఆర్ విఠల్ ఎన్నికయ్యారు .అధ్యక్షులుగా భాను ప్రసాదు కార్యదర్శిగా కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎంపికయ్యా రు. ఈ ఎన్నికలు జోనల్ ప్రెసిడెంట్ సోమ నరసయ్య జోనల్ కార్యదర్శి ధనుంజయ ఆశ్చర్య ఆల్ ఇండియా ఈసీ నెంబర్ అరవింద్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ మోహన్ రావు జోనల్ కోశాధికారి కోటేశ్వరావు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. కృష్ణ గుంటూరు జిల్లాల సి ఎల్ ఐ లీడర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని

## మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీపీ నాగలక్ష్మి చెన్నారావు



**ఎ. కొండూరు, జూలై 27 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని శనివారంతాడేపల్లి లోని తన నివాసంలో ఎ. కొండూరు మండల ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి చెన్నారావు మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్ల మీ పరిపాలనలో ఈ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని ఖరీఫ్ సీజన్లో రైతన్నలకు రైతు భరోసా పథకం ద్వారా సకాలంలో వారి బ్యాంక్ ఖాతాల్లో సొమ్ములు వేసి రైతాంగాన్ని ఆదుకున్న మహోన్నత నాయకత్వం మీదేననికొని ఆడారు. ఈ రాష్ట్రానికి తిరిగి మీ పాలన ఎంతైనా అవసరమని మీరు మరలా ప్రజాక్షేత్రంలో పర్యటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలసాని గోపాల నాగేశ్వరావు విజయలక్ష్మి వైకుంఠ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెడన ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

# భారీ అన్న సమారాధన



**పెడన, జూలై 27 (ఆంధ్రపత్రిక):** పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం, శ్రీ వాసవి మహిళా మండలి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము నందు ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాకంబరీ అలంకారం సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం శ్రీ వాసవి ప్రార్ధన మందిరము నందు శ్రీ వాసవి మాతకు అన్నప్రసాదాల నైవేద్యాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో విశేషంగా సమర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ అన్న ప్రసాదాల వితరణ కార్యక్రమంలో పెడన పట్టణ, మండల ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ వాసవి మాత అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్యవైశ్యులు జై వాసవి జై జై వాసవి అని స్మరిస్తూ వాసవి నామస్మరణతో ఈ ప్రాంగణం మారుమ్రోగింది. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఆత్మకూరి సురేష్ కుమార్ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు చిలకల శ్రీనివాస్ గుప్తా కొల్లిపర పూర్ణ ప్రదీప్ గుప్తా ఆర్గనైజింగ్ కార్యదర్శి కొల్లూరి రాజా కార్యదర్శిలు కోడూరి రమేష్, జవాజి నాగు ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ శ్రీ వాసవి మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు కొమ్మూరి సుధారాణి అధ్యక్షురాలు తమ్మన లక్ష్మీ తాయారు కోశాధికారి పొన్నూరు అపర్ణ కార్యవర్గ సభ్యులు కొల్లూరి పద్మ, మామిడి లావణ్య, కొల్లూరి అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పూర్తి భరోసా ఇచ్చిన

# ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అయినవిల్లి, జూలై 27 (ఆంధ్రపత్రిక) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి .గన్నవరం నియోజవర్గం అయినవిల్లి మండలం లోని గోదావరి వరద బాధిత ప్రాంతములను పి. గన్నవరం శాసన సభ్యులు గిడ్డి సత్యనారాయణ పర్యటించారు. పొట్టిలంక ,కొండుకుదురు, కొండుకుదురులంక, తొత్తరమూడి వీరవల్లిపాలెం, అయినవిల్లి లంక, మడిపల్లిలంక ,చింతల లంక, ముక్తేశ్వరం కాజ్వే వరద ముంపు ఏరియాలను పర్యటించినారు. ఈ సందర్భంగా వరద బాధితులను పలకరించి ప్రభుత్వం వరద బాధితులకు పూర్తి భరోసా ఇస్తుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించినట్టుగా గోదావరి వరద ప్రమాదనకు నష్టపోయిన ప్రతి ఒక్కరికి కూడా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని, ప్రస్తుతం ధవలేశ్వరం వద్ద ,భద్రాచలం వద్ద గోదావరి వరద తీవ్ర రూపం దాల్చే పరిస్థితి ఉంది కాబట్టి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ఎవరు కూడా భయాందోళన చెందవద్దని, ప్రభుత్వ అధికారులతో మోనిటరింగ్ చేయుచు మీరందరికి అందుబాటులో ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని, గోదావరి వరద తాకిడికి గురైన కుటుంబములు వారు గోదావరి వరద శిబిరములకు రావాలని వచ్చిన వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగినదని, పూర్తిగా జిల్లా అధికారులు అందరూ కూడా వరద బాధితులకు సహాయం చేయడానికి అందుబాటులో ప్రభుత్వం ఉంచిందని , అదేవిధంగా పశు నష్టం, ప్రాణం నష్టం జరగకుండా ప్రభుత్వం రక్షణ చర్యలను తీసుకున్నదని, పశువులకు మేతను కూడా ఏర్పాటు చేయడం జరిగినదని ,రైతులందరూ కూడా పశువైద్యాధికారిని సంప్రదించి పశువులకు మీ గ్రామంలో గల పశు వైద్యశాల నుండి తీసుకుని వెళ్లాలని, ముక్తేశ్వరం కాజ్వే అంచనాలు తయారు చేసిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, ఎంతోమంది లంక ప్రాంతవాసులు కాజ్వే మునిగిపోవడం వలన రహదారి మార్గం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని, త్వరలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టిలో పెట్టి ముక్తేశ్వరం కాజ్వే ,అప్పనపల్లి కాజ్వే వద్ద శాశ్వతమైన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, లంక గ్రామంలో గోదావరి వరద కోతకు గురై చాలా గ్రామంలో నది ప్రవాహం వలన దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి రివిట్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, ముఖ్యంగా లంక గ్రామంలో మంచినీరు లేకుండా ఉన్న గ్రామాల్లో త్వరలోజలజీవన్ మిషన్ పథకం ద్వారా అన్ని గ్రామాలకి మంచి నీరు సౌకర్యం పూర్తిస్థాయిలో ఏర్పాటుచేయడం జరుగుతుందని, వీరవల్లి పాలెం గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో మంచినీరు వాటర్ ట్యాంక్ నిర్మాణమునకు ఏర్పడిన కోర్టు కేసు విషయంలో అధికారుల ద్వారా పరిష్కారం చేయడం జరిగిందని, త్వరలో గ్రామ పెద్దల యొక్క సమక్షంలో సరైన నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, వీరవల్లిపాలెం ప్రభుత్వాసుపత్రి సిబ్బంది గోదావరి వరదల్లో ప్రజలకు తమ సేవలపై అశ్రద్ధ వహించొద్దని, ఆసుపత్రికి వచ్చిన రోగులతో మర్యాదపూర్వకంగా మరియు రోగులు యందు గౌరవముగా మెలగాలని, వైద్య సేవలలో ఎవరు నిర్లక్ష్యం వహించిన క్షమించే పరిస్థితి ఉండదని, ప్రజా సేవ చేయడమే ప్రభుత్వ అధికారులు ,రాజకీయ నాయకులు లక్ష్యమని, ప్రభుత్వం ఎన్నో కోట్లు ఖర్చుపెట్టి వైద్య సేవలు పేద ప్రజలకు అందించమని చెప్పుతుంటే కొంతమంది వైద్యులు, సిబ్బంది రోగులు పట్ల అభద్రతా భావంతో ,నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం మంచిది కాదని హెచ్చరించి, విధులలో నిర్లక్ష్యంగా ఉంటే ప్రభుత్వం క్షమించ దని తెలిపినారు. ముఖ్యంగా సరైన సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి సిబ్బంది అందరూ కూడా విధుల్లో ఉండాలని తెలిపినారు .మండలంలో వరద బాధితులకు 4500 వందల రేషన్ కార్డుదారు లకు 25 కేజీలు చొప్పున బియ్యం, తదితర సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని. పూర్తిస్థాయిలో రైతులకు, వరద బాధితులకు పడవలను వరద బాధిత గ్రామాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపినారు. పొట్టిలంక, వీరవల్లిపాలెం గ్రామాలలో స్వయంగా వరద బాధితులకు ఉచిత గోదావరి బియ్యం 25 కేజీల చొప్పున శాసనసభ్యులు గడ్డి సత్యనారాయణ పంపిణీ చేసినారు. వీరవల్లిపాలెం గ్రామంలో కరెంట్ షాక్ కు మరణించిన అడపా జీవన్ కుమార్ మరణించిన కుటుంబమును మరియు అయినవిలంక గోదావరి వద్దకు మరణించిన గోడి శ్రీనివాసరావు కుటుంబంను పరామర్శించినారు. శాసనసభ్యులు వెంట గోదావరి వరదలకు ప్రత్యేక అధికారి గౌరీ శంకర్, మండల ప్రత్యేక అధికారి సత్యనా రాయణ, తాసిల్దార్ డి. ఎల్ .ప్రమద్వార , ఎంపీడీవో టి. సూర్యనారాయణ మూర్తి, పంచాయతీ విస్తరణ అధికారి గరిమెళ్ళ రవి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అర్జున్ రావు, అయినవిల్లి ఎస్సై సురేష్ కుమార్, ఆర్డబ్ల్యూసి ఇంజనీరింగ్ అధికారి కళ్యాణ్ బాబు, ఇరిగేషన్ అధికారులు, మత్స్యశాఖ అధికారులు, అయినవిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి రాజేష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుదేశం కార్యవర్గ కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, తెలుగుదేశం జనసేన పార్టీ సమన్వయకర్త మద్ద చంటిబాబు, రాష్ట్ర సర్పంచుల సమైక్య కార్యదర్శి సలాది బుచ్చిరాజు, మండల ఉపాధ్యక్షులు అడపా వెంకట నాగభూషణం, తెలుగుదేశం జనసేన భారతీయ జనతా పార్టీ నాయకులు సలాది పుల్లయ్య నాయుడు, కల్లేపల్లి సుబ్బరాజు, ఇంటగుల వెంకటరామయ్య, సలాది బాబురావు, కుప్పల రాంబాబు, తోలేటి ఉమా, విల్ల నవీన్, పడాలగిరి, కోరపు ఈశ్వర్, మోర్తా సత్తిబాబు, మేడిది ప్రసాద్, కాకర శ్రీనివాసరావు వార జయ సావిత్రి లక్ష్మీనరసింహారామ్, కుమ్మరి మాధవి వెంకటరమణ ,పోతుల వెంకట్రావు, బిక్కిన బాబి, బాల విజయ రామారావు ,వాసంశెట్టి కుమార్, గళ్ళ అశోక్, కొప్పిని నాతి శ్రీరామచంద్రమూర్తి, నాతి గవరయ్య, నాయకులు ,పంచాయతీ కార్యదర్శులు ,రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ఉమ్మడి పార్టీల కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల సేవలను విస్తృతం చేయాలి



**పాఠశాలల్లో గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలి**
**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి**
**జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఛైర్పర్సన్ జె. సుభద్ర**

**విశాఖపట్టణం, జులై 27 (ఆంధ్రపత్రిక):** విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల్లో సేవలను మరింత విస్తృతం చేయాలని, ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. చిన్నారుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని, పాఠశాలల్లో గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులకు చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఛైర్పర్సన్ అధ్యక్షత జరిగింది. విశాఖపట్ట ణం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విజయ కృష్ణన్, దినేష్ కుమార్ భాగస్వామ్యమ య్యారు. సర్వసభ్య సమావేశంలో భాగంగా అజెండా అంశాలను జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు చదివి వినిపించగా సభ్యులు వివిధ శాఖల పనితీరుపై, ప్రగతిపై సుదీర్ఘంగా చర్చించారు. పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తగా ఆయా శాఖల అధికారులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా వ్యవసాయం, సీజనల్ వ్యాధులు, విద్యా వ్యవస్థ సేవలపై జడ్పీటీసీ సభ్యులు, వివిధ నియోజ కవర్గాల ఎమ్మెల్యేలు చర్చ సాగించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పలు అంశాలపై స్పందించారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా అధికారులు తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఫ్రై డే డ్రైడే కచ్చితంగా పాటించాలని నిర్దేశించారు. కేజీహెచ్ లో వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని, ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరాలకు సరిపడా మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని, వ్యవసాయ విధానాలపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో, వసతి గృహాల్లో సేవలను మెరుగుపర్చాలని చెప్పారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించాలని, పాఠశాలల్లో, వసతి గృహాల్లో గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్దేశించారు. సర్వసభ్య సమావేశంలో భాగంగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పలు అంశాలపై స్పందించారు.




**పాఠశాలల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి**

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు:** జిల్లాలోని పాఠశాలల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని, గుత్తేదార్లు దానికి అనుగుణంగా నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. తుంగ్లాం పాఠశాల స్థలం ఆక్రమణకు గురైందని, పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**ఫసల్ భీమా యోజన సేవలను రైతులకు చేరువ చేయాలి**
**మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఫసల్ భీమా యోజన సేవలను రైతులకు చేరువ చేయాలని, ఫలాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా ప్రీమియం వసూలు చేస్తున్నప్పటికీ రైతులకు భీమా అందటం లేదని సభ్యులు ప్రస్తావించి న అంశానికి మద్దతు ఇస్తూ.. దీనిపై విచారణ చేయించి చర్యలు తీసుకోవా లని అధికారులకు సూచించారు. సచివాలయ సిబ్బంది సేవలను పూర్తిస్థాయి లో వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీని లాభాల బాటలో నడిపించేందుకు సమష్టి కృషి చేయాల్సి ఉందన్నారు. పీపీపీ విధానంలో నడిపిస్తే అందరికీ ఆమోదయోగ్యంగా, లాభదాయకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.

**విత్తన పరిశోధన కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తేవాలి**
**చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు**

చోడవరం మండలం గంధవరంలో నిర్మించతలపెట్టిన విత్తన పరిశోధన కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్వపరాలు తెలుసుకొని నివేదిక రూపొందించాలని, సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బుచ్చయ్యపేట మండల పరిధిలోని కొండెంపూడిలో నిర్మిం చ తలపెట్టిన కృషి విజ్ఞాన్ కేంద్రం సేవలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. వడ్డాది, నాయుడుపాలెం రెసిడెన్షియల్ పాఠశాల లను ప్రారంభించి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు విన్నవించారు.

**ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి**
**ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పేర్కొన్నారు. కోసూరు జడ్పీ హైస్కూల్ స్థలం ఆక్రమణకు గురైందని జడ్పీటీసీ సభ్యుడు ప్రస్తావించగా దానిపై ఎమ్మెల్యే స్పందించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇదిలా ఉండగా ఈయన లేవనెత్తిన అంశాలపై కొంతమంది సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

**ప్రజా సమస్యలపై చర్చ సాగాలి**
**పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు**



జిల్లా పరిషత్ వేదికగా సాగే సమావేశాల్లో ప్రజా సమస్యలపై అర్థవంతమైన చర్చ సాగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సమయాన్ని వృథా చేయకూడదని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు అన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే ఘటనలను, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.

**వైద్యాధికారుల స్పందన, తీరు మారాలి**
**అరకు ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం**

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాల్సిన నైతిక బాధ్యత వైద్యాధికారులపై ఉందని, ప్రజల ఆరోగ్య సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని అరుకు ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం పేర్కొన్నారు. ఇటీవల ఒక వైద్యాధికారి నుంచి ఎదురైన చేదు అనుభవాన్ని ఆయన సభలో ప్రస్తావిస్తూ.. వైద్యాధికారుల స్పందన, పనితీరు మారాలని హితవు పలికారు.

**కేజీహెచ్ సేవలను విస్తృతం చేయాలి**
**ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు**

ఉత్తరాంధ్ర జిల్లాలకు అతి ప్రధానమైన కేజీహెచ్ సేవలను విస్తృతం చేయాలని, గతం కంటే మెరుగైన రీతిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పేర్కొన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేజీహెచ్ లో సంస్కరణలు తీసుకురావాలని, గతం కంటే మార్పు చూపిస్తూ సేవలను విస్తృతం చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధుల ఫోన్లు చేస్తే అధికారులు తక్షణమే రెస్పాండ్ అవ్వాలన్నారు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా కేజీహెచ్ ను అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని హితవు పలికారు. సుపరిపాలన అందించేందుకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని పేర్కొన్నారు.

**మార్చురీలో డబ్బులు వసూళ్లు ఆపాలి**
**వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి**

కేజీహెచ్ మార్చురీ వద్ద బాధితుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని, అవసరానికి మించిన వస్తువులు కొనుగోలు చేయిస్తున్నారని పలువురు జడ్పిటీసీ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని ఉటంకిస్తూ.. పూర్తిస్థాయి విచారణ జరిపించి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విజ్ఞప్తి చేశారు. ఉచిత ఇసుక విధానంపై ప్రజల్లో గందరగోళం నెలకొందని.. పూర్తిగా అవగాహన కల్పించి విక్రయాలు జరపాలని సూచించారు. సర్వసభ్య సమావేశంలో భాగంగా ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ సభ్యులు లేవనెత్తిన అంశాలపై విశాఖపట్టణం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లు స్పందించారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని బదులిచ్చారు. స్థాయీ సంఘాల నూతన సభ్యులను ఎంపిక చేస్తూ నిర్ణయంజిల్లా పరిషత్ పరిధిలోని ఏడు స్థాయీ సంఘాలకు నూతన సభ్యులను ఎంపిక చేస్తూ జడ్పీ ఛైర్పర్సన్ ప్రపోజల్ పెట్టగా సభ్యులందరూ ఆమోదించారు. ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్యేలను ఆయా కమిటీలకు నూతన సభ్యులుగా ఎంపిక చేస్తూ సభ నిర్ణయం తీసుకుం ది. ఈ మేరకు జడ్పీ సీఈవో పేర్లను చదివి వినిపించారు. అలాగే ఏపీ మినిస్టీరియల్ రూల్స్ ప్రకారం జడ్పీ పరిధిలో జూనియర్ అసిస్టెంట్ కమ్ క్లర్క్, టైపిస్ట్ కమ్ క్లర్క్ పేర్లను జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా, సీనియర్ అసిస్టెంట్ పేరును సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా మార్చినట్లు జడ్పీ సీఈవో వెల్లడించారు.

**నూతన ఎమ్మెల్యేలకు సత్కారం:** ఇటీవల రాష్ట్ర శాసన సభకు ఎన్నికైన నూతన ఎమ్మెల్యేలను గౌరవ సూచకంగా సర్వసభ్య సమావేశంలో భాగంగా జడ్పీ ఛైర్పర్సన్, కలెక్టర్లు, జడ్పీటీసీ సభ్యులు దుశ్శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికలను బహుకరించారు.

**రావికమతం జడ్పీటీసీ సభ్యురాలు మృతికి సంతాపం:** సర్వసభ్య సమావేశంలో భాగంగా ఇటీవల మృతి చెందిన రావికమతం జడ్పీటీసీ సభ్యురాలు తలారి రమణమ్మకు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సంతాపం ప్రకటించారు. రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు.

---

**రాజమండ్రి - ఏలూరు.. రాజమండ్రి - కాకినాడ**

## నూతన బస్సు సర్వీసులను ప్రారంభించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్





**రాజమహేంద్రవరం, జులై 27(ఆంధ్రపత్రిక):** ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆర్టీసీ ఎప్పుడు ముందుంటుందని సిటీ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు రాజమండ్రి - ఏలూరు, రాజమండ్రి - కాకినాడ నూతన బస్సు సర్వీసులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఆర్టీసీ అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ వ్యవస్థ అంటే ఒక నమ్మకమని, ప్రజలను తమ యొక్క గమ్య స్థానాలకు సురక్షితంగా తీసుకువెళ్లే వ్యవస్థ ఏదైనా ఉందంటే అది ఆర్టీసీ అని తెలియజేశారు. ఇప్పటికే రాజమండ్రి నుంచి అనేక సర్వీస్ లు ఉన్నాయని, అయినప్పటికీ ప్రజలకు ఉత్తమమైన సర్వీసులు అందజేయాలనే ఉద్దేశంతో రాజమండ్రి నుంచి ఏలూరుకు ఒక బస్సు సర్వీసు, రాజమండ్రి నుంచి కాకినాడకు రెండు బస్సుల సర్వీసులను ప్రారంభించుకున్నామన్నారు. ఆర్టీసీ భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఎప్పటికప్పుడు తమ సేవలను విస్తరిస్తూ ప్రయాణికుల ప్రయాణికుల మన్ననలు పొందుతూ ముందుకెళుతుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ఆర్టీసీ కార్యాచరణను కొనసాగిస్తూ ముందుకు వెళుతూ ప్రజలకు ఉత్తమమైన సేవలు అందిస్తుందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలు మేరకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తమ బాధ్యతలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికీ ఉచిత ఇసుక పాలసీని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలను ప్రజలకు అందించడం జరిగిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇచ్చే ప్రయత్నంలో రవాణా శాఖతో చర్చలు జరిపామని రాష్ట్ర ముఖ్యమంత్రి త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తారని తెలియజేశారు. ఆగస్టు 15వ తేదీన అన్నా క్యాంటీన్ కూడా ప్రారంభించుకొనున్నామన్నారు. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిటిఓ, కె.షర్మిల అశోక్, డి ఎం, డిపో మేనేజర్, ఎస్.కె. శబ్నం, బస్సు ఓనర్స్, సూపర్వైజర్స్, సెక్యూరిటీ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీఏఏల సూచనలు మేరకు ఎరువులు వాడాలి



**కె.కోటపాడు, జూలై27(ఆంధ్రపత్రిక):** వ్యవసాయ శాఖ సహాయకుల సలహాలు, సూచనల మేరకు ఎరువులను తగు మోతాదులో వాడాలని మండలంలోని గొండుపాలెం గ్రామ పంచాయతీ సర్పంచ్ బండారు కనకమల్లేశ్వరి ప్రతినిధి బండారు లక్ష్మణరావు అన్నారు. శనివారం గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద సుమారు 213 మంది రైతులకు 530 బస్తాల యూరియా ఎరువును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ వరి సాగు చేస్తున్న రైతులు ప్రతి దశలోనూ వి.ఎ.ఎ.ల సలహాలు, సూచనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సుధీర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీపై సమావేశం



**కె.కోటపాడు, జులై 27(ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చే నెలలో పింఛన్ల పంపిణీ సకాలంలో జరగాలని మండల ప్రత్యేక అధికారిణి నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల స్థాయి పరిశీలకులు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారి (ఈఓపీఆర్డీ) ప్రసాద్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఒ మంగతాయారు మండల ఇంజనీరింగ్ అధికారి బాలాజీ, మండల విద్యాశాఖ అధికారి-1 కూనిరెడ్డి సత్యనారాయణ, మండల విద్యాశాఖ అధికారి-2 డి.వి.డి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## జిఐసిఈ టాపర్లకు పాఠ్యపుస్తకాలు వితరణ

**పూర్వ విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ కె.వి రమణ**



**విశాఖపట్నం, జులై 27 (ఆంధ్రపత్రిక):** కెమికల్ ఇంజనీరింగ్ డిప్లొమాలోని మొత్తం 4 బ్రాంచ్‌లలోని టాపర్‌లకు ప్రామాణిక పాఠ్య పుస్తకాలు వితరణ చేయడం అభినందనీయమని, ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ తెలిపారు. కెమికల్ ఇంజినీరింగ్ డిప్లొమా ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ 1971 - 1975 వరకు చదివిన మొదటి బ్యాచ్ విద్యార్థులు అందిస్తున్న ప్రోత్సాహం ఆదర్శనీయమన్నారు. కెమికల్ ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువుకున్న కళాశాల అధ్యాపకులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి కునేలా స్థిరపడాలన్నారు. పూర్వ విద్యార్థులు చదువుకున్న కళాశాలలో తన వంతు సేవలందించాలని తలపెట్టిన ఈ కార్యక్రమాలు ప్రస్తుతం చదువుకుంటున్న యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ నుండి వి రామచంద్ర రావు, వి నాగభూషణం, పి కనక సాయి, జే శంకర్రావు, డివివి సత్యనారాయణ, ఎమ్. ఎస్ ఎన్ రాజు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ బి వి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి

**గంకల కవిత అప్పారావు**

**విశాఖపట్నం, జూలై 27 (ఆంధ్రపత్రిక):** వార్డులో నిర్మిస్తున్న రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని, 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు అన్నారు. 48వ వార్డులో గల పంచగ్రామాలు అయిన బాపూజీ నగర్, రామకృష్ణ నగర్, నీలకంఠ నగర్, శివలింగ పురం, పల్నాటి కాలనీ ప్రాంతంలో నిర్మిస్తున్న రోడ్డు పనులను శనివారం ఆయన పరిశీలించారు. నాణ్యత విషయంలో రాజీ లేకుండా నిర్మాణం చేపట్టాలని గుత్తేదారులను ఆదేశించారు.



## మెడికవర్ హాస్పిటల్స్ గైనిక్ సేవల్లో 30 శాతం రాయితీ



**విశాఖపట్నం, జులై 27 (ఆంధ్రపత్రిక):** విశాఖపట్నం వర్కింగ్ కార్పోరేట్ మహిళల కోసం మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యం ప్రత్యేకంగా 'షీ క్లినిక్స్'ని ప్రవేశపెట్టింది. విశాఖపట్నం పోర్టు అథారిటీలోని గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ సీఎంఓ డాక్టర్ ఎస్ ఉషాదేవి ముఖ్య అతిధిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. "మెడికవర్ హాస్పిటల్" విశాఖపట్నంలో 'షీ క్లినిక్' ని ప్రారంభించినందుకు గర్వంగా ఉంది, ఎందుకంటే ఉద్యోగం చేసే మహిళలు ప్రతి శనివారం అన్ని పరిశోధన లపై 30 శాతం తగ్గింపుతో ఉచిత గైనకాలజిస్ట్ సంప్రదింపులను ఉపయోగించుకోవచ్చు. ఇది ఆరోగ్య సంరక్షణ సేవల్లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. అధునాతన వైద్య పరికరాలు నైపుణ్యంతో, ఈ సౌకర్యాలు అన్ని వయసుల వారి ప్రత్యేక అవసరాలను తీర్చడం ద్వారా ఆరోగ్య సంరక్షణ సేవలను విప్లవాత్మకంగా మారుస్తాయని జీవితాలను కాపాడతాయని నమ్మకాన్ని వ్యక్తపరిచారు. ప్రస్తుతం, వ్యక్తిగత వృత్తిపరమైన బాధ్యతల కారణంగా పెద్ద సంఖ్యలో మహిళలు ఆరోగ్య సమస్యలతో పోరాడుతున్నారు. ఒత్తిడి, పునరుత్పత్తి సమస్యలు స్త్రీ జననేంద్రియ సమస్యలు శ్రామిక మహిళల్లో ప్రబలంగా ఉన్నాయి. తమ వ్యక్తిగత బాధ్యతలతో సమతుల్యం చేసుకోవడానికి తరచుగా పోరాడుతున్నారు. కన్సల్టెంట్స్ ప్రసూతి గైనకాలజిస్ట్ డాక్టర్ పప్పు శాంతి, డాక్టర్ కిరణ్మయి గొట్టాపు, డాక్టర్ తనూజ ప్రియదర్శిని , సెంటర్ హెడ్ డాక్టర్ అరుణ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సోధన్ కుమార్, కన్సల్టెంట్లు సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిర్మూలనకు సమిష్టి కృషి చాలా అవసరం

**ముఖ్య కార్యదర్శి ఎం తిరుమల కృష్ణ బాబు**



**విశాఖపట్నం, జులై 27 (ఆంధ్రపత్రిక):** క్యాన్సర్ రోగులు రోజురోజుకీ పెరిగిపోతున్నారని, క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మెడికల్ ముఖ్య కార్యదర్శి ఎం తిరుమల కృష్ణ బాబు పిలుపునిచ్చారు. 27 నుండి 28 వరకు రెండు రోజులు పాటు సెకండ్ అన్యువల్ మీటింగ్ నేషనల్ క్యాన్సర్ గ్రిడ్ ఆంధ్ర మెడికల్ కాలేజీలో నిర్వహించారు . స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం తిరుమల కృష్ణ బాబు హాజరైనారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ శిల్పా ఏఎంసి కేజీహెచ్ వారు వెల్కమ్ అడ్రస్ తో సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సు ఆంధ్ర మెడికల్ కాలేజ్ నందు జరిగింది. రెండు రోజుల పాటు జరగనున్న ఈ కార్యక్రమంలో ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు క్యాన్సర్ పై సదస్సు నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ చికిత్స విధానాలలో వస్తున్న ఆధునిక పద్ధతులపై చర్చించేందుకు ఈనెల 28 న కూడా వైద్య సదస్సు నిర్వహించినట్లు కేజీహెచ్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ శిల్ప తెలిపారు. హెూమీబాబా క్యాన్సర్ ఆస్పత్రి జాతీయ క్యాన్సర్ ఏపీ చాప్టర్ ఆంధ్ర వైద్య కళాశాల ఆంకాలజీ విభాగము సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఈ గ్రంథాలయ సమావేశ మందిరంలో జరిగింది. ఆరోగ్యశ్రీ సీఈవో లక్ష్మీష, విశాఖ కలెక్టర్ హరేంద్ర ప్రసాద్, ఏఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ బుచ్చిరాజు, డి ఎం ఈ నరసింహం, కేజీహెచ్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ శివానంద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి జగదీశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రముఖలైన క్యాన్సర్ వైద్య నిపుణులు, వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# దేశంలో ఆకాంక్ష జిల్లాల కార్యక్రమ పనితీరు పెంపుదలపై మాగుంట ప్రశ్న



**ఒంగోలు, జూలై 27 (ఆంధ్రపత్రిక) ;** దేశంలో ఆకాంక్ష జిల్లాల కార్యక్రమం క్రింద జిల్లాల ఎంపికకు ప్రమాణాలు, పనితీరుపై పరిశోధనలు, నిధుల కేటాయింపు – వినియోగం, ఆంధ్రప్రదేశ్ లోని జిల్లాల పనితీరు మరియు పెంపుదల గురించి ప్రభుత్వ చర్యలపై ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డిగారు అడిగిన ప్రశ్నకు కేంద్ర గణాంకాల మరియు కార్యక్రమా ల అమలు, ప్రణాళిక మరియు సాంస్కృతిక శాఖల సహాయక (స్వతంత్ర) మంత్రి, రావ్ ఇందేర్జిత్ సింగ్ గారు సమాధానమిస్తూ శారీరక శ్రమపై ఆధారపడిన భూమి లేని గృహాలు, ఆరోగ్యం – పోషణ లేని గృహాలు, కుంగుబాటులోని పిల్లల, ప్రాథమికంగా వదలివేయబడిన పిల్లలు, విద్యుత్ లేని గృహాలు, వ్యక్తిగత మరుగుదొడ్లు లేని గృహాలు, నీటి వసతి లేని గ్రామీణ గృహాలు, ఉపాధ్యాయుల తక్కువ నిష్పత్తి మరియు గ్రామీణ సడక్ యోజన లేని గ్రామాలు మొదలగు ప్రమాణాల ఆధారంగా ఆకాంక్ష జిల్లాలు ఎంపిక చేయబడునని, ఆకాంక్ష జిల్లాల కార్యక్రమాన్ని సమగ్రమైన అంచనా వేయుటకు రెండు సంస్థలు పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం రూ. 34.2 కోట్లు మంజూరు చేయగా, అందులో అల్లూరి సీతారామరాజు జిల్లాకు రూ.10.19 కోట్లు, పార్వతీపురం మన్యం జిల్లాకు రూ. 5.05 కోట్లు, విశాఖపట్నం జిల్లాకు రూ. 2.93 కోట్లు, విజయనగరం జిల్లాకు రూ.5.01 కోట్లు మరియు వై.ఎస్.ఆర్. కడప జిల్లాకు రూ.11.07 కోట్లు కేటాయించబడ్డాయని, ఈ మొత్తాలను కమ్యూనిటీ గ్రంథాలయాలు, పాఠశాల భవనాలు, తరగతి గదులు, అంగన్వాడి భవనాలు, వైద్యశాలలు, మరుగుదొడ్ల నిర్మాణాల తోపాటు మంచినీటి వసతులు, అంబులెన్సులు, మౌలికవసతులు, మధ్యాన్న బోజనాలు మొదలగు వాటికి వినియోగిస్తున్నారని కేంద్ర మంత్రిగారు తెలియజేశారు.



## సుప్రీంకోర్టు మాజీ సీజేఐ ఎన్వి రమణతో సీఎం చంద్రబాబు భేటీ

**అమరావతి, జూలై 27 (ఆంధ్రపత్రిక) ;** సుమారు గంటకు పైగా మాజీ సీజేఐ ఎన్వి రమణతో మర్యాదపూర్వకంగా కలిసిన చంద్రబాబు . భేటీ సందర్భంగా కేంద్ర , రాష్ట్ర పరిస్థితులపై చర్చ . మాజీ సీజేఐ ఎన్వి రమణ కుటుంబ సభ్యులతోనూ ముచ్చడించిన సీఎం చంద్రబాబు.



# తిరుమల తరహాలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### – టీటీడీ జేఈఓ శ్రీ వీరబ్రహ్మం



**తిరుమల, జూలై 27 (ఆంధ్రపత్రిక) :** తిరుమల తరహాలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని టీటీడీ జేఈఓ శ్రీ వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. తిరుపతి టీటీడీ పరిపాలన భవనంలోని జెఈఓ కార్యాలయంలో శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈఓ మాట్లాడుతూ, శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు నవంబరు 28 నుండి డిసెంబర్ 6వ తేదీ వరకు జరుగనున్నాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా నవంబరు 28న ధ్వజారోహణం, డిసెంబర్ 2న గజ వాహనం, 3న స్వర్ణరథం, గరుడ వాహనం, 6న పంచమితీర్థం, 7న పుష్పయాగం నిర్వహిస్తారని చెప్పారు. విశేషమైన పంచమి తీర్థం నాడు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారన్నారు. ఇందుకోసం టీటీడీ కల్పిస్తున్న భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలను ఆయన సమీక్షించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో విస్తృతంగా ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ సీఈవో శ్రీ షణ్ముఖ కుమార్, సిఈ శ్రీ నాగేశ్వరరావు, డెప్యూటీ ఈవో శ్రీ గోవిందరాజన్, అదనపు ఆరోగ్యశాఖ అధికారి శ్రీ సునీల్ కుమార్, విజివో శ్రీ బలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి ఈ సవాల్ కాసుకో..!

**– ఓటమితో వైసీపీకి బుద్ధి రాలేదు..**

**– పెద్దిరెడ్డి దోపిడీలు భూములు, గనులు, ఇసుక, విద్యుత్తు అన్నింటా...**

**అమరావతి, జూలై 27 (ఆంధ్రపత్రిక) ;** గత అయిదేళ్లలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని చిత్తూరు జిల్లాలో ప్రభుత్వ భూములను తమ సొంత ఆస్తులలాగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని కుటుంబ సభ్యులు, వైసీపీ నేతలు పంచుకుని తిన్నారని బీసీ యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. శనివారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి, అతని మనుషులు కేవలం భూములను మాత్రమే కాకుండా గనులు, ఇసుక, విద్యుత్తు అన్నింటా దోచుకున్నారని అధినేత మండిపడ్డారు.. పెద్దిరెడ్డి కంపెనీ పీఎల్ఆర్ కి లబ్ధి చేకూర్చడానికి అక్రమ ప్రాజెక్టులు కట్టబెట్టారని.. రైతుల భూములు దోచుకున్నారని ఆరోపించారు.. రాష్ట్రంలోని సామాన్య ప్రజల నుండి ప్రతీ ఒక్కరూ గత అయిదేళ్ల దోపిడీ, అరాచకాలపై ఆశ్చర్యపోతున్నారనీ పేర్కొన్నారు..



**మిథున్ రెడ్డి ఓ శుద్ధపూస.. ఇదే సవాల్!!**

రాష్ట్రంలోను, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోను జరిగిన అక్రమాలు కళ్లెదురుగా కనిపిస్తున్నా.. ఎంపీ మిథున్ రెడ్డి నిన్న డిల్లీలో మాట్లాడుతూ "మేము అమాయకులం, మేము ఉద్ధారకులం, మేము సచ్చీలులం, అన్యాయం చేయలేదు, మాకు దోపిడీ, దౌర్జన్యం రాదు" అని నిస్సిగ్గుగా మాట్లాడారని రామచంద్ర యాదవ్ దుయ్యబట్టారు.. మిథున్ రెడ్డి ప్రస్తావించిన అఫిడవిట్ అంశంపై కాకుండా మీరు ప్రకటించని, చూపని ఆస్తుల గురించి మాట్లాడాలని సవాల్ చేశారు.. "మీరు దోపిడీ చేసిన, దౌర్జన్యంగా లాక్కున్న ఆస్తుల గురించి, మీ తండ్రి గారి ఎన్నికల అఫిడవిట్ లో చూపించని ఆస్తులు 142 నేను సేకరించి కోర్టుకి ఇచ్చాను.. మీ దోపిడీలో ఇవి కేవలం 1% మాత్రమే.. మీరు పొందుపరచనీ ఆస్తుల వివరాలపై విచారణ జరుగుతుందని చెప్పారు.. కోర్టులో విచారణ సందర్భంగా అధికారులకు, కొందరికి నోటీసులు ఇచ్చారని పేర్కొన్నారు.. "ఈ 142 ఆస్తుల్లో ఏ ఒక్కటీ మాది కాదు అని మీరు నిరూపించినా తాను రాజకీయాల నుండి వైదొలుగుతానని.., ఈ సవాల్ స్వీకరించి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి లేదా మిథున్ రెడ్డిలో ఎవరైనా ఈ 142 ఆస్తుల గురించి మాట్లాడాలని, నిరూపించుకోవాలని సవాల్ చేశారు.

**పోరాటం ఆగదు.. ప్రభుత్వానికి డిమాండ్!!**

పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అతని కుటుంబ సభ్యులు, అనుచరుల ఆగడాలు, అక్రమాలను బయటపెట్టి తీరుతానని.. పుంగనూరు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పెద్దిరెడ్డి అరాచకాలకు శాశ్వత విముక్తి కోసం తాను పోరాటం చేస్తూనే ఉంటానని రామచంద్ర యాదవ్ స్పష్టం చేశారు.. గత ప్రభుత్వంలో "రాష్ట్రంలో ఒక మంత్రి ఆయన స్థాయిలో ఇంతగా అవినీతి చేస్తే.. విదేశాల్లో షాపింగ్ కాంప్లెక్స్ లు, బొగ్గు గనుల వ్యాపారాలు చేసే స్థాయికి ఎదిగారంటే.. మిగిలిన మంత్రులు, ఎమ్మెల్యేలు ఏ స్థాయిలో అవినీతి చేశారో.. ఈ కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిగ్గు తేల్చాలని డిమండ్ చేసారు.. ఇంత అరాచకాలు, దోపిడీ చేసిన తర్వాత కూడా జగన్ సిగ్గు లేకుండా.. ప్రతిపక్ష హోదా కోసం కోర్టుకి వెళ్ళడం అవివేకం అనీ.. ఒకవేళ పులివెందుల ప్రజలు ఓడిస్తే.. దానిపై కూడా కోర్టుకి వెళ్లేలా జగన్ నవ్వులపాలయ్యారని దుయ్యబట్టారు.. వేయి ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలు చేసినట్టు.. లక్షల కోట్లు దోచుకుని, ఎన్నో అరాచకాలు చేసిన జగన్ డిల్లి వెళ్లి ధర్నాలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు..

# జగన్ బటన్ నొక్కుడులోనూ అవినీతి



**విజయవాడ, జూలై 27 (ఆంధ్రపత్రిక) ;** ఏపీ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి విధ్వంసకర కార్యక్రమాలకు పాల్పడుతున్నారని టీడీపీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌కు విరీడియా ముందు మాట్లాడే ధ్కైర్యం లేదని, అందుకే ఆయన తాడేపల్లి ప్యాలెస్‌లో బ్లూ విరీడియాకు పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. 151సీట్లు గెలిచి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విరీరు విరీడియా ఎదుటికి రాలేదు, మరిప్పుడు 11సీట్లకే పరిమితమైనా రారా? అంటూ జగన్‌ను ప్రశ్నించారు. చెరువు విరీద అలిగినవాడి పరిస్థితి ఏమైందో నేడు అసెంబ్లీపై అలిగిన జగన్ పరిస్థితి కూడా అంతే అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఐదేళ్లలో జగన్ రెడ్డి రూ.12,93,216 కోట్ల ఆర్థిక విధ్వంసం చేశారని, ప్రజలపై రూ.9,74,556కోట్ల భారం మోపారని మాజీ మంత్రి దేవినేని ఉమా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ బటన్ నొక్కుడుతో పేద వర్గాలకు ఎంత వెళ్లాయో, తాడేపల్లి ప్యాలెస్‌కు ఎంత వెళ్లాయో ఆర్థికశాఖ లోత్కైన విచారణ జరపాలని మాజీ మంత్రి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఐదేళ్ల పాలనలో రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు 11సీట్లకే పరిమితం చేసినా ఆయన ముఖంలో పశ్చాత్తాపం, పరివర్తన కనిపించడం లేదని మాజీ మంత్రి అన్నారు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటూ జగన్ సిగ్గులేకుండా న్యాయస్థానాల చుట్టూ తిరుగుతున్నారని ఆయన మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు గురించి మాట్లాడే నైతిక హక్కు మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి లేదని మాజీ మంత్రి దేవినేని ఉమా అన్నారు. పోలవరం ప్రాజెక్టు 2,400విరీటర్ల విస్తీర్ణం అని జగన్ మాట్లాడుతున్నారు, ఆయన ఇంజినీర్ ఎప్పుడు అయ్యాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. 2021సంవత్సరంలో కేంద్రం నుంచి డ్యామ్ డిజ్కైన్ రివ్యూ ప్యానెల్ వచ్చి చెప్పేవరకూ వైసీపీ ప్రభుత్వం మొద్దు నిద్రపోయిందని, వాళ్లు చెప్పేవరకూ వాస్తవాలు బయటకు రాలేదని ఆయన అన్నారు. ఏజెన్సీ మార్చి గత ప్రభుత్వం తప్పుచేసినట్లు కేంద్రం చెప్పిందని, జగన్ రెడ్డి మూర?త్వంతో తీసుకున్న నిర్ణయం వల్ల పోలవరం డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు దేవినేని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు లోపించాయని ఢిల్లీలో ధర్నా చేస్తారు గానీ అసెంబ్లీ వచ్చి మాత్రం ఆయన మాట్లాడలేకపోతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని పరిస్థితులపై ట్వీట్లు పెడుతున్న జగన్.. అసెంబ్లీకి మాత్రం రావడం లేదన్నారు. కేవలం తాడేపల్లి ప్యాలెస్‌లో నీలి విరీడియాకు పరిమితం అయ్యారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఎద్దేవా చేశారు.



# నగర కమిషనర్‌ను కలిసిన ప్రముఖులు

### డిప్యూటీ మేయర్, ఫ్లోర్ లీడర్లు, కార్పొరేటర్లు



**విజయవాడ, జూలై 27 (ఆంధ్రపత్రిక) ; విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రను డిప్యూటీ మేయర్ 2– అవుతు శైలజ రెడ్డి, వైసిపి ఫ్లోర్ లీడర్ సత్యనారాయణ, టిడిపి ఫ్లోర్ లీడర్ బాలస్వామి మరియు ఇతర కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.**



## ముంపు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు

**అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, రామనాయుడు, పార్థసారథి తదితరులు**





Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com